


ESTD: 1999
www.voodayam.com

# వుదయం

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే


కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

వరంగల్ | 19-06-2026 శుక్రవారం | సంపుటి : 11 | సంచిక : 357 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur | Follow us on

## భాగ్యనగరంలో వాన జల్లులు..



**హైదరాబాద్, జూన్ 18 (వుదయం) :** భాగ్యనగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి, విస్తారంగా వర్షం కురిసింది. ఐటీ కారిడార్ పరిధిలోని గచ్చిబౌలి, హైటెక్‌సిటీతో పాటు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో జోరుగా వాన పడింది. మరోవైపు నగరంలోని సైదాబాద్, సంతోష్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట్, ఎల్బీనగర్, వనస్థలిపురం, నాగోల్, మన్సూరాబాద్ తదితర కాలనీల్లో సైతం వర్షం కురిసింది. సికింద్రాబాద్ పరిధిలోని బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, బేగంపేట ప్రాంతాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షం రికార్డయ్యింది. హఠాత్తుగా కురిసిన వర్షం కారణంగా నగరంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగిపొర్లి రోడ్లపైకి నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ముఖ్యంగా కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో వర్షం పడటంతో పలు కూడళ్లలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు గంటల తరబడి నరకయాతన అనుభవించారు.

# ఎవరు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగేదే లేదు

## సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, జూన్ 18 (వుదయం) :** ఎవరేమనుకున్నా, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మూసీ నది ప్రక్షాళనను నిలిపేదే లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర ఈ పునరుజ్జీవన పనులు చేపడతామని ఆయన వెల్లడించారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా, అంతర్జాతీయ ప్రమాణాలతో మూసీ నదిని తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని గుర్రంగూడలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అటవీ శాఖ అధికారులు రూపొందించిన 'అర్బన్ ఎకో పార్కు' నమూనాను సీఎం పరిశీలించారు.

'కల్వకుంట్ల' కడుపులోనే కాలుష్యం ఎక్కువ..

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "నగర ప్రజలకు కాలుష్య రహిత వాతావరణాన్ని అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకోసమే భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని 30 వేల ఎకరాల్లో 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నాం. అయితే భవిష్యత్తు లేని కొందరు నేతలు ఈ ప్రాజెక్టును రద్దు చేస్తామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు. ప్రజలు తగిన బుద్ధి చెప్పడంతోనే వారు ఫాంహౌస్‌లకే పరిమితమయ్యారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తా నంటున్న ఆ నాయకుడు వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో కూడా గెలవలేరు."

మరికొందరు నేతలు ఎన్జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్)లో కేసులు వేస్తూ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని సీఎం మండిపడ్డారు. మూసీ నదిలో ఉన్న కాలుష్యం కంటే.. కల్వకుంట్ల కుటుంబం కడుపులోని కాలుష్యమే ఎక్కువని ఆయన ఘాటుగా విమర్శించారు. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయ స్థాయిలో భారత్ 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మించి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు.


## గచ్చిబౌలిలో 'ఓజ్రిట్' నూతన కార్యాలయం ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 18 (వుదయం) :** ప్రముఖ టెక్నాలజీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ 'ఓజ్రిట్' (Ozrit) తన నూతన కార్యాలయాన్ని ఐటీ హబ్ గచ్చిబౌలిలో ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం సంస్థ నూతన లోగోను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవిష్కరించగా.. అధికారిక వెబ్‌సైట్‌ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు, నాయకత్వ బృందంతో కేటీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణలో సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆవిష్కరణలు, ఉపాధి కల్పనలో ఓజ్రిట్ వంటి సంస్థలు ముందంజలో ఉండటం అభినందనీయమన్నారు. సంస్థ వ్యవస్థాపకులు భరత్ గుప్తా, వివేకానంద రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమానుకూల విధానాలు, ఆవిష్కరణలకు లభిస్తున్న ప్రోత్సాహం తమలాంటి సంస్థల విస్తరణకు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. వ్యాపార సంస్థలకు వినూత్నమైన, వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన సాంకేతిక పరిష్కారాలను అందిస్తూ డిజిటల్ రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కాగా.. ఓజ్రిట్ సంస్థ వెబ్, మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, కృత్రిమ మేధ (AI), ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ సొల్యూషన్స్, UI/UX డిజైన్ రంగాల్లో దేశీయ, అంతర్జాతీయ ఖాతాదారులకు అత్యాధునిక సేవలు అందిస్తోంది.

# స్టాక్ మార్కెట్లు దూసుకుపోతున్నాయి: ట్రంప్

- మునుపటి కంటే అమెరికా మరింత సురక్షితం
- ఉపాధి కల్పనలో సరికొత్త రికార్డులు
- చమురు ధరలు తగ్గుతున్నాయి
- అణ్వాయుధాలు ఇరాన్‌కు దక్కవు



**అమెరికా :** అమెరికా ఇరాన్ ఒప్పందంపై సంతకాలు పూర్తయిన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ (Donald Trump) తాజాగా స్పందించారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగి ఉండదని మరోసారి స్పష్టం చేశారు. స్టాక్ మార్కెట్లు దూసుకెళ్తున్నాయని, చమురు ధరలు తగ్గుతున్నాయని అన్నారు. ఈ మేరకు తన 'ట్రూత్ సోషల్'లో పోస్టులు పెట్టారు. ''చమురు ప్రవహిస్తోంది, ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగి ఉండదు, ప్రపంచం సురక్షితంగా ఉంటుంది. స్టాక్ మార్కెట్లు దూసుకుపోతున్నాయి, ఉపాధి అవకాశాలు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. ధరలు తగ్గుతున్నాయి. మన దేశం మునుపటి కంటే బలంగా, సురక్షితంగా ఉంది'' అని ట్రంప్ పోస్టు చేశారు. దీనికి కొన్ని గంటల ముందు సామాజిక మాధ్యమంలో ఇవే అంశాలను ప్రస్తావిస్తూ.. ఇరాన్ విషయంలో తాను కఠినంగా వ్యవహరించలేదని భావించే వాళ్లు స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిని తాకుతుండటాన్ని గమనించాలన్నారు.

### వదంతులను నమ్మొద్దని

## విద్యార్థులకు సూచన

**న్యూఢిల్లీ, జూన్ 18 (ఎఎంఎస్) :** నీట్ యూజీ రీటెస్టును పకడ్బందీగా నిర్వహించేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్లు 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) వెల్లడించింది. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష సన్నద్ధతపై దృష్టి పెట్టాలని సూచించింది. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21వ తేదీనే రీటెస్టు ఉంటుందని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. పరీక్ష వాయిదా పడుతుందంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని, వదంతులను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మొద్దని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కోరింది. ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్ నుంచి వచ్చే సమాచారాన్ని మాత్రమే అభ్యర్థులు విశ్వసించాలని స్పష్టం చేసింది. కాగా.. పరీక్ష నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నతాధికారులతో కలిసి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అభ్యర్థుల భవిష్యత్తు, ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే గతంలో నిర్వహించిన పరీక్షను రద్దు చేయాల్సి వచ్చిందని ఎన్‌టీఏ పేర్కొంది. ఆ వ్యవహారం నుంచి పాఠాలు నేర్చుకుని, ప్రస్తుతం పరీక్షా ప్రక్రియను మరింత బలోపేతం చేశామని తెలిపింది. వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు, భద్రతా సంస్థల సమన్వయంతో పటిష్ఠమైన, బహుళ అంచెల భద్రతా చర్యల మధ్య పరీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. పరీక్ష సంబంధిత ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థులు 'మానస్' మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్ నంబర్ 14416ను సంప్రదించి నిపుణుల సాయం కోరవచ్చని ఎన్‌టీఏ సూచించింది.

## తెలంగాణ భావజాలంపై దాడులు జరుగుతున్నాయి




**కరీంనగర్, జూన్ 18 (వుదయం) :** ప్రాంతీయవాదాన్ని వేర్పాటువాదంతో పోల్చుతూ వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసు నమోదు చేయలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం చేతగాని ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉందంటూ విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యత లేని విషయంగా భావిస్తోందని ఆమె ఆరోపించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పలువురు నేతలు తెలంగాణ భావజాలంపై నిరంతరం దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి అండగా నిలిచిన కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇప్పటివరకు తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ఘోరమని, ఇది ఉద్యమకారుల త్యాగాలను అవమాన పరచడమేనని కవిత పేర్కొన్నారు.

## 15 ఏళ్లు నిండితేనే సోషల్ మీడియా..

**న్యూఢిల్లీ, జూన్ 18 (ఎఎంఎస్) :** సామాజిక మాధ్యమాలు పిల్లలపై దుష్ప్రభావం చూపుతున్నాయన్న ఆందోళనలు వ్యక్తమవుతోన్న నేపథ్యంలో సోషల్ మీడియా కట్టడికి పలు దేశాలు కొత్త చట్టాలు తీసుకొస్తున్నాయి. తాజాగా ఈ జాబితాలో అరబ్ దేశం యూఏఈ కూడా చేరింది. సామాజిక మాధ్యమ వేదికల వినియోగానికి కనీస వయసును 15 ఏళ్లుగా నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గురువారం ఆమోదించింది. దీంతో ఈ తరహా నిబంధన తీసుకొచ్చిన తొలి అరబ్ దేశంగా యూఏఈ నిలిచింది. కొత్త నిబంధనల ప్రకారం.. 15 ఏళ్ల లోపు చిన్నారులు సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత ఖాతాలను తెరిచేందుకు అనుమతి ఉండదు.

## వేలంపై హైకోర్టు స్టే

**హైదరాబాద్, జూన్ 18 (వుదయం) :** రాయదుర్గంలోని టీజీఐఐసీ భూముల వేలంపై తెలంగాణ హైకోర్టు స్టే ఇచ్చింది. సర్వే నంబర్ 83/1లో ఇటీవల నిర్వహించిన భూముల వేలంపై 3 వారాలు స్టే విధించింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎస్‌బీఐ, టీజీఐఐసీ, గౌర వెంచర్స్‌కు నోటీసులు జారీ చేసింది. రాయదుర్గంలోని పన్మక్తలో టీజీఐఐసీ జరిపిన భూముల వేలంపై ఇటీవల ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములు తమవేనంటూ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం వేలంపై స్టే విధించింది. ఇటీవల జరిగిన వేలంలో అక్కడ ఎకరం రూ.237 కోట్లు పలికిన సంగతి తెలిసందే. సర్వే నం.83/1లో ఐదు ఎకరాల భూమిపై హక్కులు కోరుతూ ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. మే 6న జారీ చేసిన వేలం నోటిఫికేషన్‌తోపాటు తదనంతరం జరిగిన భూ విక్రయాన్ని, తమ వినతిపత్రాన్ని తిరస్కరిస్తూ మే 20న జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ ఎస్‌బీఐ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసింది. రాయదుర్గంలో ఎస్‌బీహెచ్‌కు 2010లో ఐదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించగా ఇందుకోసం రూ.13.33 కోట్లను చెల్లించింది. ఎస్‌బీఐలో ఎస్‌బీహెచ్ విలీనం కాగా, గతంలో ఈ స్థలంలో ఉన్న రెండు ఏటీఎంలను ఎస్‌బీఐ నిర్వహిస్తోంది. 2020లో గత ప్రభుత్వం భూకేటాయింపును రద్దు చేయగా ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది.

మీ పాత బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న డబ్బుని మర్చిపోయారా?



మీ సొమ్మును తిరిగి పొందడానికి ఆర్‌బిఐ మీకు సహాయపడుతుంది.

మీ బ్యాంకులో ఉన్న (2 సంవత్సరాలకు పైగా మరియు 10 సంవత్సరాల వరకు నిష్క్రియంగా ఉన్న) ఉపయోగంలో లేని ఖాతాలలోని డబ్బు / క్లెయిమ్ చేయని డిపాజిట్లు (10 సంవత్సరాలకు పైగా) ఆర్‌బిఐ యొక్క డిఇఎ ఫండ్‌కి బదిలీ చేయబడుతుంది. మీరు లేదా మీ చట్టపరమైన వారసులు ఎప్పుడైనా దాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు.

మీ డబ్బును క్లెయిమ్ చేసుకోవడానికి 3 సులభమైన విధానాలు

1. మీ రెగ్యులర్ బ్రాంచ్ కాకపోయినా, ఏదైనా మీ బ్యాంక్ బ్రాంచ్‌ని సంప్రదించండి.
2. కెవైసి పత్రాలతో (ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్) ఫారమ్‌ను సమర్పించండి.
3. ధృవీకరణ తర్వాత మీ డబ్బును వడ్డీతో సహా స్వీకరించండి.




మీ క్లెయిమ్ చేయని డిపాజిట్లను కనుగొనడానికి

మీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో వెతకండి లేదా ప్రస్తుతం 30 బ్యాంకులను కలిగి ఉన్న ఆర్‌బిఐ యొక్క UDGAM పోర్టల్ (https://udgam.rbi.org.in) లో చూడండి.

క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి
మరిన్ని వివరాల కోసం, https://rbikehtahai.rbi.org.inని సందర్శించండి
అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకు వ్రాయండి.
అధికారిక వాట్సాప్ నం. 9999041935

ప్రజా హితార్థం జారీ చేయబడింది
भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

## తల్లాబస్తీ తాగునీటి సమస్యపై ఫిర్యాదు



**ముషీరాబాద్, జూన్18(వుదయం)**

ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ తల్లాబస్తీ ప్రాంతంలో గత కొంతకాలంగా నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీలం వేణుగోపాల్ యాదవ్ వాటర్ వర్క్స్ శాఖ డీజీఎం వెంకట్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లాబస్తీ ప్రాంత ప్రజలు తీవ్రమైన తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అనేక రోజులుగా సరైన నీటి సరఫరా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే సమస్యను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.డీజీఎం వెంకట్ రెడ్డి సమస్యపై సానుకూలంగా స్పందించి,సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన నీటి సరఫరా పునరుద్ధరించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోరా, టింకు, కార్తీక్ యాదవ్, విక్రమ్ రతన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి 'దిశ' సమావేశం

**సంగారెడ్డి, జూన్ 18:--వు దయం.**

జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్ లో ఈ నెల 24న ఉదయం 10.00 గంటలకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం జరగనుందని డీఆర్డీఓ జ్యోతి ఒక ప్రకటన లో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులచే వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై దిశ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమావేశానికి
సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

# గట్టు వారి గృహ వైభవం

**- రేపే నూతన గృహ ప్రవేశ మహోత్సవం**

**గద్వాల జూన్ 18 (వుదయం బ్యూరో)**

సకుటుంబ సమేతంగా విచ్చేసి నూతన గృహ ప్రవేశ వేడుకను విజయవంతం చేయవలసిందిగా గట్టు కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానిస్తున్నారు. సుముహూర్త విశేషాలుసంవత్సరం - తిథి: స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్స 20 జూన్ 2026సమయం: ఉదయం 11:00 గంటలకు సుముహూర్తం కార్యక్రమ స్థలంన్యూ హౌసింగ్ బోర్డ్, రూరల్ పోలీస్ స్టేషన్ వెనుక,సంస్కార్ పాఠశాల సమీపంలో,గద్వాల.ఆహ్వాన గౌరవ ప్రదాతలుశ్రీమతి యు. ధనలక్ష్మి(మాజీ సర్పంచ్)శ్రీ యు. గట్టు కృష్ణ మూర్తి(స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్)తమ ఆగమనాభిలాషలుయు.సి. గోవిందప్ప,యు. సత్యనారాయణ,యు. యుగంధర్,అనూష్ - యు. కౌశిక్,ప్రియంక - వాసు,శ్రీలక్ష్మి - క్రాంతిమరియు గట్టు కుటుంబ సభ్యులు.మీకు కావాలంటే దీనిని మరింత ఆకర్షణీయమైన పత్రిక ప్రకటన, ఫ్లెక్సీ డిజైన్ టెక్స్ట్, లేదా వాట్సాప్ ఆహ్వాన సందేశం రూపంలో కూడా తయారు చేయగలను.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రతిభకు రాష్ట్రం జేజేలు



**--- ఇంటర్‌లో రాష్ట్ర 3వ ర్యాంక్ సాధించిన రోషిణికి ఘన సన్మానం**

**మానవపాడు జూన్ 18**

**(వుదయం కరస్పాండెంట్)**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అవకాశాలు కల్పిస్తే అసాధారణ విజయాలు సాధించగలరని మరోసారి నిరూపించింది మానవపాడుకు చెందిన విద్యార్థిని రోషిణి. ప్రాథమిక విద్య నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్న ఆమె, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించి ప్రతిభాపాటవాలను చాటుకుంది. ఈ సందర్భంగా ఆమెను మానవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పదో తరగతిలో పాఠశాల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన రోషిణి, ప్రతిభ ఆధారంగా వనపర్తి విజ్ఞాన్ కళాశాలలో ఉచిత ప్రవేశం పొందింది. అక్కడ కూడా అదే క్రమశిక్షణ, పట్టుదలతో చదువుతూ రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించి గ్రామానికి, పాఠశాలకు విశిష్ట గుర్తింపు తీసుకొచ్చింది.
సన్మాన సభలో ఉపాధ్యాయులు మాట్లాడు తూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థు లకు రోషిణి విజయం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. లక్ష్య సాధనకు కృషి, అంకిత భావమే ప్రధానమని ఆమె నిరూపించిం దన్నారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాల వైపు పయనిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.ఎన్. వేణుగోపాల్, విజ్ఞాన్ కళాశాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని రోషిణిని అభినందించారు.

## రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ

**-- ఇన్ఫో బజార్ క్రిమిసంహారక మందుల దుకాణంలో**
**-యూరియా పంపిణీ ప్రక్రియ పరిశీలన**
**- యూరియా బుకింగ్ యాప్ ---**
**-- అమలుపై కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆకస్మిక తనిఖీ**

**నాగర్ కర్నూల్, జూన్ 17**

**(వుదయం బ్యూరో)**



రైతులకు యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ జిల్లాలో నేటి నుంచి అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో, ఆ యాప్ అమలు తీరును ప్రత్యక్షంగా పరిశీలించేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని దేశీటిక్యాల కొల్లాపూర్ చౌరస్తాలో ఉన్న ఇన్ఫో బజార్ క్రిమిసంహారక మందుల దుకాణాన్ని సందర్శించి యూరియా నిల్వలు, పంపిణీ విధానం, యాప్ వినియోగం, రైతులకు అందుతున్న సేవలపై సమగ్రంగా ఆరా తీశారు.దుకాణానికి చేరుకున్న కలెక్టర్ ముందుగా క్రిమిసంహారక మందుల దుకాణానికి సంబంధించిన లైసెన్సులను పరిశీలించారు. లైసెన్సులు చెల్లుబాటులో ఉన్నాయా, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తున్నారా అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించి, ప్రస్తుతం ఉన్న స్టాక్, రైతులకు పంపిణీ చేసిన పరిమాణం, భవిష్యత్తు అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయా అనే విషయాలపై నిర్వాహకులను ప్రశ్నించారు.యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు చేసుకున్న బుకింగ్‌ల ఆధారంగా పంపిణీ ఎలా జరుగుతోందో ప్రత్యక్షంగా పరిశీలించేందుకు కలెక్టర్ ప్రత్యేక ఆసక్తి చూపించారు. ఈ సందర్భంగా చందుబట్ల గ్రామానికి చెందిన రైతు బిల్లాకంటి రామకృష్ణారావు యాప్ ద్వారా బుకింగ్ చేసుకుని యూరియా తీసుకెళ్లేందుకు దుకాణానికి వచ్చారు. నాలుగు ఎకరాల 26 గుంటల వ్యవసాయ భూమిలో సాగు చేస్తున్న పంటలకు అవసరమైన యూరియాను పొందేందుకు వచ్చిన రైతుకు దుకాణం సిబ్బంది ఎలాంటి విధానంలో యూరియాను అందజేస్తున్నారో కలెక్టర్ స్వయంగా గమనించారు.రైతుతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ యాప్ వినియోగ అనుభవాన్ని తెలుసుకున్నారు. యాప్‌లో నమోదు చేసుకోవడం, యూరియా బుకింగ్ చేయడం, టోకెన్ పొందడం, దుకాణం వద్ద ఎరువు స్వీకరించడం వంటి ప్రక్రియల్లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయా, సిబ్బంది సహకారం ఎలా ఉంది, యూరియా అందుకోవడంలో ఆలస్యం జరిగిందా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు పొందేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా యాప్‌లో నమోదైన డిజిటల్ స్టాక్ వివరాలు మరియు దుకాణంలో వాస్తవంగా ఉన్న నిల్వల మధ్య సరిపోలికను కూడా కలెక్టర్ పరిశీలించారు. రైతులకు పంపిణీ చేసిన యూరియా బస్తాలను మినహాయించిన తర్వాత మిగిలిన నిల్వలు ఆన్‌లైన్ పోర్టల్‌లో సరిగ్గా ఉన్నాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేశారు. స్టాక్ వివరాల్లో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని, ప్రతి పంపిణీని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని దుకాణ నిర్వాహకులకు ఆదేశించారు. రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, కృత్రిమ కొరత సృష్టించడం, నిల్వలను దాచిపెట్టడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని యూరియా బుకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని, దీని ద్వారా రైతులు తమ అవసరానికి అనుగుణంగా ముందుగానే యూరియాను బుక్ చేసుకుని సమయానికి పొందే అవకాశం కలుగుతుందని సూచించారు.యాప్ అమలుతో యూరియా పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, నిల్వలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ సాధ్యమవుతుందని, రైతులు దుకాణాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాలు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని, రైతులకు స్నేహపూర్వకంగా సేవలు అందించాలని సూచించారు.జిల్లా యంత్రాంగం యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తుందని, ఎక్కడైనా రైతులకు ఇబ్బందులు తలెత్తినట్లు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా జరిగేలా అధికారులు, ఎరువుల విక్రయదారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, నాగర్‌కర్నూల్ డివిజన్ వ్యవసాయ అధికారి పూర్ణచంద్రారెడ్డి, ఏవో శివ ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## లంచాలు అడిగే అధికారులకు ఎంపీ మాస్ వార్నింగ్

**దుబ్బాక, వుదయం (జూన్ 18):**

అధికారుల తీరుపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు లంచాలు అడగడం సిగ్గుచేటు అన్నారు.సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ రఘునందన్ రావు శంకుస్థాపనలు చేశారు. గ్రామానికి చెందిన కొందరు తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతుందని వాపోయారు. వెంటనే రఘునందన్ రావు సిద్దిపేట ఆర్డీఓ కి ఫోన్ చేసి అధికారుల లంచాల బాగోతాన్ని వివరించి చురకలంటించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల జాప్యం, పౌతీ చేయడానికి 50 వేల లంచం అడగటం ఏంటని ప్రశ్నించారు. అలాంటి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేదంటే తానే డబ్బులు అప్పుజెప్పి ఏసీబీ అధికారులకు పట్టిస్తానని హెచ్చరించారు. గ్రామాల్లో నూతన సర్పంచులు గ్రామాభివృద్ధి కోసం సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు చేయడానికి ముందుకు వస్తే పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదన్నారు. శిలాఫలకాలు మేము ఏర్పాటు చేస్తే ఎమ్మెల్యేకు ఉలికిపాటు ఎందుకన్నారు. గతంలో తాను దుబ్బాక ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనకు ఇచ్చిన గౌరవమే, వారికి ఇప్పుడు తిరిగి ఇస్తున్నానని చురకలు అంటించారు. బిజెపి సర్పంచులను ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే సహించేది లేదని పంచాయతీరాజ్ శాఖ డిఈ కి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనకరాజు, బిజెపి నాయకులు బిక్షపతి, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ గౌడ్ పలువురు పాల్గొన్నారు.

## విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

**-- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల జూన్ 18**

**(వుదయం కరస్పాండెంట్)**



గడువు ముగిసిన, విడిగా ఉండే, నకిలీ విత్తనాలను రైతులకు అంటగడితే సహించేది లేదని, సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. గురువారం గద్వాలలోని పాత బస్టాండ్ లో పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు కంపెనీలకు చెందిన వివిధ రకాల విత్తనాల ప్యాకెట్లను పరిశీలించారు. వానాకాలం 2026 సీజన్ కు సంబంధించి వ్యవసాయ శాఖ సూచించిన ఎనిమిది రకాల వరి వంగడాలను మాత్రమే రైతులు సాగు చేయాల్సి ఉన్నందున డీలర్లు వాటిని మాత్రమే విక్రయించా లన్నారు. బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638, డబ్ల్యూజిఎల్ 962, డబ్ల్యూజిఎల్ 44, జేజిఎల్ 1798, జైశ్రీరామ్, హెచ్ఎంటి (సోనా) రకాలకు మాత్రమే ప్రభుత్వం ఈ ఏడాది బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు నానో యూరియాను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి పెస్టిసైడ్, సీడ్స్ దుకాణాల వద్ద స్టాక్ బోర్డులు తప్పని సరిగా ఏర్పాటు చేసి అందులో సమగ్ర వివరాలను పొందుపరచాలన్నారు. ఆయా రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దుకాణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుపుకోవాలని డీలర్లకు సూచించారు. పలువురు డీలర్లు రైతులకు ఇచ్చే రసీదుల్లో ఇష్టానుసారం సొంతంగా నిబంధనలను ముద్రించడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత డీలర్లకు నోటీసులు ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని ప్రధాన రహదారుల్లో, ముఖ్యమైన కూడళ్లలో ఇష్టానుసారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంపై సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే ప్రకటనల బోర్డులను తొలగించాలని, ఫ్లెక్సీల కారణంగా ఇబ్బందులు ఉన్నందున వెంటనే తీసివేయించాలని మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ కు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి వీరప్ప, మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్, టెక్నికల్ ఏవోలు చంద్రశేఖర్, భవాని తదితరులున్నారు.

## కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించిన

**- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**

**గద్వాల జూన్ 18**

**(వుదయం కరస్పాండెంట్)**



విద్యార్థినులకు మెరుగైన విద్యతో పాటు అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు.గురువారం ధరూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను సందర్శించి పాఠశాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలను పరిశీలించి పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. విద్యార్థినులకు పోషకాహారంతో కూడిన, నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుకుహరంగా గద్వాల 'భీంనగర్' రోడ్డు!

**- కబ్జాదారుల చేతుల్లో రహదారి.. చిన్నార్ల ప్రాణాలతో చెలగాటం!**
**- రోడ్డుపైనే పాలడబ్బాలు, ఫ్లెక్సీల అరాచకం.. పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు**
**- స్కూల్ బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం..**
**నిత్యం భయబ్రాంతుల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు**
**-- అక్రమణల తొలగింపు అంతా ప్రహసనమేనా?.. సూటిగా ప్రశ్నిస్తున్న స్థానికులు**

**గద్వాల జూన్ 18 (వుదయం బ్యూరో)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని భీంనగర్ ప్రధాన రహదారి కబ్జాదారుల చేతుల్లో బందీ అయింది. స్థానిక వ్యాపారులు నిస్సిగ్గుగా రోడ్డును ఆక్రమించి పాలడబ్బాలు, భారీ ఫ్లెక్సీ బోర్డులను రోడ్డుపైకి నెట్టేస్తుంటే, ట్రాఫిక్ పోలీసులు మాత్రం 'మాకేం పట్టనట్టు' వ్యవహరిస్తున్నారు. మున్సిపల్, పోలీస్ అధికారులు అప్పుడప్పుడు చేసే ఆక్రమణల తొలగింపు డ్రైవ్‌లన్నీ కేవలం 'ఫోటోల'కే పరిమితమ వుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. క్షేత్రస్థాయిలో అక్రమార్కుల అరాచకం నానాటికీ మితిమీరిపోతోంది.పిల్లల ప్రాణాలు గాల్లో దీపాలేనా?భీంనగర్ ఏరియా అంటేనే విద్యాసంస్థల హబ్. ఇక్కడ అనేక పాఠశాలలు ఉన్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో వందలాది స్కూల్ బస్సులు, ఆటోలు, వేలాది మంది పాఠశాల విద్యార్థులతో ఈ రోడ్డు కిక్కిరిసిపోతుంది. ఇరుకైన రోడ్డుకు తోడు, ఇరువైపులా షాపుల యజమానులు రోడ్డును కబ్జా చేయడంతో నరకప్రాయంగా మారింది. స్కూల్ బస్సులు వెళ్లేటప్పుడు చిన్నారి విద్యార్థులు తృటిలో ప్రమాదాల నుంచి తప్పించుకుంటున్నారు. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాక గానీ అధికారులు నిద్రలేస్తారా? అని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులారా.. మీ 'చర్యల' వల్ల లాభమేంటి?"అధికారులు వస్తారు.. ఆక్రమణలు తొలగించినట్టు హడావుడి చేస్తారు.. వెళ్ళిపోతారు. వారు వెళ్లిన ఐదు నిమిషాలకే మళ్లీ రోడ్డుపై దుకాణాలు వెలుస్తాయి. ఇలాంటి నామమాత్రపు చర్యల వల్ల ఏం లాభం?" అని స్థానిక పౌరులు అధికారులను సూటిగా నిలదీస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించే షాపు ఓనర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడం, భారీ జరిమానాలు విధించకపోవడం వల్లే ఈ అక్రమ ఆక్రమ ణలు పదే పదే పునరావృ తమవుతు న్నాయని వాహనదారులు మండిపడు తున్నారు.
ఇకనైనా నిద్ర వీడండి!భీంనగర్ రోడ్డుపై ప్రయాణమంటేనే ప్రజలు వెన్నులో వణుకు పుడుతోంది. ఈ అడ్డగోలు ఆక్రమణల వల్ల ఏ క్షణంలో ఏ ముక్కుపచ్చలారని ప్రాణం గాల్లో కలిసిపోతుందో నని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా గద్వాల ట్రాఫిక్ పోలీసులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. నామమాత్రపు తనిఖీలు పక్కనబెట్టి, రోడ్డుపై ఉన్న పాలడబ్బాలు, ఫ్లెక్సీ బోర్డులను శాశ్వతంగా తొలగించి, విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి బాటలు వేయాలని పట్టణ ప్రజలు నినదిస్తున్నారు.

## మేధావులు ప్రధానికి అండగా నిలవాలి నాగరావు నామాజీ

**నారాయణపేట జూన్18**

**(వుదయం ప్రతినిధి)**



ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ సుపరిపాలన మరింత ముందుకు సాగేందుకు భారత్ విశ్వగురుగా నిలిచేందుకు మేధావులు అండగా నిలవాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు,సంపర్క్ అభియాన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగురావు నామాజీ కోరారు.ప్రధాని నరేంద్ర మోడీ 12 యెండ్ల సుపరిపాలన పుర్తి చెసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమెరకు గురువారం నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో సమాజ ప్రతిష్ఠిత వ్యక్తుల సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భగంగా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలోపాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కోట్ల జగన్ మోహన్ రెడ్డి,రిటైర్డ్ ఉపాధ్యాయులు గోపాల్గౌడ్,నిజలింగప్ప,ప్రస్తుత సర్పంచ్ సంగీత రాములు ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ గురించి, కేంద్ర ప్రభు త్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అన్ని రాష్ట్రాలు సమానమనీ ,అన్ని మతాలు సమానమని సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని ముందు కుతీసుకెళుతున్నారని అన్నారు.దేశ హితం కోసం దేశాన్ని విశ్వ గురుగా నిలబెట్టేందుకు ప్రధాని మోదీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ బి.కిష్టప్ప,ఉప సర్పంచ్ లక్ష్మణ్ ,బిజెపి నాయకులు ఆర్ .సూర్యకాంత్, బిజెపి గ్రామ అధ్యక్షుడు వడ్ల గోవిందు, మిడియా కన్వినార్ కిరణ్ పాల్గొన్నారు.

## భూంపల్లిలో డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సు




**దుబ్బాక, వుదయం (జూన్ 18):**

సిద్దిపేట జిల్లా అక్బర్‌పేటభూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో మత్తు, మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో "బహుజన మిత్రులు" ఆధ్వర్యంలో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర SC, ST కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సాంస్కృతిక కళాకారులు పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచారు."కౌమార దశలోకి వచ్చిన యువకుల్ని ఇంట్లో తల్లిదండ్రులు, గ్రామంలో పెద్దలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. డ్రగ్స్ వాడడం, సప్లై చేయడం చట్టరీత్యా నేరమని, ఒకసారి కేసు నమోదైతే జీవితాంతం నష్టపోతారన్నారు. యువత చాలా జాగ్రత్తగా ఉండాలి" అని ఆయన సూచించారు. మత్తు శరీరాన్ని, మెదడుని నాశనం చేస్తుందని, చివరికి ఆరోగ్యం క్షీణించి అర్ధాంతరంగా చనిపోతారని హెచ్చరించారు. పిల్లల ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు."మానవసేవే మాధవ సేవ. బహుజన మిత్రులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని కొనియాడారు. యువత లక్ష్యం పెట్టుకుని చదివి జీవితాలు బాగుచేసుకోవాలి. మత్తుకు బానిస కావద్దు" అని కోరారు.

## ఆహార భద్రత విషయంలో రాజీ లేదు

**-- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**-- ప్రతి వారం హోటళ్లు, బేకరీల తనిఖీకి**
**-- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్, జూన్ 18**

**(వుదయం ప్రతినిధి)**



జిల్లాలో ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహార పదార్థాలు అందేలా ఆహార భద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీలతను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అధ్యక్షత వహించి జిల్లాలో ఆహార భద్రత పరిస్థితులు, తనిఖీల పురోగతి, ఆహార నమూనాల సేకరణ, నిబంధనల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యమైన అంశమని, ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయ ప్రక్రియల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని తెలిపారు. జిల్లాలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్స్ తయారీ కేంద్రాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కూల్‌డ్రింక్స్ విక్రయ కేంద్రాలు, ఇతర ఆహార వ్యాపార సంస్థలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి వారం హోటళ్లు, బేకరీలను తనిఖీ చేసి ఆహార పదార్థాల నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపించాలని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలతకు ఆదేశాలు జారీ చేశారు. నమూనాల పరీక్షల్లో నాణ్యత లోపాలు, కల్తీ లేదా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లయితే సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆహార భద్రతా ప్రమాణాలను పాటించకుండా పరిశుభ్రత లేని వాతావరణంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న హోటళ్లు, బేకరీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ సూచించారు. వంటశాలలు, ఆహార నిల్వ గదులు, తాగునీటి సదుపాయాలు, ఆహార పదార్థాల నిల్వ విధానాలు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను తనిఖీల్లో తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు.గడువు ముగిసిన ఆహార పదార్థాలు, నాసిరకం నూనెలు, రంగులు లేదా ఆరోగ్యానికి హానికరమైన రసాయనాలను ఉపయోగిస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు.జిల్లాలోని అన్ని ఆహార వ్యాపార సంస్థలు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI) నిబంధనలను పాటించాలని, చెల్లుబాటు అయ్యే లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు కలిగి ఉండాలని తెలిపారు. లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్న వ్యాపార సంస్థలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.
వినియోగదారులలో కూడా ఆహార భద్రతపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని, ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తయారీ తేదీ, గడువు తేదీ, నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలని ప్రజలకు సూచనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఆహార భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి వారం తప్పకుండా తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని, ప్రతి వారం సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన ఆహార వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీలత, జిల్లా విద్యా శాఖ అధికారి ఏ. రమేష్ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి దమయంతి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు తగు సూచనలు చేసిన ఆర్డీవో.

**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల కేంద్రంలోని పీఎం శ్రీ హైస్కూల్ లో గురువారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఆర్డీవో రమాదేవి,హాజరై బూత్ స్థాయి అధికారులకు తగు సూచనలు చేయడం జరిగింది. అలాగే పాఠశాల ఆవరణలో చెట్ల మొక్కలను నాటారు చెట్లను పెంచుకుని వాటినిరక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్,డిప్యూటీ ఎమ్మార్వో రమ్యశ్రీ, ఆర్ఐ ప్రీతి, ప్రధానోపాధ్యాయులు జ్ఞానమాల, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగాల పేరుతో రూ.16.80 లక్షల టోకరా

**-- నేను రైల్వే ఉద్యోగిని' అంటూ నమ్మబలికిన వ్యక్తి**
**-- నిరుద్యోగుల ఆశలతో చెలగాటం.. డబ్బులు -----**
**--వసూలు చేసి పరార్ బాధితుల ఫిర్యాదుతో ----**
**-- వెలుగులోకి ఘరానా మోసం.. కేసు నమోదు**

**ధరూర్ జూన్ 18 (వుదయం బ్యూరో)**

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల ఆశలను ఆసరాగా చేసుకుని రైల్వే ఉద్యోగాల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసిన ఘరానా మోసం జోగుళాంబ గద్వాల జిల్లాలో వెలుగుచూసింది. తాను రైల్వే శాఖలో ఉద్యోగినని నమ్మబలికి పలువురు నిరుద్యోగుల కుటుంబాల నుంచి రూ.16.80 లక్షలు వసూలు చేసి పరారైన ఘటన స్థానికంగా సంచలనం రేపుతోంది.
ధరూర్ పోలీసుల కథనం ప్రకారం.. గద్వాల మండలం పూడూరు గ్రామానికి చెందిన పుల్లన్న అనే వ్యక్తి తాను రైల్వే శాఖలో పనిచేస్తున్నానంటూ పలువురితో పరిచయాలు పెంచుకున్నాడు. ఈ క్రమంలో అల్వాల్‌పాడు గ్రామానికి చెందిన కొందరు నిరుద్యోగ యువకుల తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని, రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చాడు. తనకు ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని, నియామక ప్రక్రియను సులభతరం చేస్తానని నమ్మబలికాడు. అతని మాటలను విశ్వసించిన బాధితులు విడతల వారీగా భారీ మొత్తంలో నగదు చెల్లించారు. అయితే నెలలు గడిచినా ఉద్యోగాల ఊసే లేకపోవడంతో బాధితులు ఆరా తీశారు. ప్రతిసారి కొత్త కారణాలు చెబుతూ కాలయాపన చేసిన పుల్లన్న, చివరకు డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి రావడంతో కనిపించకుండా పోయినట్లు బాధితులు పేర్కొన్నారు. తాము మోసపోయినట్లు గుర్తించిన బాధితులు ధరూర్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు ఎస్ఐ నందీకర్ తెలిపారు.



# గ్రేటర్ హైదరాబాద్



## కార్యదర్శిని సన్మానించిన పరిశుద్ధ కార్మికులు..



మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండల కేంద్రంలో కార్యదర్శిగా నర్సింలు,గత నాలుగు సంవత్సరాలుగా సేవలందించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఆయన ను గురువారం పారిశుద్ధ కార్మికులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు కార్యదర్శిగా సేవలందిస్తూ పారిశుద్ధ కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకున్న మా సార్ బదిలీపై వెళ్లిపోవడం బాధాకరం అన్నారు. కార్యదర్శిగా కాకుండా మరెన్నో ఉన్నత పదవులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కరోబార్ కొండల్ రెడ్డి, అభిలాష్,పారిశుద్ధ కార్మికులు దేవుని రాజు,రవి, కిషన్,మల్లేశం,ఏసు, కుమార్, మహిళలు తదితరులు ఉన్నారు.

## ఓటర్ జాబితా సమగ్ర సవరణను పారదర్శకంగా నిర్వహించాలి

**- డీసీసీ కార్యదర్శి కొత్త శ్రీనివాసులు**
**- ఈనెల 25 నుంచి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల**
**-జాబితా సరిచేయాలి: కాంగ్రెస్ పిలుపు**
**- నిర్లక్ష్యం చేస్తే అనేక మంది ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం**



నాగర్ కర్నూల్, జూన్ 18:

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ చేపట్టనున్న ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, బూత్ ఏజెంట్లు పనిచేయాలని నాగర్కర్నూల్ జిల్లా డీసీసీ కార్యదర్శి కొత్త శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ2002 ఓటర్ లిస్ట్ ఆధారంగా నిర్వహించే ఎస్ఐఆర్ వల్ల అనేక మంది ఓట్లు గల్లంతయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. అందువల్ల టీపీసీసీ ఆదేశాల మేరకు, నాగర్కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి సూచనల మేరకు ఈనెల 25వ తేదీ నుంచి ఇంటింటికీ తిరిగి ఓటర్ల జాబితాలను సరిచేసే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు చేపట్టనున్నారని తెలిపారు .ఈ ప్రక్రియ ప్రారంభం నుంచే గ్రామ కమిటీలు ఉత్సాహంగా పనిచేస్తూ అధికారులతో సంప్రదింపులు జరపాలని, ఏమైనా సమాచారం కావాల్సి వస్తే ఆర్డీఓ, ఎమ్మార్వో కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు.

రాబోయే మండల జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు, ఎమ్మెల్యే ఎన్నికలు కొత్తగా తయారయ్యే ఓటర్ల జాబితా ప్రకారమే జరుగుతాయని, ఓటర్ల జాబితాను నిర్లక్ష్యం చేస్తే అనేక మంది ఓట్లు పోతాయని హెచ్చరించారు. కాబట్టి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ – మెగా రక్తదాన కార్యక్రమం

మహబూబ్‌నగర్ జిల్లా
18జూన్ (వుదయం బ్యూరో )

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు ఎ.సంజీవ్ ముదిరాజ్ ఘనంగా 56 అడుగుల భారీ కేక్ కటింగ్ కార్యక్రమం . జన హృదయ నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్షులు ఎ. సంజీవ్ ముదిరాజ్ శుక్రవారం(19.06.2026) ఉదయం 10:00 గంటలకు క్లాక్ టవర్ చౌరస్తా, మెగా రక్తదాన శిబిర కార్యక్రమం, ఘనంగా 56 అడుగుల భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహింస్తున్నారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## పూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) చైర్మన్గా రఘునాథ్ రెడ్డి...?





వికారాబాద్ జూన్ 18
(వుదయం బ్యూరో)

పూడూరు మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్గా పూడూరు గ్రామానికి చెందిన రఘునాథ్ రెడ్డి నియమితులైనట్లు సమాచారం. వైస్ చైర్మన్ గా ఎంకేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సురేందర్ ను నియమించారు. డైరెక్టర్లుగా గౌహుశా ఖాతిం, చెన్నయ్య గౌడ్, రమేష్ గౌడ్, సాయి ప్రకాష్ రెడ్డి, యాదమ్మలు నియమితులైనట్లు తెలుస్తుంది. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన పట్లోళ్ల రఘునాథ్ రెడ్డి పూడూరు మండల కేంద్రం చెందిన వ్యక్తి. కీర్తిశేషులు పూడూరు మండలం మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల పోచ్ రెడ్డి కుమారుడు రఘునాథ్ రెడ్డి. పరిగి శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి గెలుపులో రఘునాథ్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. వైస్ చైర్మన్ గా నియమితులైన సురేందర్ మూడు పర్యాయాలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పనిచేశారు ప్రస్తుతము మండల పార్టీ అధ్యక్షుడు కొనసాగుతున్న ఆయన కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కోసం నిరంతరం కుచేస్తున్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) ఇది గ్రామ స్థాయిలో రైతులకు స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను అందించే అత్యంత అట్టడుగు స్థాయి సహకార సంస్థ. పిఎసిఎస్ కు గతంలో ఎన్నికలు జరిగేవి. పదవి కాలం ముగిసిన కోర్టు ఆదేశాలతో చైర్మన్గా పాత వారి కొనసాగుతున్నారు. అందువలన వచ్చేనెల 12తో పదవి కాలం ముగుస్తున్నందున ప్రభుత్వమే నామినేషన్ పద్ధతి పై పిఎసిఎస్ లకు పాలకవర్గాని నియమిస్తుంది. ఈ మేరకు పూడూరు మండల పాలక వర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది.

## కష్టకాలంలో పని చేసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటా

***- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి***
***కేసీఆర్ పాలనలో తెలంగాణ - - - -***
***- - దేశానికే ఆదర్శంగా నిలిచింది***
***మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి***
***- - కేసీఆర్ నాయకత్వంలోనే - - -***
***-- తెలంగాణ భవిష్యత్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్***
***- - నాగర్ కర్నూల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమ్మేళనం***

నాగర్ కర్నూల్, జూన్ 18
(వుదయం బ్యూరో)



గురువారం నాడుజిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్‌లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నాగర్‌కర్నూల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీజనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఇంచార్జ్ మెట్టు శ్రీనివాస్, నాగర్కర్నూల్ నియోజకవర్గ సభ్యత్వ ఇంచార్జ్ జహంగీర్ హాజరయ్యారు.మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలోకి వచ్చి అన్నీ అనుభవించి, అధికారం పోయాక పార్టీని వీడే నాయకులు కాదు కావాల్సింది. అధికారం లేనప్పుడు, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం, రేపటి గెలుపు కోసం కొట్లాడే కార్యకర్త నాకు కావాల్సింది. ఈ రోజు కష్టకాలంలో పార్టీని నిలబెట్టడానికి చెమటోడ్చే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని అన్నారు.ఒక ఇంటికి పునాది ఎంత ముఖ్యమో పార్టీకి కార్యకర్తలు అంతే ముఖ్యమని, ఇంతకుముందు ఒక లెక్క, ఇప్పటి నుండి మరో లెక్క అని స్పష్టం చేశారు. పార్టీ గెలుపు కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి వారిని అక్కున చేర్చుకోవడమే నా లక్ష్యమన్నారు. వలస నేతల వల్లే పార్టీకి, మొదటి నుండి పని చేస్తున్న కార్యకర్తలకు నష్టం జరిగిందని తెలిపారు.తాను రాజకీయంలోకి వచ్చాక పూర్తిగా అధికారంలోనే ఉన్నానని, దాని వల్ల అందరినీ ఒకేలా చూడడం జరిగిందని, అసలు సిసలైన కార్యకర్త ఎవరో గుర్తించలేకపోయానని అన్నారు. ఇప్పటి నుండి అలా జరగనివ్వనని, గ్రూపులు కట్టి పార్టీని ఇబ్బందులకు గురి చేసి నాశనం చేసే వారిపై కఠిన చర్యలుంటాయని, అవసరమైతే పార్టీ నుండి సస్పెండ్ చేయడం కూడా జరుగుతుందని హెచ్చరించారు.

గ్రామ స్థాయిలో ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల కోసం నిత్యం కొట్లాడే వారిని, పార్టీ అభివృద్ధి కోసం కొట్లాడే వారే పార్టీకి గానీ, తనకు గానీ కావాలని, అలాంటి వారి రేపటి భవిష్యత్ కోసం తాను అండగా నిలబడతానని, వారిని మంచి పదవులతో గౌరవిస్తానని హామీ ఇచ్చారు. సామాన్య కార్యకర్తలకు మర్రి అన్న కేవలం డబ్బున్నోడికే పదవులు ఇస్తాడేమో అని అధైర్య పడవద్దని, కష్టపడే సాధారణ కార్యకర్తకు కూడా మంచి స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి.. గుంపు మేస్త్రి జడ్చర్లలో మాట్లాడుతూ బీఆర్ఎస్ దిమ్మెలను కూల్చి అలవాటయ్యిందని, కలలో కూడా అవే పడుతున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ దిమ్మెలను కూల్చాలని నీ గురువు చంద్రబాబు వల్లే కాలేదు, ఇంకా నీ వల్ల ఏమవుతుందని ప్రశ్నించారు. ఈ బీఆర్ఎస్ దిమ్మెలతో పెట్టుకునే నీ బాస్ చంద్రబాబు పార్టీ తెలంగాణ నుండి అడ్రస్ లేకుండా పోయిందన్నారు. ఈ బీఆర్ఎస్ దిమ్మెకు చరిత్ర ఉంది, ఈ దిమ్మెను టచ్ చేసే మొగోడు, మొనగాడు ఈ నేలపై పుట్టలేదని, ఈ దిమ్మె జోలికొస్తే మాడి మసి అయిపోతావ్ బిడ్డా అని హెచ్చరించారు. మన కేసీఆర్ పాలన పథకాల పాలన , ఈ రేవంత్ రెడ్డి పాలన ప్రతీకార పాలన అని అన్నారు. మన ప్రభుత్వంలో స్కీములుంటే, ఈ ప్రభుత్వంలో నిత్యం స్కాంలున్నాయని, నాడు రైతు బంధు పాలన ఉంటే, నేడు రాక్షస పాలన ఉందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ఇంట్లో కూర్చుంటే యూరియా వచ్చేదని, నేటి పాలనలో యూరియా కోసం యుద్ధం చేసే రోజులు వచ్చాయని అన్నారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలదే అసలైన బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ దిమ్మె ఢిల్లీని గజగజా వణికించి తెలంగాణను తెచ్చిందని, 3 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణకు భవిష్యత్ ఉందని అన్నారు. బీఆర్ఎస్ దిమ్మె అంటే ఒక ఉద్యమ చరిత్ర, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఈ దిమ్మెను కూల్చాలని చూస్తే కూలిపోయేది వారే తప్ప బీఆర్ఎస్ కాదని హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన ప్రతీకార పాలనగా మారిందని, కూల్చుడాలే తప్ప కట్టుడాలు లేవని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఇంచార్జ్ మెట్టు శ్రీనివాస్, నియోజకవర్గ సభ్యత్వ ఇంచార్జ్ జహంగీర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి, సభ్యత్వ నమోదును వేగవంతం చేసి కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మండల, గ్రామ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక



వెల్దండ జూన్ 18 (వు దయం)

మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని గురువారం మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో జిల్లా నాయకులు బచ్చు రామకృష్ణ గారి సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా వాస తిరుపతయ్య , ప్రధాన కార్యదర్శి పూరి అనిల్, ఉపాధ్యక్షులు బాదం జగదీశ్వర్, అలంపల్లి జగదీశ్వర్, ఆలం పల్లి కృష్ణ , కోశాధికారి కాసం అరవింద్,, మండల యూత్ అధ్యక్షులు బొగ్గ రపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు జూలూరు కిరణ్, ప్రధాన కార్యదర్శి పాలాది సంతోష్, కోశాధికారి వాసా అరుణ్, మహిళా కమిటీ అధ్యక్షురాలు పూరి భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి మిర్యాల పద్మ, ఉపాధ్యక్షులు జూలూరి లక్ష్మి, వాస రమాదేవి, ఆలంపల్లి యాదమ్మ, బాదం శశికళ, సహాయ కార్యదర్శి బాదం సక్కుబాయి, పూరి సరిత, కోశాధికారి ఆలంపల్లి అనిత మరియు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో సంఘ నాయకులు పూరి వజ్ర లింగం, కుమారస్వామి, మిర్యాల రాజయ్య, బి కుమాండ్ల శ్రీనివాస్ తోపాటు పలువురు పాల్గొన్నారు

## వధువివాహానికి ఆర్థిక సాయం..



మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండల పరిధిలోని నగరం తండాకు చెందిన సునావత్ లాలు కుమార్తె వివాహం సందర్భంగా శుక్రవారం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటా రెడ్డి తిరుపతిరెడ్డి,వధువు వివాహానికి 5011/ రూపాయలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుశీల, ఉపసర్పంచ్ నాజం,వార్డు సభ్యులు సుభాష్‌నాయక్, సురేష్‌బాబు, బిఛ్లా నాయక్, శంకర్ నాయక్,చింటూ,చిన్న శేఖర్,గణేష్,రవి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకం


**మాజీ డిసిసిబి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి**

నారాయణపేట జూన్18
(వుదయం ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రకటించిన పథకాలను ప్రతి నిరుపేదకు అందేలా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీకి మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని శిల గార్డెన్ లో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలను పార్టీల కతీతంగా అందే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.నిరుపేదలు ఎంతమంది ఉన్నా వారిని గుర్తించి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ళ మంజూరీలో వారి పేర్లను చేర్చాలని పూరి గుడిసెలను తొలగించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించే బాధ్యత ప్రతి కార్యకర్త తన భుజంపై వేసుకోవాలని ఆయన అన్నారు. పూరి గుడిసె తో ఉన్న నిరుపేదలను గుర్తించే బాధ్యత నూతన అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలతో సైనికుల పని చేయించుకునే బాధ్యత వారిదే అని అన్నారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు వెంకు గౌడ్ లను కుంభం శివకుమార్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే ఎన్నికల ముందు డాక్టర్ చిట్టెం పరిణిక రెడ్డి పేరు ప్రకటించిన నాటి నుండి గెలిచే వరకు నిరంతరం వీరు కృషి చేశారని ఆయన గుర్తు చేశారు వీరితో పాటు గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ పోరాటం ఇక ముందు ఇలాగే కొనసాగించాలని ఆయన అందరిని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి , వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, వివిధ గ్రామాల సర్పంచులు, నారాయణపేట మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ చైర్మన్ లు బండి వేణుగోపాల్ ,సరాఫ్ నాగరాజు ,వార్డు కౌన్సిలర్ యు మహేష్, ధన్వాడ మండల అధ్యక్షులు నరహరి ముదిరాజ్, డాక్టర్. గీత విశ్వనాథ్ ,డాక్టర్ మల్లికార్జున్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖులు హాజరయ్యారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత: మధు

రామచంద్రాపురం,
జూన్ 18(వుదయం)



నూతన దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని, భక్తి భావం మనుషులకు మానసిక ప్రశాంతతను అందిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.

తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని జ్యోతిరావు పూలే కాలనీలో వెలసిన శ్రీ విజయదుర్గా పెద్దమ్మ తల్లి ఆలయంలో శ్రీ శివ పంచాయతన సహిత నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవం జూన్ 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సాగింది.

ముగింపు వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన నీలం మధు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి దైవ కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని ఆకాంక్షించారు. ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని విజయవంతం చేసిన ఫౌండర్స్ కొల్లూరి అమృత-సత్యయ్య దంపతులు, కొల్లూరి భరత్, ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రజలందరిపై భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో చిన్న శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ పుష్పనాగేష్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డాకూర్ రామ్‌మోహన్ రెడ్డి, లింగం, మధుసూదన్, రవిచారి, పాండు, బాబు గౌడ్, ఐలేష్ యాదవ్, ధరణి రాజు, రాజేష్, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ సమతుల్యత ప్రతి ఒక్కరి బాధ్యత. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ.

వికారాబాద్, జూన్ 28;
(వుదయం జిల్లా ప్రతినిధి):



పర్యావరణ సమతుల్యత ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పి స్నేహ మెహ్రా, మున్సిపల్ చైర్మెన్ గడ్డం అన్యన్య, అదనపు కలెక్టర్ వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్ లతో కలిసి అనంతగిరి గట్టుండా పూర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో మొక్కలు నాటారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని అన్నారు.

జిల్లా ఎస్పి మాట్లాడుతూ, పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యారణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని సాధించవచ్చన్నారు. ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారులు, శ్యాం , పశు సంవర్ధక శాఖా అధికారి సదానందం, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ చైర్మన్ పదవికి వినతి

**-ఢిల్లీలో రాజేంద్ర పాల్ గౌతమ్‌ను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేత**
**- ఐదు దశాబ్దాల పార్టీ సేవలను గుర్తించాలని విజ్ఞప్తి**

శంకర్‌పల్లి, జూన్ 18 (వుదయం ):

ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కడమంచి ముత్తయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ కోసం తాను గత యాభై సంవత్సరాలుగా చేసిన సేవలను ఆయనకు వివరించారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామీణ స్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేస్తున్నానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పట్ల తనకు ఉన్న నిబద్ధత, విశ్వాసం, సేవా తత్పరత గురించి రాజేంద్ర పాల్ గౌతమ్‌కు వివరించిన కడమంచి ముత్తయ్య, ఎన్నో దశాబ్దాలుగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలతో పాటు ప్రజలకు సేవలందిస్తున్నానని పేర్కొన్నారు.సామాజిక న్యాయం, ఎస్సీ వర్గాల అభ్యున్నతి, పార్టీ విస్తరణ కోసం చేసిన కృషిని కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కోసం తాను అందించిన సేవలను గుర్తించి, కార్పొరేషన్ చైర్మన్ పదవిలో అవకాశం కల్పించాలని వినయపూర్వకంగా కోరారు. పార్టీ అధిష్ఠానం తన సేవలను పరిశీలించి తగిన గుర్తింపు ఇస్తుందనే పూర్తి విశ్వాసం తనకు ఉందని తెలిపారు.పార్టీ పట్ల విధేయతతోనే తాను ఇంతకాలం రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించానని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం సాధన కోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తానని కడమంచి ముత్తయ్య స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటూ, నాయకత్వం సూచించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.ఈ భేటీ కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.






ఆ వివాదంతో నాకు సంబంధం లేదు..

"కర్నాటకలోని ధర్మస్థల వివాదంతో నాకెలాంటి సంబంధమూ లేదు. అసలు అందులో నా ప్రమేయమే లేదు. ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు రూ. 200 కోట్లతో కుట్ర జరిగిందని, అందులో నా పాత్ర ఉందంటూ వస్తున్న ఆరోపణలు అవాస్తవం. ఈ వివాదంతో నాకు ఎలాంటి సంబంధమూ లేదని మరోమారు స్పష్టం చేస్తున్నా. ఈ వివాదం గురించి నాకు ఎలాంటి ముందస్తు సమాచారం లేదు. నా పేరును కావాలనే ఇందులోకి లాగుతున్నారు..."

- ప్రకాశ్ రాజ్, సినీ నటుడు

## వే'మన' పద్యం

కులము గలుగువాడు గోత్రంబు గలవాడు
విద్యచేత విఱ్ఱవీగువాడు
పసిడి గలుగువాని బానిస కొడుకులు
విశ్వదాభిరామ! వినుర వేమ!



## సంపాదకీయం

# అన్నదాత గోస

వానాకాలం2026 సీజన్ ఈనెల ఎనిమిదో తేదీ మృగశిర కార్తెతో ప్రారంభ మవుతుంది. దుక్కులు దున్నే వేళ. అడపాదడపా చినుకులు రాలినా వానా కాలాన్ని తలపించలేదు. వానలకోసం ఆకాశానికేసి చూస్తున్న సందర్భం. సర్కారు గత మార్చి 31 నాటికే వ్యవసాయ ప్రణాళికను ప్రకటించి ఉండాలి. పాత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండో టర్మ్ చివర నుంచి వ్యవసాయ ప్రణాళికను నిర్లక్ష్యం చేసింది. ఇప్పటి కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేండ్లుగా దాని జోలికే పోలేదు. ప్రణాళిక అంటే భూములు, వాటి పరిస్థితులు, సాగు, విత్తనాలు, ఎరువులు, రుణాలు, రైతులకు అవగాహనా కార్యక్రమాలతో కూడిన దీర్ఘకాలిక కార్యక్రమం. అదే ఈ సీజన్‌కు వ్యవసాయ దిక్సూచి. వాతావరణానికి అనుగుణంగా రైతులను సమా యత్తం చేయాల్సిన బాధ్యత వ్యవ సాయ శాఖది. దాన్ని పర్యవేక్షించాల్సింది సర్కారుది. దాన్ని ఏలే పెద్దలది. అయితే అరకొర రైతు భరోసాతో చేతులు దులిపేసింది ప్రభుత్వం.గత యాసంగి సీజన్‌లో రైతుభరోసా అందరి ఖాతాల్లో పడనేలేదు. వానాకాలంలో సాధారణంతోపాటు వాణిజ్య పంటలను సాగుచేస్తుంటారు. ప్రణాళికలో వానాకాలం సాగు అంచనాలు ఉండాలి. అలాగే రైతుకు కావాల్సిన ప్రోత్సాహకాలు, ఇతర అంశాలూ పొందుపరిచి ప్రచారంలో పెట్టాలి. అవసరమైతే క్షేత్రస్థాయిలో రైతులను చైతన్యం చేయాలి. నిజానికి యాసంగిలో పండిన పంటలనే ఇంకా కొనలేదు. కళ్లాల వద్దే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ మక్కిపోతుండటం గమనార్హం. దీంతో రైతుల ఆరుగాలం కష్టం బూడిదలో పోసిన పన్నీరవుతున్నది. ఒకవైపు కొనుగోళ్లులేక , మరోవైపు గోనె సంచులు అందుబాటులో ఉండక రైతుల అరిగోస అంతాఇంతా కాదు.ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. ఏదైనా పథకం ప్రారంభమైనా, లేక మరేదైనా కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టేక్రమంలో బాలారిష్టాలు సహజమే. కాగా రైతుల విషయంలో అవి ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుండటం ఆశ్చర్యకరం, ఆందోళనకరం కూడా. అంతేకాదు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్కరణల పుణ్యమా అని విద్యుత్ స్మార్ట్ మీటర్లను ప్రవేశపెట్టే కుట్రకు తెరతీశారు. రైతు డిస్కం పేరుతో బాధ్యతల నుంచి సర్కారు వెనక్కితగ్గే ప్రయత్నం చేస్తున్నది. విద్యుత్ కనెక్షన్లకు మీటర్లతో ఉచిత కరెంటు పథకానికి ఎగనామం పెట్టే అవకాశం తీసుకుంటున్నదని సర్కారుపై ప్రతిపక్షాలు, రైతు సంఘాలు గుర్రుమంటున్నాయి. ఇప్పటికే సాగుభారంతో సతమతమవుతున్న రైతులకు ఇది అమలైతే వారి పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టే.వానాకాలానికి ఎరువులు, విత్తనాలు, రుణాలు సరిపడినంతగా రైతులకు అందుబాటులోకి తేవాలి. దాదాపు 1.40 కోట్ల ఎకరాల భూమి సాగయ్యేపక్షంలో 20 లక్షల క్వింటాళ్ల విత్తనాలు కావాలి. బ్యాంకు డిపాజిట్లల్లో 18 శాతం మేర రైతులకు పంట రుణాలుగా ఇవ్వాలనేది నిబంధన. అసలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను ఇటు బ్యాంకర్లు గానీ, అటు సర్కారు గాని పట్టించుకుంటున్న పాపాన పోవడం లేదు.

అయితే ఆ దిశగా ఇటు వ్యవసాయ శాఖ గానీ, అటు సర్కారు గానీ ముందడుగేయలేదు. అసలే 'ఎల్‌నినో' ఎఫెక్ట్‌తో వర్షాల రాక ఆలస్యమవుతున్న క్రమంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సలహాలు, సూచనల రూపంలో రైతులకు చెబుతున్నది శూన్యమే. వరికి బదులుగా ఇతర ప్రత్యామ్నాయ పంటలు వేయాలనే అవగాహనా కార్యక్రమాలే లేనేలేవు. కాగా సాగు వ్యయం ప్రతియేటా భారీగా పెరుగుతున్నది. అది ఎకరానికి రూ. 30 వేల నుంచి 40 వేలు అయింది. సర్కారిచ్చే రుణాలు సరిపోక మళ్లీ ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తుల దగ్గరనే మూడేసి రూపాయల మిత్తితో రైతులు బీళ్లల్లోకి అడుగెడుతున్నారు. వడ్డీతో కలిపి ఎకరానికి ఖర్చు కాస్త రూ.50 వేలకు చేరుతోంది. మార్కెట్లో అమ్మే వ్యాపారస్తులే ఎరువులు, విత్తనాలు ఎలా వాడాలో రైతులకు చెబుతుండటం విచారకరం. వ్యవసాయ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనలు తరచుగా లేకపోవడంతో 'ఎక్కడి గొంగలి అక్కడే' అన్నట్టు రైతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే అదనుగా నకిలీ విత్తనాలతో మార్కెట్లను నింపేందుకు దళారులు సిద్ధంగా ఉంటారు. వారి పీచమణచాలి, అలాంటి వారిని గుర్తించి కఠిన చట్టాలు ప్రయోగించాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా వానాకాలం సాగుకు రైతులను సన్నద్ధం చేయాలనే రైతుసంఘాల డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోవాలి. లేదంటే పాలకులు నిత్యం చెప్పే వ్యవసాయం పండగ కాదు, దండగే అవుతుంది.

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# గణితశాస్త్ర మేధావి బ్లేజ్ పాస్కల్

అన్ని వయసులవారూ నేడు వాడే చిన్ని యంత్రం కాలుక్యులేటరు. కూడికలు, తీసివేతలు, హెచ్చ వేతలు, భాగహారాలు ... ఒకటేమిటి, లెక్కల్లో వచ్చే ప్రతి అంశాన్నీ అతివేగంగా పరిస్కరించి తెరమీద చూపిస్తుంది. ఇది విద్యార్థులకు, వ్యాపార సంస్థలకు, అనేకులకు అనేక విధాలుగా ఉపయోగ పడుతుంది . దీన్ని కనుగొన్నశాస్త్రజ్ఞుడే బ్లెయిస్ పాస్కల్ .పాస్కల్ (జూన్ 19, 1623 ఆగష్టు 19, 1662) పాస్కల్ సూత్రం కనిపెట్టిన శాస్త్రవేత్త. ప్రఖ్యాతి గాంచిన గణిత శాస్త్రవేత్త, భౌతిక శాస్త్రజ్ఞుడు, ఆధ్యాత్మిక తత్వవేత్త.

బ్లేజ్ పాస్కల్ జూన్ 19, 1623 న ఫ్రాన్స్ యొక్క దక్షిణ మధ్య ప్రాంతంలో ఆవర్గ్నే ప్రాంతంలో క్లెర్మాంట్‌లో జన్మించాడు. ఈ ప్రాంతం ఉంది. చిన్న వయసులోనే మరణించిన గణిత మహా మేధావి.

ఫ్రాన్స్ కి చెందిన పాస్కల్ 7 యేండ్ల వయస్సు నుండే జామెట్రీ పట్ల విపరీతమైన ఆసక్తిని ప్రదర్శిస్తూ అందరినీ ఆశ్చర్య పరచే వాడట, 12 ఏళ్ళ వయస్సులోనే ఒక త్రిభుజం లోని మూడు కోణాల మొత్తం రెండు లంబకోణాల మొత్తానికి సమానంగా ఉంటుందనే సిద్ధాంతాన్ని ప్రవేశ పెట్టాడు. దీంతో ఈయన తండ్రి పాస్కల్ ను గణితం చదవడానికి ఎక్కువగా ఆసక్తి చూపాడు. అందరూ వేనోళ్ళ కొనియాడుతున్న "యూనివర్సల్ థీరం ఆఫ్ జామెట్రీ" పాస్కల్ రూపొందించినదే. పదహారేళ్ల వయసులో శంఖు పరిచ్ఛేదాల (conic sections) గురించి గొప్ప వ్యాసం రాసి మహామహా గణితవేత్తలే ముక్కున వేలు వేసుకునేట్టు చేశాడు పాస్కల్. ఆ కృషిలో బయట పడ్డదే పాస్కల్ సిద్ధాంతంగా తరువాత పేరు పొందింది.

శంఖు పరిచ్ఛేదంలో అంతర్లిఖితమైన ఏదైనా షడ్భుజి (hexagon) యొక్క అభిముఖంగా ఉండే అంచులని కలుసుకునే వరకు పొడిగిస్తే, ఆ మూడు జతల అభిముఖ అంచులూ కలిసే మూడు ఖండన బిందువులూ ఒకే సరళరేఖలో ఉంటాయి.

ఈ సిద్ధాంతం ప్రకాం... షడ్భుజి ఆరు భుజాలు (లేదా బాహువులు) గల బహుభుజి. ఆ భుజాలు సమానంగా ఉండనక్కర్లేదు. ఆరు భుజాలు ఉన్నాయి గనుక ఒకటోది, నాలుగోది అభిముఖంగా ఉంటాయి. అలాగే 25, 36 జతల భుజాలు కూడా అభిముఖంగా ఉంటాయి. ఈ అభిముఖంగా ఉండే భుజాల జతలని పొడిగిస్తే ఎక్కడో అక్కడ కలుస్తాయి. అలా వచ్చిన మూడు ఖండన బిందువులు (points of intersection) ఒకే సరళ రేఖ మీద ఉంటాయని సిద్ధాంతం చెప్తుంది. పాస్కల్ సిద్ధాంతం 1639లో ప్రచురించ బడింది, "ది కోనిక్స్ ఎస్సే". పాస్కల్ యొక్క ఆధ్యాత్మిక షడ్భుజి అని పిలుస్తారు.

ఆయనకు 17 ఏళ్ళు వచ్చినప్పుడు ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు డెస్ కార్టెస్ ఆయనలో ఒక గొప్ప మేధావిని చూసి ప్రశంసించాడు. అంతటి సమర్థుడు బ్లెయిసీ పాస్కల్. పాస్కల్ త్రిభుజం గురించి, దాని లక్షణాల గురించి 20ఏళ్ళ వయసుల ఓ పుస్తకం రాశాడు.పాస్కల్ జీవితమంతా ఫ్రాన్స్ లోనే గడిచింది. ఆయన తండ్రి అక్కౌంటెంట్ గా పని చేసేవాడు. రాత్రీ పగలూ లెక్కలు చేసేవాడు. తండ్రి పడుతున్న కష్టం చూచి పాస్కల్ లెక్కలు చేసే యంత్రాన్ని రూపొందించాడు. ఈ కాలిక్యులేటింగ్ మెషిన్ కూడికలు, తీసివేతలు, గుణింతాలు, భాగహారాలు వంటివి చేసిపెట్టేది. ఆ మెషీన్ పాస్కల్ తండ్రికి ఎంతగానో ఉపయోగపడేది. అయితే ఈ యంత్రాన్ని తయారు చేయటానికి ఎవరూ ముందుకు రాలేదు. కారణం దానికయ్యే ఖర్చు ఎక్కువ కావటమే. అయినప్పటికీ చాలా కాలం తరువాత 1892 విల్లియం బరగ్స్ అనే అమెరికన్ పాస్కల్ నమూనాను ఆధారంగా చేసుకునే ఓ కాలిక్యులేటింగ్ మెషీన్ రూపొందించాడు.

పాస్కల్ సూత్రం తెలియని విద్యార్థి ఉండరు. ద్రవ పదార్థంలో ఏదైనా ఒక బిందువు వద్ద పీడనాన్ని ఉపయోగించడం జరిగితే ఆ పీడన ప్రభావం ఆ ద్రవ పదార్థం అన్ని పైపులకు సమానంగా విస్తరిస్తుంది. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని సిరెంజ్ ని, హైడ్రాలిక్ ప్రెస్ ను,



హైడ్రాలిక్ బ్రేక్ ను రూపొందించటం జరిగింది. పాస్కల్ ఒక త్రిభుజాన్ని కూడా నిర్మించాడు. దీన్ని పాస్కల్ త్రిభుజం అంటారు. ఈ త్రిభుజం సహాయంతో ప్రాబబిలిటీ సమస్యలను సునాయాసంగా చేయవచ్చు. 1643 లో చేసిన గణిత శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత్త ఎవాంజెలిస్టా టోరిసెల్లి రూపొందించిన ప్రయోగాలను పునరావృతం చేశాడు.1646 నుండి పాస్కల్ శూన్యతను తనిఖీ చేసే ఎంపికలను అధ్యయనం చేయడానికి తనను తాను అంకితం చేసుకున్నాడు.

1653 లోపాస్కల్ వాతావరణ పీడనం గురించి ఒక గ్రంథాన్ని ప్రచురించాడు. హైడ్రో స్టాటిక్స్ అంశం చాలా వివరణాత్మక రీతిలో అభివృద్ధి చేయబడిన మొదటి గ్రంథంగా ఇది పరిగణించ బడుతుంది. పాస్కల్ శాస్త్రవేత్త మాత్రమే కాదు. తత్వవేత్త కూడా.

రచయిత కూడ, మతపరమైన పుస్తకాలను ఎన్నింటినో రాసాడు. జామెట్రీ, ప్రాబబిలిటీ, హైడ్రోస్టాటిక్స్, ఎంటగ్రల్ కాలిక్యులస్ అంశాల మీద ఎన్నో విలువైన పరిశోధనలు చేశాడు. పాస్కల్ ప్రధాన రచనలు పాస్కల్ యొక్క సిద్ధాంతం, పాస్కలిన్, శూన్యత యొక్క ఉనికి లేదా వాతావరణ పీడనంపై ప్రయోగాలు.



రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ జర్నలిస్ట్

# ఏకరూప దుస్తులపై దృష్టేది..?

జూన్ 15న రాష్ట్ర వ్యాప్తంగా బడిగంట మోగింది. వేసవి సెలవులు ముగియడంతో పాఠశాలలు పున: ప్రారంభమయ్యాయి. దీంతో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'ఒకే రాష్ట్రం-ఒకే యూనిఫామ్' విధానం, 21 వస్తువులతో కూడిన ప్రత్యేక విద్యార్థి కిట్‌పై ఆశలు నెలకొన్నాయి. విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందించడం, పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడం, ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం దీని లక్ష్యం. విద్యా సంవత్సరం ప్రారంభమైన తొలి రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇప్పటికే పుస్తకాలను పాఠశాలలకు చేరవేసింది. అయితే అదే ప్రాధాన్యత, అదే వేగం యూనిఫామ్ లు కిట్ల పంపిణీలో ఎందుకు కనిపించడం లేదన్న ప్రశ్నలు ఇప్పుడు విద్యావర్గాల్లో వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ విద్యకు ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఒకే యూనిఫామ్ విధానాన్ని తీసుకొచ్చింది. ఇప్పటి వరకు పాఠశాలల వారీగా ఉన్న భిన్న రంగుల యూనిఫామ్‌ల స్థానంలో రాష్ట్రవ్యాప్తంగా ఒకే నమూనా అమలు చేయాలని నిర్ణయించింది. ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపును తీసుకురాగలదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రిని ఒకేచోట అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక కిట్‌ను ప్రకటించింది. మూడు జతల యూనిఫామ్ వస్త్రాలు, షూస్, సాక్సులు, స్కూల్ బ్యాగ్, బెల్ట్, టై, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, జ్యామెట్రీ బాక్స్, డిక్షనరీ తదితరంగా మొత్తం 21 వస్తువులు ఇందులో ఉండనున్నాయి. ఈ కిట్ అమలైతే పేద, మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది. విద్యార్థులు కూడా అవసరమైన సామగ్రి కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే



ఒకే రాష్ట్రం–ఒకే యూనిఫామ్' విధానం, 21 వస్తువులతో కూడిన ప్రత్యేక విద్యార్థి కిట్‌పై ఆశలు నెలకొన్నాయి. విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందించడం, పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడం, ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం దీని లక్ష్యం. విద్యా సంవత్సరం ప్రారంభమైన తొలి రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇప్పటికే పుస్తకాలను పాఠశాలలకు చేరవేసింది. అయితే అదే ప్రాధాన్యత, అదే వేగం యూనిఫామ్ లు కిట్ల పంపిణీలో ఎందుకు కనిపించడం లేదన్న ప్రశ్నలు ఇప్పుడు విద్యావర్గాల్లో వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ విద్యకు ప్రత్యేక బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఒకే యూనిఫామ్ విధానాన్ని తీసుకొచ్చింది. ఇప్పటి వరకు పాఠశాలల వారీగా ఉన్న భిన్న రంగుల యూనిఫామ్‌ల స్థానంలో రాష్ట్రవ్యాప్తంగా ఒకే నమూనా అమలు చేయాలని నిర్ణయించింది. ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపును తీసుకురాగలదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యార్థులకు అవసరమైన విద్యాసామగ్రిని ఒకేచోట అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక కిట్‌ను ప్రకటించింది. మూడు జతల యూనిఫామ్ వస్త్రాలు, షూస్, సాక్సులు, స్కూల్ బ్యాగ్, బెల్ట్, టై, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, జ్యామెట్రీ బాక్స్, డిక్షనరీ తదితరంగా మొత్తం 21 వస్తువులు ఇందులో ఉండనున్నాయి. ఈ కిట్ అమలైతే పేద, మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది. విద్యార్థులు కూడా అవసరమైన సామగ్రి కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదు.

యూనిఫామ్ లు పంపిణీ పూర్తయ్యేది. విద్యార్థులు కొత్త విద్యా సంవత్సరాన్ని కొత్త యూనిఫామ్‌తో ప్రారంభించే అవకాశం ఉండేది. ఈసారి మాత్రం పాఠశాలల ప్రారంభం సమీపించినా యూనిఫామ్‌లు, కిట్ల పంపిణీపై స్పష్టత కనిపించడం లేదు. విద్యార్థుల కొలతల సేకరణ పూర్తయిన ప్పటికీ వస్త్రాల సరఫరా, కుట్టింపు, కిట్ల తయారీ, పంపిణీ ప్రక్రియలు ఎంతవరకు వచ్చాయన్న దానిపై అధికారిక సమాచారం లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్, బ్యాగ్, షూస్, స్టేషనరీ వంటి వస్తువులు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందితేనే వాటి ప్రయోజనం ఉంటుంది. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత నెలలు గడిచాక అందితే పథకం లక్ష్యం కొంత మేర నెరవేరినా, ఆశించిన ఫలితం మాత్రం దక్కదు. అంతేకాదు, ప్రభుత్వం ప్రకటించిన సదుపాయాల ఆధారంగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించిన తల్లిదండ్రుల్లో కూడా అసంతృప్తి పెరిగే అవకాశం ఉంది. కొంతమంది మళ్లీ ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గుచూపే పరిస్థితి ఏర్పడితే, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్న లక్ష్యానికే దెబ్బ తగిలే ప్రమాదం ఉంది.ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలన్న సంకల్పం ప్రశంస నీయమే. అయితే సంకల్పానికి సార్థకత చేకూర్చేది సకాలంలో అమలే. ముఖ్యంగా లక్షలాది మంది విద్యార్థులను ప్రభావితం చేసే కార్యక్రమాల్లో ఆలస్యం ప్రజల్లో అనుమానాలకు తావిస్తుంది

. అందుకే యూని ఫామ్‌లు, ప్రత్యేక కిట్ల పంపిణీని ప్రభుత్వం అత్యవసర అంశంగా పరిగణించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే విద్యార్థుల చేతిలో పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫామ్లు, కిట్లు కూడా ఉండేలా అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. క్షేత్రస్థాయిలో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించి, పంపిణీ ప్రక్రియకు స్పష్టమైన గడువు ప్రకటించి అమలు చేయాలి. ఏది ఏమైనా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఉపాధ్యాయులు చేసిన కృషికి, తల్లిదండ్రులు ఉంచిన నమ్మకానికి, విద్యా ర్థులు పెట్టుకున్న ఆశలకు తగిన ప్రతిఫలం దక్కాలంటే ప్రభు త్వం ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేయా ల్సిందే. 'ఒకే యూనిఫామ్-21 వస్తువుల కిట్' కేవలం ప్రకటనగా మిగలకుండా, విద్యార్థుల చేతుల్లోకి చేరినప్పుడే ప్రభుత్వ సంకల్పానికి నిజమైన అర్థం వస్తుంది. అందుకే ప్రభుత్వం ఆలస్యం లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి యూనిఫామ్లు, కిట్ల పంపిణీని పూర్తి చేయాలని విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ద్రవిడ గడ్డపై సరికొత్త రాజకీయం




భారతదేశ రాజకీయ యవనికపై తమిళనాడుకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇక్కడి రాజకీయాధికారం, సామాజిక గమనం ఎప్పుడూ భాషా స్వాభిమానం, ప్రాంతీయ అస్తిత్వం, సమాఖ్య వ్యవస్థల హక్కులు మరియు జాతీయత వంటి ప్రాథమికాంశాల చుట్టూనే భ్రమిస్తూ ఉంటాయి. సుదీర్ఘమైన సాంస్కృతిక చరిత్ర, బలమైన భాషా బంధం కలిగిన తమిళ సమాజంలో అస్తిత్వానికి సంబంధించిన ఏ చిన్న అంశమైనా సరే, అది జాతీయ స్థాయిలో పెద్ద చర్చకు దారితీయడం పరిపాటి. తాజాగా తమిళనాడు శాసనసభ సమావేశాల ప్రారంభ, ముగింపు గీతాల క్రమంపై తలెత్తిన వివాదం ఈ విషయాన్ని మరోసారి రుజువు చేసింది. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వ విధానాలు, దశాబ్దాలుగా వస్తున్న సంప్రదాయాల మధ్య ఘర్షణగా మారిన ఈ ఉదంతం, భారత సమాఖ్య ఆకృతిలో ప్రాంతీయ అస్తిత్వానికి మరియు జాతీయ చిహ్నాలకు మధ్య ఉండాల్సిన సమతుల్యతపై సరికొత్త విశ్లేషణకు తావిచ్చింది.ఈ వివాదానికి ప్రధాన కేంద్రం తమిళనాడు శాసనసభలో గీతాలను ఆలపించే క్రమం. ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) కూటమి ప్రభుత్వం, అసెంబ్లీ సమావేశాలను సంప్రదాయ 'తమిళ్ తాయి వాళ్తు' (తమిళ్ తల్లి వందనం) గీతంతో ప్రారంభించి, చివరలో జాతీయ గీతమైన 'జనగణమన'తో ముగించాలని అధికారికంగా నిర్ణయించింది. అయితే, ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా గతంలో అసెంబ్లీ కార్యక్రమాల్లో అంతర్భాగంగా ఉన్న 'వందేమాతరం' గీతాన్ని పూర్తిగా తొలగించడం జాతీయవాద వర్గాల నుంచి తీవ్ర నిరసనలకు దారితీసింది. భారత స్వాతంత్ర్య సంగ్రామ చిహ్నమైన వందేమాతరాన్ని పక్కన పెట్టడం దేశభక్తిని నిరాదరించడమేనని విపక్షాలు ధ్వజమెత్తుతుండగా, ద్రావిడ భావజాల శక్తులు మరియు తమిళ సాంస్కృతిక సంస్థలు మాత్రం దీనిని తమిళనాడు యొక్క పురాతన సంప్రదాయాల పునరుద్ధరణగా, రాష్ట్ర ఆత్మగౌరవ ప్రకటనగా గట్టిగా సమర్థిస్తున్నాయి.వాస్తవానికి ఈ వివాదం జూన్ 2026నాటి అసెంబ్లీ సమావేశాల కంటే ముందే అంకురించింది. మే 10న ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన వేడుకలో ప్రదర్శించిన గీతాల క్రమం ఈ వివాదానికి మూలకారణమైంది. ఆ వేడుకలో మొదటగా వందేమాతరం, ఆ తర్వాత జనగణమన, చిట్టచివరన తమిళ్ తాయి వాళ్తును ఆలపించారు. ఈ విధానం తమిళనాడులో దశాబ్దాలుగా స్థిరపడిన సాంస్కృతిక ప్రోటోకాల్‌కు పూర్తిగా భిన్నంగా ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. రాష్ట్ర అధికారిక గీతాన్ని జాతీయ గీతాల తర్వాత, అదీ చివర్లో ఉంచడం తమిళ ఆత్మగౌరవాన్ని, భాషా సంస్కృతులను అవమానించడమేనని ద్రావిడ మున్నేట్ర కజగం (డీఎంకే), వామపక్ష పార్టీలు, మరియు వివిధ తమిళ జాతీయవాద సంస్థలు అప్పట్లోనే తీవ్ర ఆరోపణలు చేశాయి. ఈ అంశం వేగంగా రాజకీయ రంగు పులుము కోవడంతో, ప్రజాభిప్రాయాన్నిగమనించిన విజయ్ ప్రభుత్వం తక్షణమే అప్రమత్తమై, శాసనసభలో తమిళనాడు సంప్రదాయ విధానాన్నే పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఆ నిర్ణయ ఫలితమే ప్రస్తుత వందేమాతరం తొలగింపునకు దారితీసింది.తమిళ సమాజంలో 'తమిళ్ తాయి వాళ్తు'కు ఉన్న ప్రాధాన్యతను అర్థం చేసుకోకుండా ఈ వివాదాన్ని సంపూర్ణంగా విశ్లేషించలేము. ప్రముఖ పండితుడు మనోన్మణీయం పె. సుందరనార్ రచించిన ఈ గీతం తమిళ భాషను, దాని ప్రాచీనతను ఒక దైవిక తల్లి రూపంలో కీర్తిస్తుంది. 1967లో తమిళనాడులో ద్రావిడ ఉద్యమం రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకున్నప్పటి నుండి భాషా ప్రాతిపదికన ఈ గీతం ప్రజాదరణ పొందింది. ఆ తదనంతర కాలంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు, విద్యాసంస్థల వేడుకలు, ప్రభుత్వ సభలన్నీ తప్పనిసరిగా తమిళ్ తాయి వాళ్తుతో ప్రారంభించడం, ఆపై కార్యక్రమం ముగింపులో జాతీయ గీతం జనగణమనను ఆలపించడం ఒక విధిగా, ఆనవాయితీగా మారింది. 2021లో అప్పటి ప్రభుత్వం ఈ గీతానికి రాష్ట్ర అధికారిక గీత హోదాను కల్పిస్తూ, దీనిని ఆలపించేటప్పుడు అనుసరించాల్సిన స్పష్టమైన మార్గదర్శకాలను కూడా జీవో ద్వారా జారీ చేసింది. అందువల్ల, తమిళ ప్రజల మనోభావాలతో ఈ గీతానికి విడదీయరాని ముడిపడి ఉంది.మరోవైపు, వందేమాతరం గీతానికి భారత దేశభక్తి చరిత్రలో అత్యున్నతమైన స్థానం ఉంది. 1882లో బంకిమ్ చంద్ర ఛటర్జీ తన ప్రసిద్ధ నవల "ఆనందమఠ్"లో భాగంగా సృష్టించిన ఈ గీతం, బ్రిటిష్ వలసపాలనకు వ్యతిరేకంగా జరిగిన భారత స్వాతంత్ర్యోద్యమంలో లక్షలాది మంది స్వాతంత్ర్య సమర యోధులకు ప్రధాన ప్రేరణ శక్తిగా నిలిచింది. స్వదేశీ ఉద్యమం నుండి క్విట్ ఇండియా ఉద్యమం వరకు 'వందేమాతరం' అనే నినాదం భారత జాతీయ వాదానికి ప్రతీకగా మారింది. భారత రాజ్యాంగ పరిషత్ రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన 'జనగణమన'ను అధికారిక జాతీయ గీతంగా ఆమోదించినప్పటికీ, దేశ విముక్తి పోరాటంలో వందేమాతరం పోషించిన చారిత్రక పాత్రను గుర్తించి, దానికి జాతీయ గేయంగా సమాన గౌరవ హోదాను కల్పించింది. ఈ నేపథ్యంలోనే జాతీయవాద సంస్థలు వందేమాతరాన్ని అఖండ భారత ఐక్యతకు, దేశభక్తికి పరమ పవిత్ర ప్రతీకగా భావిస్తూ ఉంటాయి. విజయ్ నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతున్న రాజకీయ శక్తులు ప్రధానంగా జాతీయ చిహ్నాల నిరాదరణ అనే కోణాన్ని ముందుకు తెస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ (బీజేపీ), హిందూత్వ అనుబంధ సంస్థలు, మరియు కొన్ని జాతీయవాద వేదికలు తమిళనాడులోని నూతన ప్రభుత్వం కేవలం ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకే ఈ విధమైన చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తున్నాయి.

రాష్ట్ర గీతానికి తగిన గౌరవం ఇవ్వడాన్ని ఎవరూ తప్పుబట్టడం లేదని, కానీ ఆ ప్రక్రియలో స్వాతంత్ర్య పోరాట వారసత్వానికి సంబంధించిన వందేమాతరాన్ని పూర్తిగా బహిష్కరించడం సరైన సంకేతం కాదని వారు వాదిస్తున్నారు.

# కాలంతో నడిచే 'మణికట్టు గడియారం'

నాటి నుంచి నేటి వరకు గడియారం మన శరీరంలో ఓ భాగమై పోయింది. చేతిలో స్మార్ట్‌ఫోన్ టైమ్‌ను సులభంగా సూచించినప్పటికీ మణికట్టుకు ధరించే గడియారాలు మన జీవితాల్లో ఓ ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నది. స్మార్ట్ ఫోన్ వాడకం పెరగడంతో చేతి గడియారాల వాడకం కొంత తగ్గడం కూడా జరుగుతోంది. ప్రతి క్షణం సమయ నిర్థారణ, వివిధ ఆకర్షణీయ హస్తకళా రూపాలు, మన సంస్కృతిలో భాగమైన గడియారం లేదా వాచ్ ప్రాధాన్యాన్ని గుర్తించిన పౌర సమాజం 2017 నుంచి ప్రతి ఏటా 19 జూన్ రోజున "జాతీయ గడియారం దినోత్సవం" లేదా "నేషనల్ వాచ్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. నార్డ్‌స్ట్రామ్ చొరవతో ఏర్పడిన జాతీయ గడియారం దినోత్సవం రోజు వాచ్ ప్రియులు, సాధారణ పౌరులు కలిసి ఐదు శతాబ్దాల గడియారం చరిత్రను నెమరువేసుకుంటూ, డిజిటల్ యుగంలో సహితం కాలమాపకంగా వాడుకోవడం మన జీవనశైలిలో ఓ అలవాటు అయ్యింది.

**గడియారాల ఘన చరిత్ర :**

మనకు ఇష్టమైన వాచ్‌ను ధరించడం, వివిధ వాచ్ డిజైన్ల ప్రదర్శనలు నిర్వహించడం, గడియారం దుకాణాలను సందర్శించడం, వాచ్‌ల చరిత్రను నెమరువేసుకోవడం, గడియారం పోటీలను నిర్వహించడం, మన గడియారాలను సర్వీసింగ్ చేయించడంతో, మన ఆత్మీయులకు వాచ్‌ను బహుమతిగా ఇవ్వడం, వింటేజ్ వాచ్‌లను అన్వేషించడం, సోషల్ మీడియా ప్రచారాలు చేయడం, గడియారం తయారీ వీడియోలను ప్రదర్శించడం లాంటి పలు కార్యక్రమాలను ఈ వేదికగా నిర్వహించవచ్చు. 16వ శతాబ్దంలో పీటర్ హెన్లీన్ తెలిసారు మెడలో ధరించే లాకెట్ వలె గడియారాన్ని తయారు చేయడం జరిగింది. 1868లో ఆధునిక మణికట్టు గడియారాన్ని పాటెల్ ఫిలిప్ రూపొందించారు. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటీష్ సైనికులు రిస్ట్ వాచ్‌లను విరివిగా వాడడం ప్రారంభించారు. 1926లో నీటి నిరోధక రోలెక్స్ వాచ్‌లను విడుదల చేశారు. 1970ల్లో క్వార్ట్జ్ వాచ్‌లతో పాటు డిజిటల్ ఎల్ఈడీ




చేతి గడియారాలు, 1980ల్లో కళాత్మక వాచ్‌లు, 2004లో స్పాట్ వాచ్‌ల తయారీ ప్రారంభమైంది. చేతి గడియారాల వాడకానికి ముందు సైనికులు వాడడంతో యుద్ధ విధానాలు మారిపోయాయి. మానవ జీవితాల్లో గడియారాలు సమయ పాలనకు, వ్యక్తిత్వానికి, ఆరోగ్య నిర్వహణకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. నేటి వాచ్‌లు కేవలం సమయాన్ని సూచించడమే కాకుండా ఫ్యాషన్ రూపం, ఫిట్‌నెస్ మానిటర్, యాక్టివిటీ సాధనం, నోటిఫికేషన్లు, స్టేటస్ సింబల్, స్మార్ట్ కమ్యూనికేటర్‌గా కూడా బహుముఖ పాత్రలను పోషిస్తున్నది. మణికట్టు గడియారాన్ని వాడుతూ, సమయ పాలన పాటిస్తూ, ఆత్మవిశ్వాసంతో పది మంది ముందు నిలుస్తూ, తమ జీవితాల్లో తక్కువ సమయంలో ఎక్కువ లక్ష్యాలను ఛేదిస్తూ ముందుకు సాగాలని నిర్ణయం తీసుకుందాం. సమయపాలనకు గడియారానికి పెద్ద పీట వేద్దాం.



మధుసూదన్ రెడ్డి
9949700037



# జాతీయం-అంతర్జాతీయం



## కొత్త ఉద్యోగులకు రూ.15 వేల సాయం




- భారత్ రోజ్‌గార్ యోజన కింద అందజేత
- ఈపీఎఫ్‌లో రిజిస్టర్ చేసుకున్న వారికి వర్తింపు

**న్యూఢిల్లీ, జూన్ 15, (ఎ.ఎం.ఎస్):**
కొత్తగా ఉద్యోగాల్లో చేరే యువతకు పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకం కింద రూ.15 వేలు వరకు కేంద్రం అందజేయనుంది. ఈపీఎఫ్‌లో రిజిస్టర్ చేసుకునే వారికి ఈ పథకం వర్తిస్తుంది. అంతేకాదు, యాజమాన్యానికి రూ.3,000 వరకు అందిస్తారు. దేశంలో స్థిరమైన ఉపాధి అవకాశాల కల్పనే దీని ప్రధాన ఉద్దేశం. తొలి విడతలో రూ.2,400 కోట్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జూన్ 19న విడుదల చేయనున్నట్టు పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద జూన్ 19న రూ.2,400 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో కేంద్రం వేయనుంది. తొలిసారి ఉద్యోగంలో చేరి ఈపీఎఫ్ఓ ఉన్న వారికి నెల వేతనంగా రూ.15,000 వరకు, యజమాన్యానికి రూ.3,000 వరకు పీఎం వీబీఆర్‌వై కింద అందజేస్తోంది. ఆగస్టు 1 2025 నుంచి జులై 31, 2027 మధ్య ఉద్యోగాల్లో చేరే వారికి ఇది వర్తిస్తుంది. ఉద్యోగికి ఏడాదికి 2 విడతల్లో.. యజమానికి రెండేళ్లలో ఈ మొత్తం అందనుంది. ఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఈ నిధులను ప్రధాని మోదీ విడుదల చేస్తారని అధికారులు తెలిపారు.

ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం.. ఉద్యోగ కల్పనను వేగవంతం చేయడం, ఉపాధిని ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను పెంచడం, అన్ని రంగాలలో సామాజిక భద్రతా పరిధిని విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్న భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం అయిన పీఎంవీబీఆర్‌వై అమలులో ఈ నిధుల విడుదల ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ పథకం ఇప్పటికే దేశ వ్యాప్తంగా 15 లక్షల ఉద్యోగ అవకాశాల కల్పనకు తోడ్పడింది. పీఎంఓ ప్రకటన ప్రకారం.. కార్మికులు, యజమానులు ఇద్దరినీ అధికారిక ఆర్థిక వ్యవస్థలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి పీఎంవీబీఆర్‌వై రూపొందించారు. ఈ పథకం కింద తొలిసారిగా ఉద్యోగంలో చేరే వారికి రూ. 15,000 వరకు ప్రోత్సాహకం లభిస్తుంది. ఇది వారు ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే క్రమంలో కీలకమైన మద్దతును అందిస్తుంది. ఉపాధిని కల్పించే యజమాన్యానికి నెలకు రూ. 3,000 వరకు ప్రోత్సాహకంగా ఇస్తారు. ఇది నిరంతర ఉద్యోగ కల్పనను ఇది ప్రోత్సహిస్తుంది.

ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపించడంలో ఉత్పాదక రంగానికి ఉన్న వ్యూహాత్మక ప్రాధాన్యతను గుర్తిస్తూ...

ఈ రంగంలోని యజమానులకు నాలుగేళ్ల పాటు, మిగిలిన అన్ని ఇతర రంగాలలోని యజమానులు రెండేళ్ల పాటు ఈ ప్రోత్సాహకాలు పొందేందుకు అర్హులని ఆ ప్రకటన పేర్కొంది. ఉపాధి ఆధారిత వృద్ధికి అనువైన వాతావరణాన్ని పెంపొందించడం, దేశ ఆర్థిక ప్రగతి ఫలాలు యువతకు నాణ్యమైన అధికారిక ఉద్యోగావకాశాలుగా మారేలా చూడటంలో ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ఈ పథకం ప్రతిబింబిస్తుంది. 'పీఎంవీబీఆర్‌వై'పథకం 2025 ఆగస్టు 1 నుంచి అమలులోకి వచ్చింది. మొత్తం రూ. 99,446 కోట్లు బడ్జెట్‌తో రెండేళ్ల కాలవ్యవధిలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాల కల్పనను ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య లక్ష్యం. ఈ మొత్తం లబ్ధిదారులలో సుమారు 1.92 కోట్ల మంది మొదటిసారి ఉపాధి రంగంలోకి అడుగు పెడుతున్న యువత ఉంటారని అంచనా. ఉద్యోగులు, యజమానులు ఇద్దరికీ అండగా నిలవడం వల్ల ఉపాధిని విస్తరించడంలో,

సామాజిక భద్రతా పరిధిని బలోపేతం చేయడంలో, వికసిత్ భారత్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ పథకం ఒక ముఖ్య పాత్రను పోషిస్తోందని పీఎంఓ ప్రకటన పేర్కొంది.

## చెదిరిన కల

- న్యూయార్క్‌లో గుర్రపు బగ్గీ ప్రమాదం
- 18 ఏండ్ల భారతీయ యువకుడు మృతి కుటుంబంలో విషాదం



**న్యూయార్క్, జూన్ 18:**
ఎన్నో ఆశలతో, మరెన్నో కలలతో అమెరికా పర్యటనకు వెళ్లిన ఒక భారతీయ కుటుంబంలో ఊహించని విషాదం నెలకొంది. ప్రపంచ ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన న్యూయార్క్ నగరంలోని సెంట్రల్ పార్క్‌లో సరదాగా గుర్రపు బగ్గీపై షికారుకు వెళ్లిన ఆ కుటుంబం.. రెప్పపాటులో జరిగిన ప్రమాదంతో కుప్పకూలిపోయింది. గుర్రం ఒక్కసారిగా బెదిరిపోయి పరుగులు తీయడంతో బగ్గీ బోల్తా పడి.. 18 ఏళ్ల భారతీయ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. భారత దేశానికి చెందిన దీపక్ మహాజన్ తన కుటుంబ సభ్యులతో కలిసి తొలిసారిగా న్యూయార్క్ విహార యాత్రకు వెళ్లారు. బుధవారం మధ్యాహ్నం వారంతా కలిసి సెంట్రల్ పార్క్‌లో గుర్రపు బగ్గీ ఎక్కి సరదాగా గడుపుతున్నారు.

అయితే మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో.. పర్యాటకులుగా ఉన్న ఆ కుటుంబ సభ్యులను ఫొటో తీసేందుకు బగ్గీ నడిపే వ్యక్తి కిందకు దిగాడు. సరిగ్గా అదే సమయంలో అక్కడున్న గుర్రం ఒక్కసారిగా బెదిరిపోయి.. అదుపుతప్పి వేగంగా పరుగులు తీయడం ప్రారంభించింది.

గుర్రం ఒక్కసారిగా పరుగెత్తడంతో బగ్గీలో కూర్చున్న దీపక్ మహాజన్ కుమారుడు రోమాంచ్ మహాజన్ తీవ్రమైన కుదుపనకు లోనై ఒక్కసారిగా కిందికి పడిపోయాడు. దురదృష్టవశాత్తూ అతడి తలకు బలంగా గాయమైంది. బండి వేగం పుంజుకోవడంతో భయాందోళనకు గురైన లోపలి మరో ఇద్దరు ప్రయాణికులు ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు దూకేశారు. ఆ తర్వాత నియంత్రణ కోల్పోయిన ఆ బగ్గీ.. పక్కనే ఉన్న మరో బండి చక్రాలకు బలంగా తగిలి రోడ్డుపై బోల్తా పడింది. తీవ్రంగా గాయపడిన రోమాంచ్‌ను వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినప్పటికీ.. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. బగ్గీలో ఉన్న మిగిలిన ప్రయాణికులకు కూడా గాయాలు అయ్యాయి.



## హిమాచల్‌లో ఏడుగురు దుర్మరణం

- మస్రుంద్-హమల్ రహదారిపై ప్రమాదం

**ఛండీఘడ్, జూన్ 15 ,(ఎ.ఎం.ఎస్):**
హిమాచల్ ప్రదేశ్‌లోని చంబా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మస్రుంద్‌హమల్ రహదారిపై ఒక వాహనం అదుపుతప్పి లోయలోకి దూసుకుపోవడంతో అందులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. మృతులలో ముగ్గురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ముండన్ వేడుకలో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి గురైన బొలెరో వాహనం కుథేడ్ గ్రామ పంచాయతీ లోని మహల్ గ్రామానికి చెందినది. పోలీసులు, అధికారులు, స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు.

## 20న కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల



**న్యూఢిల్లీ, జూన్ 15 ,(ఎ.ఎం.ఎస్):**
దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు కేంద్రం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడత నగదును జూన్ 20వ తేదీన లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా తారకేశ్వర్‌లో జరిగే బహిరంగ సభలో ప్రధాని ఈ నిధులను విడుదల చేయనున్నారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ ద్వారా ఈ ఆర్థిక సహాయం అందనుంది.

## యూఏఈలో ఇండియన్‌కు అదృష్టం

- రూ.5.15 కోట్ల బహుమతి
- షాజీర్ వెంగాకు భారీ లాటరీ

**. షార్జా ఇస్లామిక్ బ్యాంక్ (ఎస్ఐబీ) నిర్వహించిన ఒక ప్రత్యేక పొదుపు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన ఏకంగా 2 మిలియన్ దిర్హామ్‌ల (భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ. 5.15 కోట్లు) మెగా నగదు బహుమతిని గెలుచుకున్నారు. యూఏఈ రాజధాని అబుదాబిలో నివసిస్తున్న 34 ఏళ్ల భారత సంతతి వ్యక్తి షాజీర్ వెంగా ఈ భారీ లాటరీని సొంతం చేసుకున్నారు. షార్జా ఇస్లామిక్ బ్యాంక్ ప్రవేశ పెట్టిన మిలియనీర్ కాంపెయిన్ గురించి తెలుసుకున్న ఆయన.. రెండు నెలల లోపే సదరు బ్యాంకు అధికారిక మొబైల్ యాప్ ద్వారా ఒక పొదుపు ఖాతాను ప్రారంభించారు.**




**అబూదాబీ, జూన్ 18:**
అదృష్టం ఎప్పుడు, ఏ రూపంలో వస్తుందో ఎవరూ ఊహించలేరు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) లో నివసిస్తున్న ఒక భారతీయ ప్రవాసిని సరిగ్గా ఇలాంటి అద్భుతమైన అదృష్టమే వరించింది. కేవలం రెండు నెలల క్రితం ఒక బ్యాంకులో డిజిటల్ యాప్ ద్వారా సేవింగ్స్ ఖాతా తెరిచినందుకు గాను.. ఆయన రాత్రికి రాత్రే కోటీశ్వరుడిగా మారిపోయారు. షార్జా ఇస్లామిక్ బ్యాంక్ (ఎస్ఐబీ) నిర్వహించిన ఒక ప్రత్యేక పొదుపు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన ఏకంగా 2 మిలియన్ దిర్హామ్‌ల (భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ. 5.15 కోట్లు) మెగా నగదు బహుమతిని గెలుచుకున్నారు. యూఏఈ రాజధాని అబుదాబిలో నివసిస్తున్న 34 ఏళ్ల భారత సంతతి వ్యక్తి షాజీర్ వెంగా ఈ భారీ లాటరీని సొంతం చేసుకున్నారు. షార్జా ఇస్లామిక్ బ్యాంక్ ప్రవేశ పెట్టిన మిలియనీర్ కాంపెయిన్ గురించి తెలుసుకున్న ఆయన.. రెండు నెలల లోపే సదరు బ్యాంకు అధికారిక మొబైల్ యాప్ ద్వారా ఒక పొదుపు ఖాతాను ప్రారంభించారు. ఈ తక్కువ వ్యవధిలోనే బ్యాంకు నిర్వహించిన లక్కీ డ్రాలో ఆయనను అదృష్టం వరించింది. షాజీర్ వెంగాతో పాటు మోజా బి అనే స్థానిక యూఏఈ పౌరుడు కూడా ఈ డ్రాలో విజేతగా నిలిచారు.

ఈ అనూహ్య విజయంపై షాజీర్ వెంగా స్థానిక దినపత్రిక 'ఖలీజ్ టైమ్స్'తో మాట్లాడుతూ తన ఆనందాన్ని పంచుకున్నారు. "ఈ 2 మిలియన్ దిర్హామ్‌ల ప్రైజ్ మనీ నా జీవితాన్ని పూర్తిగా మార్చేస్తుంది. నా జీవితంలో ఎప్పటి నుంచో ఉన్న పెద్ద కలను ఇది నిజం చేసింది. ఈ డబ్బుతో నా భవిష్యత్తు కోసం మంచి పెట్టుబడులు పెట్టడమే కాకుండా.. భారత దేశంలో ఉంటున్న నా కుటుంబ సభ్యులందరినీ యూఏఈకి తీసుకువచ్చి ఇక్కడే నాతో పాటు ఉంచుకుంటాను. షార్జా ఇస్లామిక్ బ్యాంక్ తన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ నా కలలను నిజం చేసింది" అని ఉద్వేగానికి లోనయ్యారు. ఖాతాదారులలో పొదుపు అలవాట్లను పెంపొందించడం ద్వారా వారి సంపదను పెంచుకోవడానికి వీలుగా షార్జా ఇస్లామిక్ బ్యాంక్ 2025లో ఈ 'మిలియనీర్' క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం కింద బ్యాంకు ఏటా మొత్తం 20 మిలియన్ దిర్హామ్‌లకు పైగా విలువైన బహుమతులను విజేతలకు అందిస్తుంది. నిబంధనల ప్రకారం.. ఖాతాదారులు తమ సేవింగ్స్ అకౌంట్‌లో డిపాజిట్ చేసే ప్రతి 10,000 దిర్హామ్‌లకు ఒక లక్కీ కూపన్ ఎంట్రీ లభిస్తుంది. ఈ క్రమబద్ధమైన డ్రాల ద్వారా లగ్జరీ కార్లతో పాటు భారీ నగదు బహుమతులను అందిస్తారు.

కష్టమర్లు తమ జీవితాశయాలను నెరవేర్చుకోవడానికి, వారి కుటుంబాలకు మంచి భవిష్యత్తును అందించడానికి ఈ ప్రచారం చక్కటి అవకాశాన్ని కల్పిస్తుందని షార్జా ఇస్లామిక్ బ్యాంక్ రిటైల్ బ్యాంకింగ్ హెడ్ నబిల్ అబౌ అల్వాన్ తెలిపారు. షాజీర్ కల నిజం కావడంలో తమ బ్యాంక్ భాగస్వామి కావడం గర్వంగా ఉందన్నారు. కాగా రాబోయే తదుపరి డ్రాలో తలా 1 మిలియన్ దిర్హామ్‌ల చొప్పున రెండు గ్రాండ్ ప్రైజులను ఇవ్వనున్నట్లు బ్యాంక్ ప్రకటించింది. అందులో ఒక బహుమతిని యూఏఈ జాతీయులకు కేటాయించగా.. మరొక దానిని అన్ని దేశాల పౌరుల కోసం ఓపెన్ ఉంచినట్లు పేర్కొంది.

## ఎవరికీ అర్థంగాని ట్రంప్

- ఎప్పుడు ఏం మాట్లాడతారో తెలియని వైనం
- మరోసారి ఆయన సంచలన స్వభావం బయటకు
- ఇరాన్‌పై మళ్లీ దాడులు చేస్తామంటూ బెదిరింపు



**అమెరికా, ఇరాన్ మధ్య ఒప్పందం ఇంకా ఖరారు కాలేదని పేర్కొన్నారు. "ఇది ఒక అవగాహన ఒప్పందం. ఇది నాకు నచ్చకపోతే, మేము మళ్లీ వారిపై కాల్పులు జరుపుతాం.. వారిపై బాంబులు వేస్తాం" అని ట్రంప్ అన్నారు. "అది నాకు నచ్చకున్నా.. వారు సరిగ్గా ప్రవర్తించకున్నా.. మేము మళ్లీ వారి తలకాయలపై బాంబులు వేస్తాం"అని పేర్కొన్నారు. అయితే, అమెరికా-ఇరాన్ ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం 'చాలా బలంగా' ఉందని ట్రంప్ వ్యాఖ్యానించారు. అంతేకాదు, 'అది ఏమిటో ఎవరికీ తెలియదు, కానీ అది చాలా బలంగా ఉంది' అని ఆయన అన్నారు.**

**న్యూయార్క్, జూన్ 18:**
మూడు నెలలకుపైగా కొనసాగుతున్న యుద్ధం ముగింపు దశకు చేరుకుని, అమెరికా, ఇరాన్‌లు మరో 48 గంటల్లో ఒప్పందంపై సంతకాలు చేయనున్నాయి. ఈ తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన సంచలన స్వభావాన్ని బయటపెట్టుకున్నారు. ఒప్పందంలోని నిబంధనలు తనకు నచ్చకపోతే, ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా మళ్లీ దాడులు ప్రారంభిస్తుందని హెచ్చరించారు. ఫ్రాన్స్ వేదికగా జరుగుతోన్న జీ 7 దేశాల కూటమి సమావేశం సందర్భంగా ఈజిప్టు అధ్యక్షుడు అబ్దేల్ ఫతాహ్ ఎల్ సిసితో కలిసి ట్రంప్ జర్నలిస్ట్‌లతో మాట్లాడారు. అమెరికా, ఇరాన్ మధ్య ఒప్పందం ఇంకా ఖరారు కాలేదని పేర్కొన్నారు.

''ఇది ఒక అవగాహన ఒప్పందం. ఇది నాకు నచ్చకపోతే, మేము మళ్లీ వారిపై కాల్పులు జరుపుతాం.. వారిపై బాంబులు వేస్తాం'' అని ట్రంప్ అన్నారు. ''అది నాకు నచ్చకున్నా.. వారు సరిగ్గా ప్రవర్తించకున్నా.. మేము మళ్లీ వారి తలకాయలపై బాంబులు వేస్తాం''అని పేర్కొన్నారు. అయితే, అమెరికాఇరాన్ ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం 'చాలా బలంగా' ఉందని ట్రంప్ వ్యాఖ్యానించారు. అంతేకాదు, 'అది ఏమిటో ఎవరికీ తెలియదు, కానీ అది చాలా బలంగా ఉంది' అని ఆయన అన్నారు. అమెరికా ఇరాన్ ఒప్పందంపై ప్రకటన చేసినప్పటి నుంచి మార్కెట్లు చాలా సంతోషంగా ఉన్నాయని, సంతకాలు చేసిన తర్వాత ఒకటి లేదా రెండు రోజుల్లో హర్మూజ్ జల సంధి తెరుచుకోనుందని చెప్పారు. ''నిజంగా సంతోషకరమైన విషయం ఏమిటంటే, స్టాక్ మార్కెట్ విపరీతంగా పెరిగిపోయింది. అది ఆకాశాన్ని అంటింది. కానీ చమురు ధరలు పడిపోయాయి.. ఇది మాటల కన్నా ఎక్కువగా మాట్లాడుతుంది'' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

ఇదే సమయంలో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాపై ఆరోపణలు చేశారు. 2015 అణు ఒప్పందం సమయంలో విమానం నిండా డబ్బు పంపి, ఇరాన్‌కు లంచం ఇచ్చారని ఒబామాపై కూడా ట్రంప్ ఆరోపించారు. ''ఒబామా హయాంలో జరిగిన జేసీపీఓఏ ఒప్పందంలో ఆయన బ్యాంకుల నుంచి 1.7 బిలియన్ డాలర్లు నగదును, గ్రీన్ క్యాష్‌ను,

ఒక బోయింగ్ 757 విమానంలో ఇరాన్‌కు పంపారు. వారు ఆ విమానం దగ్గర నిలబడి ''ఓరి దేవుడా, ఆయన మనకు ఇస్తున్న ఈ డబ్బును చూడండి'' అని అనుకున్నారు. నా దగ్గర దానికి సంబంధించిన ఫోటోలు ఉన్నాయి,"అని ట్రంప్ విలేకరులతో అన్నారు. ''ఆయన లంచం ఇచ్చి బయటపడటానికి ప్రయత్నించాడు... నేను అలా చేయలేదు... ఇరానీయులు ఏం చేశారో తెలుసా? వాళ్లు ఒబామాను చూసి నవ్వి, అతను ఒక వెధవ అని అన్నారు'' అని తీవ్రస్థాయిలో విమర్శించారు.

## ఇక్కడ ముద్దు పెట్టు.. కిస్ చెయ్

- కలకత్తాలో విదేశీయుడికి వేధింపులు
- నెట్టింట వీడియో వైరల్



**భారతీయులు గ్రేట్ అంటూ కొందరు విదేశీయులు వీడియోలు చేసి పెడుతుంటే.. మరికొందరు మాత్రం తమకు జరిగిన చేదు అనుభవాల గురించి సోషల్ మీడియా వేదికగా చెబుతుంటారు. అయితే తాజాగా ఆస్ట్రేలియాకు చెందిన ఓ వ్లాగర్‌కు కోల్‌కతా వీధుల్లో వేధింపులు ఎదురయ్యాయి. పురుషుడే అయినప్పటికీ.. అతడిని ఇక్కడ ముద్దు పెట్టు అంటూ కొందరు యువకులు వేధించారు. ఆ సమయంలో కూడా వ్లాగర్ వీడియో తీయగా ఇది కాస్తా నెట్టింట వైరల్ అయింది. మార్కో రోమ్స్' అనే ఇన్‌స్టాగ్రామ్ ఐడీ ద్వారా సదరు ఆస్ట్రేలియా పర్యాటకుడు ఈ షాకింగ్ వీడియోను పోస్ట్ చేశారు.**

**కలకత్తా, జూన్ 18(ఎ.ఎం.ఎస్):**
విదేశాల నుంచి భారత దేశాన్ని సందర్శించడానికి వచ్చే పర్యాటకుల భద్రత, వారి పట్ల స్థానికుల ప్రవర్తనపై సామాజిక మాధ్యమాల్లో తరచూ చర్చలు జరుగుతుంటాయి. కొన్నిసార్లు భారతీయులు గ్రేట్ అంటూ కొందరు విదేశీయులు వీడియోలు చేసి పెడుతుంటే.. మరికొందరు మాత్రం తమకు జరిగిన చేదు అనుభవాల గురించి సోషల్ మీడియా వేదికగా చెబుతుంటారు. అయితే తాజాగా ఆస్ట్రేలియాకు చెందిన ఓ వ్లాగర్‌కు కోల్‌కతా వీధుల్లో వేధింపులు ఎదురయ్యాయి. పురుషుడే అయినప్పటికీ.. అతడిని ఇక్కడ ముద్దు పెట్టు అంటూ కొందరు యువకులు వేధించారు. ఆ సమయంలో కూడా వ్లాగర్ వీడియో తీయగా ఇది కాస్తా నెట్టింట వైరల్ అయింది. మార్కో రోమ్స్' అనే ఇన్‌స్టాగ్రామ్ ఐడీ ద్వారా సదరు ఆస్ట్రేలియా పర్యాటకుడు ఈ షాకింగ్ వీడియోను పోస్ట్ చేశారు. ఆయన కోల్‌కతాలోని ఒక సాధారణ వీధి గుండా నడుచుకుంటూ వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. రోడ్డు పక్కన రిక్షాలో మరొకరితో కలిసి కూర్చుని ఉన్న ఒక యువకుడు.. పర్యాటకుడిని చూడగానే అతని వైపు దూసుకొచ్చాడు. తన బుగ్గ వైపు చేతితో సైగ చేస్తూ.. "నాకు ఇక్కడ ముద్దు పెట్టు. చుమ్మా, చుమ్మా. కిస్ చెయ్" అంటూ పదేపదే డిమాండ్ చేయడం ప్రారంభించాడు. ఈ ఊహించని పరిణామంతో సదరు విదేశీ పర్యాటకుడు తీవ్ర అసౌకర్యానికి లోనయ్యాడు. పరిస్థితిని సద్దుమణిగేలా చేసేందుకు ప్రయత్నిస్తూ.. "నిన్ను ముద్దు పెట్టుకోవాలా? లేదు క్షమించు. నేను గే కాదు" అని మర్యాదగానే తిరస్కరించాడు. అయినప్పటికీ.. ఆ యువకుడు వెనక్కి తగ్గకుండా పర్యాటకుడిని వెంబడించాడు. ఒకానొక దశలో ఆ విదేశీయుడు అక్కడ నుంచి వెళ్లిపోవడానికి ప్రయత్నిస్తుండగా.. అతని చేయి పట్టుకుని బలవంతం చేశాడు. ఆ ఆకతాయిల నుంచి ఎట్టకేలకు తప్పించుకున్న తర్వాత ఆ పర్యాటకుడు కెమెరా వైపు చూస్తూ.. "వావ్.. నాకంటే వయసులో చాలా చిన్న వాళ్లు నన్ను నడిరోడ్డుపై ఇలా వేధించడం నమ్మలేకపోతున్నాను" అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ వీడియోపై "భారతీయ యువకులు ఎప్పుడూ తమను ముద్దు పెట్టుకోమని ఎందుకు అడుగుతారు?" అనే టెక్స్ట్‌ను కూడా ఆయన జతచేశారు. ప్రస్తుతం ఈ వీడియోకు 8.5 లక్షలకు పైగా వీక్షణలు, వేలాది కామెంట్లు వచ్చాయి. అయితే ఈ వీడియోపై నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయి విభిన్నంగా స్పందిస్తున్నారు. ఎక్కువ మంది నెటిజన్లు ఆ యువకుడి ప్రవర్తనను తీవ్రంగా తప్పుబడుతున్నారు. "నువ్వు తప్పుడు భారత దేశంలో అడుగు పెట్టావు" అని ఒకరు అనగా.. కొందరు కొల్‌కతా పోలీసులను ట్యాగ్ చేస్తూ ఆ ఆకతాయిలకు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు.
మరోవైపు కొందరు నెటిజన్లు సదరు విదేశీ వ్లాగర్ ఉద్దేశాన్ని కూడా ప్రశ్నిస్తున్నారు.

## భారత్‌కు అమెరికా షాక్

- యూఎస్ రక్షణ శాఖ నిర్ణయం
- పాక్‌లో పీఓకే భాగనంటూ వక్రీకరణ
- ఎనిమిదేండ్ల తరువాత యూటర్న్ తీసుకోవడంపై చర్చ




**న్యూఢిల్లీ/వాషింగ్టన్ :**
ఇండోపసిఫిక్ ప్రాంతంలో భారత్ తమకు కీలకమైన వ్యూహాత్మక భాగస్వామి అని ఒకప్పుడు చాటిచెప్పిన అమెరికా ఇప్పుడు గట్టి షాకిచ్చింది. ఈ ప్రాంతంలో పనిచేసే యూఎస్ సైనిక కమాండ్ పేరు నుంచి 'ఇండో' అనే పదాన్ని తీసేసింది. అంతేకాదు.. భారత చిత్రపటాన్ని కూడా మార్చి చూపించడం వివాదాస్పదమైంది. జీ7 సదస్సులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ , భారత ప్రధాని మోడీ మధ్య ద్వైపాక్షిక భేటీ జరగనున్న వేళ ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. అమెరికా రక్షణ శాఖ యూఎస్ ఇండోపసిఫిక్ కమాండ్ (యూఎస్ ఇండోపకామ్) పేరును యూఎస్ పసిఫిక్ కమాండ్ (యూఎస్‌పకామ్)గా మార్చింది. అంటే యూఎస్ ఇండోపకామ్‌లో 'ఇండో' అనే పదాన్ని తొలగించింది. అంతేకాక ఇండోపసిఫిక్ ప్రాంతంలో తన నిర్వహణలో ఉన్న భూభాగానికి సంబంధించి సైనిక కమాండ్ తన అధికారిక వెబ్‌సైటులో భారతదేశానికి చెందిన చిత్రపటాన్ని తప్పుగా ప్రదర్శించింది.
పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)ను పాకిస్తాన్‌లో భాగంగా చూపింది. 2018లో అమెరికా రక్షణ మంత్రిగా ఉన్న జిమ్ మాటిస్ హిందూ మహాసముద్ర ప్రాంతం యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యతను, పసిఫిక్ భద్రతతో దాని అనుబంధాన్ని ప్రతిబింబించేలా సైనిక కమాండ్‌కు యూఎస్ ఇండోపసిఫిక్ కమాండ్ అని పేరు పెట్టారు. అమెరికాకు చెందిన చారిత్రక 'యూఎస్ ఇండోపసిఫిక్ కమాండ్ ' పేరును మళ్లీ 'యూఎస్ పసిఫిక్ కమాండ్'గా మార్చినట్టు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. ''చారిత్రక మూలాలను గౌరవించడం, పసిఫిక్‌లో సేవలందించే సైనికుల్లో స్ఫూర్తి యూఎస్ పసిఫిక్ కమాండ్‌ను 1947 జనవరి 1న నాటి అమెరికా అధ్యక్షుడు హ్యారీ ఎస్. ట్రుమ్యాన్ ఏర్పాటుచేశారు.
అమెరికా వెస్ట్ కోస్ట్ నుంచి భారత పశ్చిమతీరం వరకు గత ఏడు దశాబ్దాలకు పైగా ఈ కమాండ్ సేవలందిస్తోంది. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ప్రాంతీయ స్థిరత్వంలో ఈ దళం కీలక పాత్ర పోషించింది. కొరియన్, వియత్నాం యుద్ధాల్లోనూ పనిచేసింది. ఎన్నో ఆపరేషన్లను చేపట్టింది. అయితే, ట్రంప్ తొలి దఫా అధికారంలో ఉన్న సమయంలో 2018లో దీని పేరును 'యూఎస్ ఇండోపసిఫిక్ కమాండ్'గా మార్చారు. హిందూ మహాసముద్రం, పసిఫిక్ మహా సముద్రాల మధ్య పెరుగుతున్న అనుసంధానతను గుర్తించి దీని పేరులో 'ఇండో' అనే పదం చేర్చినట్టు నాటి అమెరికా రక్షణ మంత్రి జేమ్స్ మ్యాటిస్ వెల్లడించారు. అయితే, ఎనిమిదేండ్ల తర్వాత అమెరికా ఇప్పుడు యూటర్న్ తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. వ్యూహాత్మక రక్షణ వ్యవహారాల్లో భారత్‌ను అగ్రరాజ్యం దూరం పెడుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెంపొందించడం కోసం ఈ కమాండ్‌కు పాత పేరునే కొనసాగించాలని నిర్ణయించాం'' అని పేర్కొంది. ఇక, ఈ కమాండ్ ఎక్కడెక్కడ పనిచేస్తుందో తెలుపుతూ తమ వెబ్‌సైట్‌లో ఓ ఫొటోను ఉంచింది. అందులో 'పాక్ ఆక్రమిత కాశ్మీర్'ను పాకిస్తాన్ భూభాగంగా చూపించడం వివాదానికి దారితీసింది.అమెరికా యుద్ధ శాఖ తాజా నిర్ణయాన్ని ప్రకటిస్తూ కమాండ్ యొక్క చారిత్రక గుర్తింపును, సంస్థాగత వారసత్వాన్ని గౌరవించడానికే దశాబ్దాల నాటి పాత పేరును పునరుద్ధరిస్తున్నామని తెలిపింది. యూఎస్‌పకామ్ హోదాను పునరుద్ధరించడంతో కమాండ్ యొక్క సువిశాల చారిత్రక మూలాలను గౌరవించినట్టయిందనీ, పసిఫిక్‌లో సేవలందించే వారందరికీ ఇది గర్వకారణమని, ఇది సామూహిక స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని వివరించింది. యుద్ధ శాఖ ప్రకటన ప్రకారం...యూఎస్‌పకామ్ ప్రాంతం అమెరికా పశ్చిమ తీర జలాల నుంచి భారత పశ్చిమ సరిహద్దు వరకూ విస్తరించి ఉంది.



## కుప్పకూలిన ప్రయివేటు విమానం

**మంటల్లో ఆరుగురు కాపాడిన వాహనదారులు**

**టెక్సాస్, జూన్ 18:**
అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం లారెడో నగర జాతీయ రహదారిపై ఒక ప్రైవేట్ విమానం కుప్పకూలింది. ఆరుగురు ప్రయాణికులతో వెళ్తున్న ఈ విమానం లూప్ 20 రహదారిపై పడిపోగానే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. విమానం మంటల్లో చిక్కుకున్న సమయంలో అటుగా వెళ్తున్న వాహనదారులు స్పందించి, ప్రాణాలకు తెగించి రక్షణ చర్యలు చేపట్టారు. విమానం పేలిపోయే ప్రమాదం ఉన్నప్పటికీ వెనకడుగు వేయకుండా, లోపల చిక్కుకున్న వారిని కాపాడేందుకు వారు చేసిన సాహసోపేత ప్రయత్నాలు ఇప్పుడు అందరినీ కదిలిస్తున్నాయి.

## గుండెపోటుతో బాడీబిల్డర్ మృతి

**కర్నాటకలో ఘటన**



**బెంగళూరు, జూన్ 18(ఎ.ఎం.ఎస్):**
బాడీ బిల్డర్ మంచి ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉంటారు. రోజూ జిమ్‌కు వెళ్లి కసరత్తు చేస్తారు.. ప్రతిరోజూ ప్రత్యేకంగా ఓ డైట్ ఉంటుంది. అంత ఫిట్‌గా ఉండే బాడీ బిల్డర్ గుండెపోటుతో చనిపోవడం చర్చనీయాంశమైంది. కర్ణాటకకు చెందిన బాడీ బిల్డర్ సుశీల్ కుమార్ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారు. దావణగెరెలోని కేటీ జంబణ్ణనగరకు చెందిన సుశీల్ బాడీ బిల్డర్.. ఆయన మంగళవారం రాత్రి జిమ్‌కు వెళ్లారు.. అక్కడ కసరత్తులు చేసి తిరిగి ఇంటికి చేరుకున్నాడు. సుశీల్ ఇంట్లోనే ఒక్కసారిగా అస్వస్థతకు గురై కుప్పకూలిపోయాడు. వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. సుశీల్ అప్పటికే చనిపోయారని డాక్టర్లు గుర్తించారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ప్రభుత్వ (బాలుర) జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**మహబూబాబాద్ జిల్లా జూన్ 18 వుదయం జిల్లా ప్రతినిధి**

గురువారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రభుత్వ (బాలుర) జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల అడ్మిషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్లు మరియు విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న పాత భవనాన్ని కూల్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కళాశాలలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిసిన సందర్భంలో కళాశాల ఆవరణలో నీరు చేరుతున్న విషయాన్ని కలెక్టర్ గారి దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకెళ్లగా వెంటనే స్పందించి నీరు చేరుతున్న ప్రదేశంలో సంపు ఏర్పాటు చేసి మోటార్ ద్వారా ఆ నీటిని బయటికి పంపించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులకు మంచినీటి సమస్యని గురించి వారి దృష్టికి తీసుకెళ్లగా ఆర్వో ప్లాంట్ ను వెంటనే బాగు చేయాలని సంబంధిత అధికారులతో అన్నారు. నాబార్డు నిధులతో త్వరలో ఎడ్యుకేషన్ హబ్ మంజూరు కాబోతుందని అంతవరకు ప్రస్తుతం ఉన్న గదులలో తరగతులు నిర్వహించాలని అన్నారు. అదే విధంగా వనమహోత్సవం సందర్భంగా కళాశాల ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి మదార్ గౌడ్, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డీపీ గణేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అరుణ్ కుమార్, డి.ఇ, కళాశాల అకడమిక్ ఆఫీసర్ నయీమ్ పాష, NSS ప్రోగ్రాం అధికారి సురేందర్, అధ్యాపకులు షాహిద్, నాగిరెడ్డి, అప్పారావు, సుశీల, శివ, అయేషా, సారయ్య, బాలరాజు, రాజశేఖర్, లైబ్రేరియన్ హాలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ ఎచ్ఎస్ ల్యాబర్తి ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయం

### వరంగల్ అడిషనల్ కలెక్టర్ వై. వి.గణేష్ స్టూడెంట్ డైరీలు, ఆవిష్కరణ



**వర్ధన్నపేట, జూన్ 18 (వుదయం ప్రతినిధి ) :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు, నాణ్యమైన విద్యను అందిస్తూ.. విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న జడ్పీ ఎచ్ ఎస్ ల్యాబర్తి పాఠశాల ఉపాధ్యాయుల సేవలు అత్యంత ప్రశంసనీయమని వరంగల్ అడిషనల్ కలెక్టర్ వై. వి.గణేష్ కొనియాడారు. జిల్లా విద్యాశాఖాధికారి రంగయ్య నాయుడు సమక్షంలో, అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా 'విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన పెంపొందించేందుకు గాను ప్రముఖ విద్యావేత్త, భారతి విద్యాభవన్ విద్యాసంస్థల చైర్మన్& లేబర్తి పాఠశాల పూర్వ విద్యార్థి తక్కళ్ళపల్లి బుచ్చిబాబు సౌజన్యంతో సమకూరిన 250 'స్టూడెంట్ డైరీలను' ఆవిష్కరించారు ప్రభుత్వ పాఠశాలల మనుగడ కోసం, బలోపేతం కోసం ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా పాటుపడాలని ఆయన సూచించారు.

**దాతకు ఘన సన్మానం:**

పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ప్రయోజనార్థం 250 డైరీలను ఉచితంగా అందించిన తక్కళ్ళపల్లి బుచ్చిబాబు ను అడిషనల్ కలెక్టర్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగం శైలజ, ఉపాధ్యాయులు వేణు కుమార్, రఘువీర్, హరిలాల్, నాగరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


## సి ఎస్పీ బస్తీ గ్రామ పంచాయితిలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం



**ఇల్లందు, జూన్ 18, (వుదయం)**

నూతనంగా ప్రతిష్టించిన నాభిశిల ముత్యాలమ్మ తల్లి అమ్మవార్లకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమం ఇల్లందు మండలం సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ లో నూతన బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం కు గ్రామ ప్రజానీకం మేరకు హాజరై నూతనంగా ప్రతిష్టించిన నాభి శిలా ముత్యాలమ్మ తల్లి అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఇల్లందు నియోజకవర్గంలో శాసనసభ్యులు కోరం కనకయ్య, వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు మండల రాం మహేష్ సీఎస్పీ బస్తీ గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం స్రవంతి కృష్ణ ప్రసాద్, బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అరెం కిరణ్, నాయకులు ప్రసన్న కుమార్, దండుగుల శివ స్థానిక నేతలు తదితరులు ఉన్నారు.

## వేంసూర్ డిప్యూటీ తాసిల్దారుగా జి లక్ష్మణ్



**సత్తుపల్లి జూన్ 18 (వుదయం ప్రతినిధి)**

వేంసూరు డిప్యూటీ తాసిల్దార్ గా జి లక్ష్మణ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు . ఇంతకు ముందు వేంసూర్ ఆర్ ఐ గా, నెలకొండపల్లి ఎమ్మెల్యేస్ పాయింట్ సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి, లింగపాలెం, సర్పంచ్ యర్ర రమేష్ డిటి లక్ష్మన్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు.

## విద్యాభివృద్ధి, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**కేజీబీవీలో ఆన్ అకాడమీ తరగతులు ప్రారంభం..**

**విద్యార్థులకు గణితం బోధించిన కలెక్టర్**

**మరిగడి అంగన్వాడీ, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల ఆకస్మిక తనిఖీ**



**జనగామ, జూన్ 18 (వుదయం ప్రతినిధి):**

విద్యార్థుల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారానే పేదరికాన్ని జయించవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం జనగామ మండల పరిధిలోని చౌడారం కేజీబీవీ పాఠశాల, మరిగడి అంగన్వాడీ కేంద్రం, మరియు మరిగడి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలను కలెక్టర్ విస్తృతంగా సందర్శించి, క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు.కేజీబీవీలో 'ఆన్ అకాడమీ' ప్రారంభం.. స్వయంగా పాఠాలు చెప్పిన కలెక్టర్, చౌడారం కేజీబీవీ పాఠశాలలో 8, 9, 10 తరగతుల విద్యార్థుల కోసం మూడు సంవత్సరాల ప్రణాళికతో రూపొందించిన 'ఆన్ అకాడమీ' ప్రత్యేక డిజిటల్ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనే స్వయంగా తరగతి గదిలో చాక్ పీస్ పట్టి విద్యార్థులకు గణితం బోధించారు. గణితంపై భయం వీడి, ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు సైన్స్, సోషల్ సబ్జెక్టులతో పాటు గణితానికి ఎక్కువ సమయం కేటాయించాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు పాఠశాలలో బాస్కెట్ బాల్ కోర్టును ఏర్పాటు చేయాలని పీఈటీని ఆదేశించారు. అలాగే, వారం రోజుల్లో కేజీబీవీ పరిసరాల్లోని పిచ్చిమొక్కలను తొలగించి, పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శిని హెచ్చరించారు.మరిగడి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. చిన్నారుల ఎత్తు, బరువుల నమోదును స్వయంగా పరిశీలించారు. పిల్లల ఎదుగుదల లోపాలు, తక్కువ బరువు ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందించే పోషకాహార సేవలు సక్రమంగా అందేలా చూడాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి, మరిగడి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న నాణ్యమైన వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, విద్యార్థుల నమోదు (ఎన్రోల్మెంట్) పెంచేందుకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉమ్మడిగా కృషి చేయాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం కట్టెల పొయ్యిపై వండటం గమనించిన కలెక్టర్, పాడైన స్టవ్‌ను వెంటనే మరమ్మతు చేయించి శుక్రవారం నుండి స్టవ్‌పైనే వంట చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈ తనిఖీ కార్యక్రమాల్లో జీసీడీఓ గౌసియా బేగం, సంబంధిత శాఖల అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చిట్యాల జూన్ 18(వుదయం ప్రతినిధి)**

చిట్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు గురువారం జిల్లా కలెక్టర్ మండలంలో పర్యటించారు దానిలో భాగంగా చల్లగరిక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భనలో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను, మధ్యాహ్న భోజన శాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వేసవి సెలవులు ఎలా గడిపారని అడిగి తెలుసుకున్నారు పాఠశాలలు పునఃప్రారంభమైనందున విద్యార్థులంతా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.పాఠశాలలో మౌలిక వసతులు, సౌకర్యాలు అద్భుతంగా ఉన్నప్పటికీ, విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో హాజరు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి జ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులంతా బాగా చదువుకుని, ఉన్నత విద్యావంతులుగా మారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని విద్యార్థులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందించేందుకు లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. లైబ్రరీ కార్డు నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యారులతో కలిసి భోజనం చేసి, వంటలు బావున్నాయని వంటవాళ్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, తహసీల్దార్ వసంత రావు, ఎంపిడిఓ జయశ్రీ, ఎంఈఓ రఘుపతి, సర్పంచ్ జంపయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్‌పర్తి జూన్18 (వుదయం ప్రతినిధి):**

మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ భీమారం పాఠశాలలో నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని మరియు ఎంపీపీఎస్, ప్రీ-ప్రైమరీ విభాగాలను వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు, ఫిజియోథెరపీతో పాటు అవసరమైన సహాయక ఉపకరణాలు అందించేందుకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో భవిత కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయామిని అన్నారు. దివ్యాంగులు ఏ విషయంలోనూ తక్కువ కాదని, వారికి తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ చాటగలరని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ దివ్యాంగులను ప్రేమతో ఆదరిస్తూ వారి సంక్షేమానికి సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎంపీపీఎస్ భీమారంలో ప్రీ-ప్రైమరీ విభాగాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్య బలోపేతానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా హసన్‌పర్తి మండలంలోని 11 పాఠశాలలకు ప్రీ-ప్రైమరీ విభాగాలు మంజూరయ్యాయని తెలిపారు. 3 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులను నమోదు చేసి ప్రీ-ప్రైమరీ విద్య అందించడం ద్వారా పునాది స్థాయిలోనే నాణ్యమైన విద్యకు బాటలు పడతాయని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రవేశం పొందిన చిన్నారులకు అక్షరా భ్యాసం చేయించారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్ మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఫౌండేషన్ స్థాయిలోనే విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ శ్రీమతి సుమాదేవి, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ బి. మహేష్, భవిత కేంద్ర సిబ్బంది, దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీనియారిటీ ప్రాతిపదికన మహిళా ఆరోగ్య కార్యకర్తలకు ఆరోగ్య ఉపకేంద్రాల కేటాయింపు

**54 మంది మహిళా ఆరోగ్య కార్యకర్తలకు పారదర్శకంగా స్థానాల ఎంపిక**

**జూన్ 28న జరిగే పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 18 (వుదయం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు చేపట్టిన సాధారణ బదిలీల ప్రక్రియలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేటాయించబడిన 54 మంది మహిళా ఆరోగ్య కార్యకర్తలకు వారి సేవా కాలం ఆధారంగా పారదర్శకంగా స్థానాల ఎంపిక నిర్వహించి ఆయా ఆరోగ్య ఉపకేంద్రాలను కేటాయించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడంలో మహిళా ఆరోగ్య కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉండి తల్లీ–శిశు సంక్షేమ సేవలు, గర్భిణీల నమోదు, గర్భధారణ సమయంలో నిరంతర వైద్య పరీక్షలు, అధిక ప్రమాద గర్భిణీల గుర్తింపు, సాధారణ ప్రసవాల ప్రోత్సాహం, ప్రసవానంతర సేవలు, నవజాత శిశువుల సంరక్షణ, సంపూర్ణ టీకాల కార్యక్రమం, కుటుంబ నియంత్రణ సేవలు, కౌమార బాలికల ఆరోగ్య సంరక్షణ, రక్తహీనత నివారణ, సికిల్ సెల్ రక్తహీనత పరీక్షలు, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.స్థానాల ఎంపిక ద్వారా ఆరోగ్య ఉపకేంద్రాలకు కేటాయించబడిన సిబ్బంది తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.పట్టణ ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశంపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కుటుంబ సంక్షేమ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల నివారణ, డెంగ్యూ, మలేరియా నియంత్రణ చర్యలు, ప్రతి శుక్రవారం చేపట్టే పరిశుభ్రత కార్యక్రమాలు, దోమల లార్వా నిర్మూలన చర్యలు, పరిసరాల పరిశుభ్రత, సురక్షిత తాగునీటి వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని డాక్టర్ తుకారాం రాథోడ్ సూచించారు.ప్రతి మహిళా ఆరోగ్య కార్యకర్త తన పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి గర్భిణీలు, బాలింతలు, ఐదేళ్లలోపు చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అవసరమైన ఆరోగ్య సేవలు అందించడంతో పాటు పోషకాహారం, యోగా, వ్యాయామం, వ్యక్తిగత పరిశుభ్రత, జీవనశైలి సంబంధిత వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలియో చుక్కల కార్యక్రమాన్ని సంపూర్ణంగా నిర్వహించాలి జూన్ 28న నిర్వహించనున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి పిలుపునిచ్చారు. జిల్లాలోని ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఒక్క చిన్నారి కూడా మిగలకుండా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. పోలియో చుక్కల ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్, శ్రీధర్, కళ్యాణి, మోహన్, శ్రీనివాస్, జానకి, ఉమాదేవి, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందించాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ, వుదయం:**

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.గురువారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన అనంతరం ఆయన హెచ్‌వోడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి వైద్యుడు విధులకు సమయానికి హాజరుకావాలని, ప్రతిరోజూఉదయం 10గంటలలోపు వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలను నివేదిక రూపంలో తనకు పంపించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా హాజరు పట్టికను పరిశీలించిన కలెక్టర్, వివిధ విభాగాల హెచ్‌వోడీలను ఆయా విభాగాల్లో చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవలు, ప్రత్యేక కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్



**ములుగు, జూన్ 18 (వుదయం ప్రతినిధి):**

ఎన్నికల జాబితా ప్రత్యేక సవరణ (SIR) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంకావాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. గురువారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవల్ ఆఫీసర్లు (BLOలు), బూత్ లెవల్ ఏజెంట్లు (BLAలు) కీలకమని స్పష్టం చేశారు. శిక్షణ తరగతుల వివరాలు:రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు, ఈ నెల 19 నుంచి 22 వరకు నియోజకవర్గంలోని వివిధ మండలాల పరిధిలో BLOలు, BLAలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 19: ములుగు, మల్లంపల్లి, వెంకటాపూర్ మండలాల వారికి కలెక్టరేట్‌లో; గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల వారికి పి.ఎస్.ఆర్ గార్డెన్‌లో.జూన్ 20: ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల వారికి ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో. జూన్ 22: కొత్తగూడ, గంగారం మండలాల వారికి కొత్తగూడ రైతు వేదికలోఓటరు నమోదు, చిరునామా మార్పులు, డూప్లికేట్ ఓట్ల గుర్తింపుపై అధికారులకు పూర్తి అవగాహన కల్పించాలి.నియోజకవర్గంలోని 303 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి BLOలు, సూపర్‌వైజర్ల వివరాలను నోటీస్ బోర్డులు, సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలి.ఓటరు జాబితాలో ఎటువంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్. మహేందర్, ఈ.ఆర్.ఓ కృష్ణవేణి, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## నేడు బిఎల్ఓలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన.. తాహసిల్దార్ నంగునూరి రమేష్



**ఖానాపురం, జూన్ 18 (వుదయం ప్రతినిధి):**

నేడు మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో బిఎల్ఓలకు రాజకీయ పార్టీలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నట్లు తహసిల్దార్ నంగునూరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 :30 గంటలకు మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రోగ్రామ్ మీద అవగాహన కల్పిస్తున్నట్లు తహసిల్దార్ తెలుపుతూ ఇట్టి కార్యక్రమానికి రాజకీయ పార్టీలు బిఎల్వోలు తప్పనిసరిగా సకాలంలో హాజరు కాగలరని తహసిల్దార్ తెలిపారు.

## నరెడ్ల సూరయ్య ను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**పర్వతగిరి, జూన్ 18 (వుదయం ప్రతినిధి ):**

పర్వతగిరి మండల కేంద్రం లో గురువారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరయ్య ఇటీవల ట్రాక్టర్ యాక్సిడెంట్ లో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,పర్వతగిరి సర్పంచ్ శంకర్,జమాల్ పూర్ సర్పంచ్ కనకయ్య యాదవ్, మండల నాయకులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మాఫియాకు హెచ్చరిక భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



**భద్రాచలం, 18 జూన్ 2026, వుదయం ప్రతినిధి**

భద్రాచలం డివిజన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా, అనధికారిక ఇసుక నిల్వలు, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక వ్యాపారం నిర్వహించే వారిపై ఇకపై ఉపేక్ష ఉండదని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట హెచ్చరించారు. ప్రభుత్వం అనుమతించిన సొసైటీ సభ్యులు నిర్వహిస్తున్న అధికారిక ఇసుక ర్యాంపుల నుంచే ఇసుక సరఫరా జరగాలని, అక్రమ మార్గాల్లో ఇసుక తరలింపు లేదా నిల్వలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గురువారం ఉదయం సారపాక మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు గోదావరి నదీ తీర ప్రాంతాల్లో నిల్వ ఉంచిన ఇసుక గుట్టలను సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారిక ఇసుక ర్యాంపుల నుంచి కాకుండా కొన్ని ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోందన్న సమాచారం అందడంతోనే ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.గోదావరి నది ప్రజల ఆస్తి అని, ప్రకృతి సంపదను దోపిడీ చేయడానికి ఎవరికీ హక్కు లేదని ఆయన అన్నారు. కొందరు వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేకుండానే నది తీర ప్రాంతాల్లో ఇసుక నిల్వలు ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అలాంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన విధానాల ప్రకారం మాత్రమే ఇసుక తవ్వకం, రవాణా, విక్రయాలు జరగాలని, అధికారిక రికార్డులు లేకుండా ఒక్క ట్రాక్టర్ ఇసుక కూడా తరలించకూడదని స్పష్టం చేశారు. ఇసుక రవాణా సమయంలో సంబంధిత పత్రాలు, అనుమతులు, బిల్లులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి ఇసుక తరలించే వాహనాలను వెంటనే సీజ్ చేయడంతో పాటు డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి, జూన్ 19 (వుదయం కరస్పాండెంట్):**

సమాజాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వా



ములు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా గురువారం కలెక్టర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత మాదకద్రవ్యాల వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును సురక్షితంగా నిర్మించుకోవాలని సూచించారు.జిల్లాలో నషా ముక్త్ భారత్ సప్తాహ్ కార్యక్రమాలను ఈ నెల 17 నుంచి 26 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 14446 నేషనల్ డీ-అడిక్షన్ హెల్ప్‌లైన్ సేవలను అందుబాటులో ఉంచిందని, అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి కాలిందిని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రమోద్ కుమార్, సూపరింటెండెంట్ రాజయ్య, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత, డీహెచ్ఈడబ్ల్యూతో పాటు డీఎంసీ అరుణ, బ్లాక్ కోఆర్డినేటర్ హసీబ్, డీ-అడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్యామల, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

### ప్రమాదంలో గాయపడిన సాయిబాబాకు ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే



**మంథని, జూన్ 19 (వుదయం ప్రతినిధి):**

రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు కెక్కర్ల సాయిబాబా ఇటీవల తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనకు ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించగా ప్రస్తుతం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధుకర్ గురువారం బేగంపేటలోని సాయిబాబా నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గీత కార్మికులు ఎంతో కష్టపడి జీవనం సాగిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలి...

### బీఎల్ఓ లు విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి...

**మల్లాపూర్ జూన్ 18 (వుదయం విలేకరి)**



ఎస్ఐఆర్ ప్రక్రియ బీఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించిన బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓలు) శిక్షణ కార్యక్రమంలో గురువారం నిర్వహించగా ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో బీఎల్ఓ ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిష్పాక్షికంగా నిర్వహించాలని సూచించారు ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని ఓటరు జాబితాల నాణ్యతను మెరుగుపరచడంలో బీఎల్ఓ లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు విధుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి తహసీల్దార్ ఎంపిడివో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల గోదామును పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ జూన్ 18 (వుదయం ప్రతినిధి):**



నగునూరు గ్రామంలోని ఎరువుల గోదామును అదనపు కలెక్టర్ శ్రీ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. జిల్లాలో ఏయే ఎరువులు ఏ డీలర్లకు పంపిణీ చేశారనే వివరాలను తెలుసుకున్నారు. జిల్లాలోని విత్తన కేంద్రాలు, ఎరువుల విక్రయ కేంద్రాలు మరియు ఇప్పటివరకు జరిగిన అమ్మకాల వివరాలను సమగ్రంగా పరిశీలించారు.అలాగే వరి, మొక్కజొన్న మరియు పత్తి విత్తన నిల్వలను గోదాములలో పరిశీలించారు. అనంతరం నగునూరు గ్రామంలోని అగ్రో రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిన వరి విత్తనాలైన బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-1508 మరియు కేఎన్ఎం-1638 వంటి వంగడాలను పరిశీలించారు.వాటి విత్తన నిల్వ వివరాలను, టీఎస్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా సరఫరా చేసిన పెసర మరియు ఇతర విత్తనాల వివరాలను, అలాగే జీలుగజనుము విత్తనాల నాణ్యతను కూడా పరిశీలించారు.తదుపరి అక్కడ ఉన్న రైతులకు పాయింట్ ఆఫ్ సేల్ యంత్రం ద్వారా జరిగే అమ్మకాల విధానాన్ని వివరించారు. రైతుల ఆధార్ నమోదు చేసి ఈ-పాస్ యంత్రం ద్వారా అవసరమైన కాంప్లెక్స్ ఎరువులను విక్రయించే ప్రక్రియను వారి సమక్షంలో పరిశీలించారు.అలాగే గత వానాకాలంలో జిల్లాకు సరఫరా అయిన ఎరువుల వివరాలు మరియు ఈ సంవత్సరం అక్టోబర్ మాసం వరకు ప్రతిపాదిత ఎరువుల సరఫరా వివరాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న బఫర్ స్టాక్స్, సెంట్రల్ రిజర్వ్ పూల్ కింద రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న నిల్వలు, అలాగే కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఎరువుల నిల్వలను నిశితంగా పరిశీలించి మార్క్‌ఫెడ్ డీఎం మరియు వ్యవసాయఅధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సంచాలకులు కే. రణధీర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సత్యం, మరియు ఇతర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లకు శిక్షణ తరగతులు

### తప్పిదాలకు తావులేకుండా చిత్తశుద్ధితో నిర్వహించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్, జూన్ 18:**



పారదర్శక ఓటరు జాబితా కోసం ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్న ఎస్.ఐ.ఆర్ సర్వేను పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో గురువారం నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఎస్.ఐ.ఆర్ సర్వే నిర్వహణ తీరుతెన్నులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్ సర్వే ఎలా చేయాలి, ఏయే అంశాలను పరిశీలించాలి, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, పాటించాల్సిన పద్ధతులపై మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి కీలక అంశాలను వివరిస్తూ బీ.ఎల్.ఓలకు దిశానిర్దేశం చేశారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25 నుండి జూలై 24 వరకు బీఎల్ఓ లు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటరు మ్యాపింగ్ ను పూర్తి చేయాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నిర్వహణలో పాల్గొంటున్న బీ.ఎల్.ఓలకు సర్వే కాలంలో నెల రోజుల పాటు వారివారి శాఖలకు సంబంధించిన దైనందిన విధుల నుండి మినహాయింపు కల్పించారని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎస్.ఐ.ఆర్ పైనే పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరిస్తూ, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పకడ్బందీగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు ఇతర ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్ళారా, మృతి చెందారా, రెండు చోట్ల పేర్లు ఉన్నాయా అనే అంశాలను నిశితంగా గమనించాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ సర్వే వివరాల ఆధారంగానే ఓటరు జాబితాను రూపొందించనున్న దృష్ట్యా పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే జరపాలని హితవు పలికారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఏమాత్రం సంకోచించకుండా శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక్క ఓటరు కూడా తప్పిపోకుండా చూడాలని, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇతర వి.ఐ.పీల మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓ.టీ.పీని ఇతరులకు తెలుపకుడదని, ఇలా చేయడం నేరంగా పరిగణించబడుతుందని జాగ్రత్తలు సూచించారు. ప్రతి ఓటరుకు రెండు చొప్పున ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని, వాటిని ఓటరు సరైన విధంగా పూరించారా అన్నది పరిశీలించాలని అన్నారు. పూరించిన ఒక ఫారంను తీసుకుని, మరో ఫారంను ఓటరుకు ఎక్ నాలెడ్జ్ రూపంలో అందించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రీ-మ్యాపింగ్ చేసుకున్న ఓటర్లకు సంబంధించి కూడా ఏవైనా మార్పులు చేయాల్సి ఉంటే, వాటిని సరి చేయవచ్చని తెలిపారు. ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కలిగి ఉండేలా చూడాలన్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తవుతున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించబడుతుందని, ఈ మేరకు కొత్త ఓటర్లు ఉంటే ఫారం-6 తో పాటు ధృవీకరణ పత్రం తీసుకోవాలని తెలిపారు. ఉపాధి నిమిత్తం విదేశాలలో ఉంటున్న వారి ఎన్యుమరేషన్ ఫారంపై వారి కుటుంబ పెద్ద సంతకం తీసుకోవచ్చని సూచించారు. 01 జూలై 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని, తల్లిదండ్రుల పత్రాలు అవసరం లేదన్నారు. 01 జూలై 1987 నుంచి 02 డిసెంబర్ 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి, తాతయ్య లేదా నానమ్మ ఎవరిదైనా ఒకరి ధ్రువపత్రం సమర్పించాలని, 02 డిసెంబర్ 2004 తర్వాత జన్మించిన వారు స్వీయ ధృవీకరణతో పాటు తల్లిదండ్రులు ఇద్దరి ధ్రువ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, ముసాయిదా జాబితా అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, దరఖాస్తులను పరిష్కరించి, అక్టోబర్ 01న తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో బీ.ఎల్.ఓల కృషితో జిల్లాలోనే అత్యధికంగా ప్రీ-మ్యాపింగ్ 93.5 శాతం జరిగిందని, ప్రస్తుత చివరి దశలో ఇదేవిధమైన కృషిని కొనసాగిస్తూ వంద శాతం మ్యాపింగ్ జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. షెడ్యూల్ మేరకు నిర్ణీత గడువు లోపు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పక్కాగా పూర్తయ్యేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలకు సూచించారు. శిక్షణా తరగతులలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, ఏఈఆర్ఓలు, బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం...

### జిల్లా సుపరెండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్

### ఐఎంఏ జగిత్యాల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ 3కే రన్...




**జగిత్యాల జూన్ 18 (వుదయం ప్రతినిధి)**

మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును సమాజ శ్రేయస్సును తీవ్రంగా దెబ్బతీస్తున్న నేపథ్యంలో వాటి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న యాంటీ డ్రగ్స్ 3కే రన్ పోస్టర్‌ను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు మాదకద్రవ్యాల నిర్మూలన అనేది ఒక్క శాఖ లేదా సంస్థ బాధ్యత మాత్రమే కాదని సమాజంలోని అన్ని వర్గాల సమిష్టి కృషితోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందన్నారు మాదకద్రవ్యాల నిర్మూలన జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశమని ఈ దిశగా ఐఎంఏ జగిత్యాల చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో యాంటీ డ్రగ్స్ 3కే రన్‌లో పాల్గొని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. లైవ్ స్ట్రాంగ్ స్టే ఫ్రీ సే నో టూ డ్రగ్స్ అనే నినాదంతో నిర్వహించనున్న ఈ యాంటీ డ్రగ్స్ 3కే రన్ యువతలో ఆరోగ్యకర జీవనశైలిపై చైతన్యం కల్పించడంతో పాటు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన పెంపొందించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డాక్టర్ గుడూరి హేమంత్ కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ కుమార్ డాక్టర్ గడ్డం వేణుగోపాల్ రెడ్డి చింతా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీస్..మీ పోలీస్రాజీ మార్గమే రాజ మార్గం...

### కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ విజ్ఞప్తి

**నిర్మల్ జిల్లా 18 జూన్ 2026 (వుదయం ప్రతినిధి)**




చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన , తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఎస్పీ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూఈ నెల 20 న జరిగే.. రెండవ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు. ఈ సందర్భంగా జిల్లా లో నమోదైన డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ (DD) కేసులు , ఈ పెట్టి కేసులు, చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కోర్టులో గల కేసుల లో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి, జూన్ 18 (వుదయం ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహాల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం గర్గుల్ గ్రామంలో భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా పూరిగుడిసెల్లో నివసిస్తున్న లబ్ధిదారులు రావుల పెద్ద ఎల్లమ్మ, భిక్షపతి, దానబోయిన జ్యోతికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కలెక్టర్ శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తు న్న గృహసదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హు లైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహప్రవేశం చేసుకునేలా అధికారులు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, తమకు జిల్లాలో మొదటిసారిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

ఎన్నో సంవత్సరాలుగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న తమకు సొంత ఇంటి కల నెరవేరిందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి , జిల్లా పరిపాలనకు కృతజ్ఞతలు తెలిపా రు. ఈకార్యక్రమంలోతహశీల్దార్ హిమ బిందు, డిఎల్పీవో శ్రీనివాస్, సర్పంచ్ దివ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల/జూన్ 18(వుదయం ప్రతినిధి)**




జిల్లా వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండలంలోని అట వీ ప్రాంతంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అటవీ శాఖ అధి కారి రాహుల్ కిషన్ జాదవ్, డి.సి.పి. ఎ. భాస్కర్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, తహసిల్దార్ సదానందం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, అటవీ డివిజనల్ అధికారి సర్వేశ్వర్, సర్పంచ్ విజయలక్ష్మి లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావి తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషి చేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. 2026 వనమహోత్సవంలో జిల్లాకు కేటాయించిన 41 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నర్సరీలలోని మొక్కల వివరాలను, ప్లాంటేషన్ చేసే సైట్ల రిజిస్ట్రేషన్, సంబంధిత వివరాలను కేటాయించబడిన ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. మొక్కలు నాటిన తర్వాత జియో ట్యాగింగ్ పూర్తి చేసి, రోజువారీగా వివరాలను నవీకరించాలని తెలిపారు. రహదారులకు ఇరుప్రక్కల పెద్ద చెట్లు నాటాలని, నాటిన ప్రతి ఒక్క మొక్క ఎదిగేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల ఆవరణలో పూలు, పండ్ల మొక్కలు నాటాలని, జిల్లాలో గనులు దృష్ట్యా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడం ద్వారా ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మరియు కౌటాల మండలాల్లోని రైతు వేదికల వద్ద గురువారం రోజు సిర్పూర్ మండలానికి చెందిన 72 మంది మరియు కౌటాల మండలానికి చెందిన 68 మందికి కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను ఆడపిల్లల పెళ్లి కోసం మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రమోద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, డీసీఎంఎస్ చైర్మన్ కొమురం మంతయ్య, ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్ ఐ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ వేణు, సర్పంచులు నక్క శంకర్, వొడ్డేటి నానయ్య నాగమణి, రేచర్ల రజినీ మహేష్, ఛత్రు నాయక్,యోగి దాస్, రాందాస్, తాను భాయ్,ఉప సర్పంచ్లు దుర్గం ప్రశాంత్, శేఖర్, మోహన్, వార్డు సభ్యులు బనర్కర్ సాయి, గణేష్, మచ్చ గణేష్, నాయకులు కుంచాల విజయ్, దుర్గం మోతిరం, వాణు పటేల్, మధుకర్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే బొజ్జు

**జన్నారం, జూన్ 18(వుదయం విలేకరి)**

గ్రామాలలో అన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు.గురువారం పోనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపుట్టిగూడలో ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు.రూ.20 లక్షల నిధులతో ఈ రోడ్డు నిర్మాణ పనులు జరగనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. దీంతో గ్రామంలో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు గ్రామస్తులు డప్పు చప్పులతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి



**కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు లౌద్య రామచందర్ నాయక్..**

మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండలంతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని నిజాంపేట కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కాశీంపూర్ తాండ గ్రామ సర్పంచ్ లౌద్య రామచందర్ నాయక్ అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి చేసింది ఏమి లేదులే దోచుకోవడము దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారే కానీ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుల సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లను కట్టిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలు అభివృద్ధి చెందని లక్ష్యంతో మహిళలకు పెద్దపీటం వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తుందన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

**- ఈ నెల 20న రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్**
**- జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం**
**- కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్**

నాగర్ కర్నూల్, జూన్ 18 (వుదయం బ్యూరో)



చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 20న జరిగే రెండవ జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. జిల్లాలో నమోదైన డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ (డీడీ) కేసులు, ఈ పెట్టీ కేసులు, చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని, కోర్టులో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడపరాదు



**- వట్టిపల్లి ఎస్సై శ్రీహరి**

వట్టిపల్లి జూన్ 18 (వుదయం ప్రతినిధి)

వట్‌పల్లి మండల కేంద్రంలో పోలీసులు గురువారం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, హెల్మెట్ వినియోగం తదితర అంశాలను పరిశీలించారు.
మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు.
ఈ తనిఖీల్లో ఎస్సై శ్రీహరి, కానిస్టేబుళ్లు రవి, సురేష్, గోరకనాథ్ తదితరులు పాల్గొన్నారు.


## "వన మహోత్సవం" కార్యక్రమం జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త

మహబూబ్ నగర్ జిల్లా 18జూన్ (వుదయం బ్యూరో )



వన మహోత్సవం కార్యక్రమం భాగంగా ఈరోజు మయూరి ఈకో పార్కులో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్త, మరియు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి .ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ప్రత్యేక దినంగా జ్ఞాపకార్థంగా ప్రతి ఒక్కరు ఒక చెట్టును నాటాలి పర్యావరణ కాపాడటానికి తనవంతు కృషి చేయాలి వచ్చే భవిష్యత్తు తరాలకు కాలుష్యం లేని వాతావరణం మన రాష్ట్రాన్ని మన దేశాన్ని అందిచలి చెట్లను కాపాడడానికి సహకరించాలి ప్రజలకు సందేశం ఇచ్చారు.

## చెట్లను నాటుదాం జగత్తును కాపాడుదాం!



**తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**

తాండూర్ వుదయం ప్రతినిధి

నాటిన మొక్కలను సంరక్షించుకునేందుకు ప్రజలంతా సమష్టిగా కృషి కృషి చేయాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు శుక్రవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనవారోత్సవాన్ని తాండూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.వాతావరణ సమతుల్యతను కాపాడటానికి, పర్యావరణాన్ని సంరక్షించడానికి ప్రతి సంవత్సరం మొదటి వారంలో "వన మహోత్సవం" లేదా వన సంరక్షణ వారోత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. ప్రస్తుత సమాజంలో అడవుల నరికివేత పెరిగిపోతుండటం వల్ల, భావితరాల మనుగడ కోసం చెట్లను నాటడం, వాటిని కాపాడుకోవడం అత్యంత ఆవశ్యకమైన బాధ్యతగా మారిందని అన్నారు ఈ కార్యక్రమంలో తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరజ బాలిరెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు,

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి

**-- కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి**
**-- పాలిటెక్నిక్ విద్యార్థులకు కలెక్టర్ దిశా నిర్దేశం**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల జూన్ 18 (వుదయం కరస్పాండెంట్)



ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం గద్వాల మండలం గోనుపాడు గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని పలు విభాగాలను పరిశీలించి, తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు తీసుకున్న వివిధ కోర్సులు, వారి భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగారు. వివిధ ల్యాబ్ లను సందర్శించి విద్యార్థులకు అర్థమయ్యేలా శిక్షణ ఇవ్వాలని, అవసరమైన సెమినార్లు నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని అక్కడి అధ్యాపకులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాలలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్ కోర్సులు ఉండగా ఈ సంవత్సరం నూతనంగా సైబర్ ఫిజికల్ సిస్టం సెక్యూరిటీ కోర్స్ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పాలిసెట్ కౌన్సిలింగ్ సందర్భంగా ఇప్పటికే వివిధ కోర్సుల్లో చేరిన విద్యార్థులు కొత్త కోర్సులోకి మారేందుకు అవకాశం ఉందన్నారు. ఇటీవల పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులకు కూడా ఈ కళాశాలలో చేరేందుకు స్పాట్ అడ్మిషన్స్ ద్వారా అవకాశం ఉంటుందన్నారు. వడ్డేపల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి కోర్సులో 60 సీట్లు ఉంటాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడి కళాశాలలో చేరిన విద్యార్థులు గద్వాలలోని పలు వసతి గృహాల్లో ఉన్నందున వారు కళాశాలకు వెళ్లి వచ్చేందుకు ఇబ్బంది లేకుండా బస్సులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమీపంలోని గద్వాల మండలానికి చెందిన కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. కొత్త విద్యార్థుల అడ్మిషన్స్ గురించి అడిగి, నిబంధనల ప్రకారం విద్యార్థులను చేర్చుకోవాలన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు రోజులవుతున్న విద్యార్థులు పూర్తిస్థాయిలో విద్యాలయానికి రాకపోవడమేమిటిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకొని మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. మెనూ ప్రకారం భోజనం వండించాలని అక్కడి ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కస్తూర్బా విద్యాలయ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారి జ్యోతి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్, కస్తూర్బా విద్యాలయ ప్రత్యేక అధికారిని గోపీలత, తదితరులున్నారు.

## గణపసముద్రం భూసేకరణపై కలెక్టర్ సమీక్ష

వనపర్తి జూన్ 18 (వుదయం ప్రతినిధి)




గణపసముద్రం రిజర్వాయర్ భూ సేకరణకు సంబంధించి రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసమే జిల్లా స్థాయి చర్చల కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని, రైతుల విన్నపాలను ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గణపసముద్రం రిజర్వాయర్ భూ సేకరణ అంశంపై సంబంధిత గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రిజర్వాయర్ పరిధిలోని 164 ఎకరాల భూముల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు భూ సేకరణ అంశానికి సంబంధించి తమ అభిప్రాయాలను అధికారుల ముందు వెల్లడించారు. గణప సముద్రం రిజర్వాయర్ నిర్మాణంలో సేకరించనున్న 164 ఎకరాలకు సంబంధించి భూములు చాలా విలువైనవని, ఈ భూములు తమ గ్రామ రైతులకు ఎంతో ముఖ్యమని, విలువైన పంటలు పండుతాయని తమ గోడును ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఈ భూములపై పూర్తిస్థాయిలో స్టడీ చేసి పరిహారం విషయంలో రైతులకు న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. తామంతా కేవలం వ్యవసాయం పైనే ఆధారపడి జీవిస్తున్నామని, భూములు కోల్పోతే తమకు ఉపాధి కోల్పోయి రోడ్డున పడతామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పంటలు పండక వలసలు వెళ్లిన పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు కొంత నీటి సౌకర్యం ఏర్పడి పంటలు బాగా పండుతున్నాయని, ఈ సమయంలో భూసేకరణ పేరుతో తమకు అన్యాయం చేయవద్దని కోరారు. ప్రభుత్వం తమకు ఎకరానికి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా రూ.12.50 లక్షలు కాకుండా, పెద్ద మొత్తంలో నష్ట పరిహారం ఇవ్వాలని విన్నవించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గణపసముద్రం రిజర్వాయర్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోనున్న రైతుల అభిప్రాయ సేకరణ కోసమే ఈ జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో మార్కెట్ రేట్ల కు అనుగుణంగా ధరను నిర్ణయిస్తుందని తెలిపారు. రైతులు ఎవరూ కంగారు పడవద్దని, రైతులకు న్యాయం చేసేందుకే ప్రభుత్వం తరఫున తాము ఎప్పుడు ప్రయత్నిస్తామని తెలిపారు. సాటిల్ బండ్ విషయంలో సీఈ ల కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఎంత ఇవ్వవచ్చు అనేది త్వరలోనే నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే గ్రామానికి అధికారులు వచ్చి పరిహారం గురించి చెప్పడం జరుగుతుందని తెలియజేశారు. రైతుల విన్నపాన్ని ప్రభుత్వానికి నివేదించి న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తామని తెలియజేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నాయకులు సాయి చరణ్ రెడ్డి, సర్పంచి, నీటిపారుదల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్, డివిజనల్ ఇంజనీర్, ఇతర రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీల్లో ఎస్పీ సునీతారెడ్డి

వనపర్తి పెద్దమందడి జూన్ 18 (వుదయం ప్రతినిధి)




పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడు పోలీసు శాఖ తనకు అండగా ఉందనే నమ్మకంతో తిరిగి వెళ్లాలి. బాధితులకు న్యాయం చేయడం, ప్రజలకు భద్రత కల్పించడం, నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం ప్రతి పోలీసు అధికారికి ప్రధాన బాధ్యతని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., గారు అన్నారు వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దమందడి పోలీస్టేషన్ " వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి,ఐపీఎస్ గారు సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీస్టేషన్ చేరుకున్న ఎస్పీ గారికి పోలీసు అధికారులు పూల మొక్కలందజేసి స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజువారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ మాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ, మారుతున్న సమాజానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, సిబ్బంది ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రస్తుతం నేర్చుకుంటున్న పనితీరు మీ సేవా కాలమంతా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచిస్తూ, హెల్మెట్ ధరించని సిబ్బందిని విధుల్లోకి అనుమతించకూడదని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం పెద్ద మందడి ఎస్సై,జలంధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎస్పీ గారు పోలీస్ స్టేషన్లో అధికారుల సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును ప్రారంభించి పాఠశాల విద్యార్థులతో వాలీబాల్ ఆడారు ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు ,కొత్తకోట సీఐ,రాంబాబు , పెద్దమందడి ఎస్సై,జలంధర్ రెడ్డి , డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## గద్వాల లేబర్ దోపిడీ ఘోరం

**- రెచ్చిపోతున్న దళారుల ముఠా.. మీసేవ ఐడీలు దుర్వినియోగం!**
**- అర్హులైన కార్మికులకు మొండిచేయి.. అనర్హులకు కాసుల వర్షం!**
**- రూ. 2000 ఇస్తే చాలు.. లేబర్ ఆఫీసులో నకిలీ కార్డుల జాతర!**
**- బాధితుల రక్తం తాగుతున్న పైరవీకారులు.. నిమ్మకు నీరెత్తిన అధికారులు!**

గద్వాల జూన్ 18 (వుదయం బ్యూరో)

నిరుపేద అసంఘటిత రంగ కార్మికులకు కొండంత అండగా నిలవాల్సిన ప్రభుత్వ పథకం.. గద్వాల జిల్లాలో అక్రమార్కుల పాలిట 'కాసుల కురిపించే కల్పవృక్షం'లా మారింది. మీసేవ కేంద్రాల నిర్వాహకులు, దళారులు, కార్మిక శాఖ అధికారులు త్రికూట మైత్రిగా ఏర్పడి 'లేబర్ కార్డుల' పేరిట భారీ కుంభకోణానికి తెరలేపారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద కార్మికుడి కష్టాన్ని అడ్డం పెట్టుకుని రూ. కోట్లలో దందా సాగిస్తున్నారు. అడ్డగోలుగా నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టిస్తూ, అర్హులైన నిజమైన కార్మికుల నోట్లో మట్టికొట్టి, అనర్హులకు కార్డులు కట్టబెడుతున్నారు.ఉచిత కార్డుకు.. వేలల్లో గుంజుడు!ప్రభుత్వం నామమాత్రపు రుసుముతో అందించే లేబర్ కార్డు నమోదును దళారులు ఒక లాభసాటి వ్యాపారంగా మార్చేశారు. పల్లెల్లోని అమాయక కార్మికుల అజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని ఒక్కో అప్లికేషన్‌కు రూ. 1,000 నుండి రూ. 2,000 వరకు దండుకుంటున్నారు. "కార్డు ఉంటే చాలు.. ప్రమాద బీమా, డెత్ బెనిఫిట్స్, పెళ్లి కానుకలు వస్తాయి" అంటూ ఆశ చూపిస్తూ నట్టేట ముంచుతున్నారు. తాపీ మేస్త్రీలు కాదు.. కూలీలు కాదు.. అంతా 'ఫేక్'!నిబంధనల ప్రకారం.. ఈ కార్డు పొందడానికి తాపీ మేస్త్రీలు, పెయింటర్లు, వెల్డర్లు, ఎలక్ట్రీషియన్లు అయ్యి ఉండి, ఏడాదిలో కనీసం 90 రోజులు పని చేసి ఉండాలి.కానీ ఇక్కడ దళారుల మాయాజాలంతో ఏనాడూ గునపం పట్టని వారికి, మట్టి ఎత్తని వారికి సైతం రాత్రికి రాత్రే నకిలీ సర్టిఫికెట్లు పుట్టుకొస్తున్నాయి. డబ్బులు ఇస్తే చాలు, అర్హతలతో సంబంధం లేకుండా లేబర్ ఆఫీసు నుండి కార్డులు చేతికి వచ్చేస్తున్నాయి. పల్లెల్లో 'సందే' దందా.. మీసేవ ఐడీల గుట్టు రట్టు!ప్రభుత్వ నిబంధనలను బూడిదలో పోసిన పన్నీరు చేస్తూ, సెలవు దినాల్లోనూ ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఇటీవలే ఆదివారం రోజున గద్వాల సమీపంలోని నది అగ్రహారం గ్రామంలో మీసేవ ఐడీలను అనధికారికంగా వాడుతూ గుట్టుచప్పుడు కాకుండా లేబర్ కార్డుల దరఖాస్తులు చేయడం కలకలం రేపింది. ఇదే తరహాలో గట్టు, ధరూరు, కేటీ దొడ్డి మండలాల్లోని గ్రామాల్లో దళారుల ముఠాలు మీసేవ ఐడీలను ఇష్టారాజ్యంగా దుర్వినియోగం చేస్తూ పగలు, రాత్రి తేడా లేకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు కానిచ్చేస్తున్నాయి.లేబర్ ఆఫీసా..? దళారుల అడ్డాయా..?కార్మికుడు వస్తే కసరింపు.. బ్రోకర్ వస్తే రెడ్ కార్పెట్!ప్రమాదవశాత్తు కార్మికుడు చనిపోతే రావాల్సిన బీమా సొమ్ము కోసం బాధిత కుటుంబాలు కార్యాలయాల చుట్టూ తిరిగితే అధికారులు కనీసం అడ్రస్ ఇవ్వడం లేదు. పైగా "ఫలానా బ్రోకర్‌ను కలవండి.. పని త్వరగా అవుతుంది" అంటూ స్వయంగా అధికారులే దళారులకు బాధితులను అప్పగిస్తుండటం
ఇప్పటికైనా కళ్ళు తెరుస్తారా?కళ్లముందే ఇంత పెద్ద నెట్‌వర్క్ నడుస్తున్నా, నిఘా విభాగాలు, జిల్లా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, నిబంధనలు ఉల్లంఘించిన మీసేవ కేంద్రాల లైసెన్సులను రద్దు చేయాలని, నకిలీ సర్టిఫికెట్ల స్కామ్‌పై సమగ్ర విచారణ జరిపి దోషులను జైలుకు పంపాలని జిల్లా ప్రజలు, కార్మిక సంఘాలు తీవ్ర స్థాయిలో డిమాండ్ చేస్తున్నాయి.

## వెల్దండలో జిల్లా కలెక్టర్ పర్యటన



**- అభివృద్ధి పనులపై అధికారులకు కీలక ఆదేశాలు**

వెల్దండ జూన్ 18 (వు దయం)

ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్, వెల్దండ గ్రామాలలో జిల్లా కలెక్టర్ పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న గృహాలను సందర్శించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. ఇంటి నిర్మాణ పనుల స్థితిగతులు, ప్రభుత్వ సహాయం అందుతున్న తీరు, ఎదురవుతున్న సమస్యల గురించి ఆరా తీశారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణాలను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.......... రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ చేరవేయడం అధికారుల బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సూచించారు.ముఖ్యంగా గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేసి లబ్ధిదారులకు సకాలంలో గృహ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ సందర్భంగా వెల్దండ గ్రామానికి చెందిన ఉడుత సుమాతమ్మ భర్త ఉడుత జంగయ్య దివ్యాంగుడని, ఆయనకు సదరం ధ్రువీకరణ పత్రం మంజూ□

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు




మెదక్ జిల్లా వుదయం

నిజాంపేట మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏండ్ల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంట కాలయాపన చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీఎం క్యాంప్ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడంతో పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం దారుణమని అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాగరాజు, యూత్ అధ్యక్షులు రాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు రంజిత్ గౌడ్, మాజీ ఎంపిటిసి బాల్ రెడ్డి, వార్డ్ మెంబర్ నగేష్, లు ఉన్నారు.

## ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వ ఆర్థిక భరోసా...

**ఆడపిల్ల భారం కాదు.. దైవం ....**
**ఆడపిల్ల పెండ్లికి ఆర్థిక సాయం.**
**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన కానుక**
**తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి..**

తాండూర్ వుదయం (ప్రతినిధి)



తాండూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణ సమీపంలో ఉప తాసిల్దార్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యేబుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు శుక్రవారం తాండూరు మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తాండూరు మండల తాండూరు మున్సిపాలిటీ షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రత్యేకంగా ఈ పథకాలను అమలు చేస్తోంది:కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్: పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాలను ప్రవేశపెట్టింది. దీని ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు వివాహ సమయంలో ప్రభుత్వం నుండి నేరుగా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపడుచు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు తాండూరు మండల పట్టణ నాలుగు చెందిన 146 మంది లబ్ధిదారులకు రూపాయలు 1,64,19,024 విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీచేయడంజరిగిందన్నారుప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారుప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం.సంక్షేమ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం తెలిపారుజూన్ 25 నుంచి సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియ ప్రారంభం కానుందని, అర్హులైన ఓటర్లందరూ పాల్గొని సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కొత్తలాపూర్ సర్పంచ్ చంద్రకళ వెంకటరామిరెడ్డి, కోట బాస్ పల్లి సర్పంచ్ స్వరూప వెంకటరామిరెడ్డి, గౌతపు సర్పంచ్ సృజన, సులూరుపేట సర్పంచ్ పరశురాం, మల్కాపూర్ సర్పంచ్ పండరి, కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ వెంకటేష్,లు, వివిధ ఎంపీడీవో విశ్వ ప్రసాద్, రెవిన్యూ అధికారులు వెంకట్ రెడ్డి రామచంద్రయ్య,పాల్గొన్నారు.

## జహీరాబాద్ త్రివేణివనం- ఎకో పార్కును వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి

**- పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

సంగారెడ్డి వుదయం జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ శివారులో జాతీయ రహదారి పక్కన అటవీ శాఖ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న
త్రివేణివనం ఫారెస్ట్ ఎకో పార్కును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం హైద్రాబాద్ నుండి వర్చువల్‌గా ప్రారంభించారు.
ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పచ్చని వాతావరణం నెలకొల్పాలనే లక్ష్యంతో వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 11 ఎకో పార్కులను ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించడం సంతోషకరమన్నారు.జహీరాబాద్ ప్రాంతం నిమ్జ్ ద్వారా పారిశ్రామిక స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటోందని, భారీ పరిశ్రమలు రావడంతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కనే 208 ఎకరాల విస్తీర్ణంలో త్రివేణివనం అటవీ ఎకో పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కులో ఉన్న అన్ని సౌకర్యాలు త్రివేణి వనంలో కల్పించినునట్లు చెప్పారు.టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. మానవాళికి ప్రాణవాయువును అందించే చెట్లు, అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించే అలవాటు చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కనే ఉన్న త్రివేణివనం ఫారెస్ట్ ఎకో పార్కు ఎంతో ఆకర్షణీయంగా అభివృద్ధి చేయబడిందన్నారు. పార్కులో సైక్లింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అధిక సంఖ్యలో సందర్శించి పార్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు.జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్‌రావు మాట్లాడుతూ త్రివేణివనం జహీరాబాద్ ప్రజలకు గొప్ప వరమని అన్నారు. మనిషి జీవితంలో చెట్లతో విడదీయరాని అనుబంధం ఉందని, చెట్లు ఉంటేనే మానవ మనుగడ సుసంపన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని కోరారు.అనంతరం అతిథులు అటవీ శాఖ రూపొందించిన వనమహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పిమ్మట సఫారీ వాహనంలో ఎకో పార్కును సందర్శించి వివిధ సౌకర్యాలను పరిశీలించడంతో పాటు మొక్కలు నాటారు. అనంతరం జెండా ఊపి సైక్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మున్సిపల్ చైర్మన్ యూనిస్, ఉజ్వల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా అటవీ అధికారి ప్రసాద్ రెడ్డి, నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, అటవీ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రూపకల్పనలో భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- ఎస్ఐఆర్-2026 అవగాహన '2కె రన్' ప్రారంభం





హనుమకొండ, జూన్ 18 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన ఓటరు జాబితాను సమగ్రంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ ఊ జిల్లా ఎన్నికల అధికారి శ్రీమతి చాహత్ బాజ్‌పాయి పిలుపునిచ్చారు. భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)పై ఓటర్లలో అవగాహన కల్పించేందుకు గురువారం హనుమకొండలో '2కె రన్' నిర్వహించారు. అదాలత్ సర్కిల్‌లోని డీఈఓ కార్యాలయం వద్ద డీసీపీ ధార కవితతో కలిసి కలెక్టర్ ఈ ర్యాలీని ప్రారంభించారు. ?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరును పరిశీలించుకోవాలని, మార్పులు-చేర్పులు ఉంటే సవరించుకోవాలని సూచించారు.

?ఎన్నికల సవరణల షెడ్యూల్ వివరాలు:

జూన్ 25 - జూలై 24: బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వచ్చి డిక్లరేషన్, ఎన్‌మరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారు.

జూలై 31: ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ.

2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే ప్రతి ఒక్కరూ ఫారం-6 ద్వారా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చును.

మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను తొలగించి జాబితాను పరిశుద్ధీకరించడం.

సమాచారం, ఫిర్యాదుల కోసం జీడబ్ల్యూఎంసీ, తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశారు. 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు వివరాలు పొందవచ్చును.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, ఆర్డీఓ వెంకటేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుప్తనిధుల కోసమేనా ఆలయంలో నిర్మాణ పనులు.?

- ముఖ్యమంత్రే పైసలు లేవంటుంటే రూ.198కోట్లు ఎట్లా తెస్తవో జవాబు చెప్పాలే
- కలెక్టర్ ఖాతాలో వంద కోట్లు జమ చేస్తేనే ఆలయ పనులు చేస్తరని నమ్ముతం
- వంద కోట్లు దోచుకునే కుట్రలను ప్రజలు పురోహితులు వ్యతిరేకించాలే
- ఆలయాలపై దోచుకునే నీచ సంస్కృతిని ఎమ్మెల్యే కుటుంబం మానుకోవాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





జయశంకర్ భూపాలపల్లి జూన్ 18(వుదయం జిల్లా ప్రతినిధి)ముఖ్యమంత్రే పైసలు లేవంటుంటే రూ.198కోట్లు ఎట్లా తెస్తవో మంథని ఎమ్మెల్యే జవాబు చెప్పాలే అని ఒకప్పుడు కాళేశ్వరం లో జరిగిన తవ్వకాల్లో పురాతణ త్రిశూలాలు, లింగం గుప్తనిధులు బయటపడ్డట్లు చెప్తున్నారని, వాటి కోసమేనా తొందర తొందర పనులు చేస్తున్నారా అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు గురువారం మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ పరిసరాలను పరిశీలించి చిరు వ్యాపారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే కాళేశ్వరాన్ని ఏటిఎంగా మార్చుకున్నారని తాము చెప్పామని, దానిని బలపర్చే విధంగా అభివృద్ధి పేరుతో ఎమ్మెల్యే కుటుంబం వంద కోట్లు జేబులో వేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు.ఎమ్మెల్యే ఇక్కడ జన్మించకపోవడం, ఇక్కడ ఆయనకు సంబంధించిన వాళ్లు ఎవరూ లేకపోవడం, ఈ ప్రాంత స్థితిగతులు తెలియకపోవడంతోనే కాళేశ్వర ఆలయాన్ని ధ్వంసం చేస్తూ వంద కోట్లను దోచుకునే ప్రయత్నం కళ్ల ముందే కన్పిస్తుందని, ఈ కుట్రలను వ్యతిరేకించే బాధ్యత నియోజకవర్గ ప్రజలు, మహదేవ్‌పూర్ మండల ప్రజలతో పాటు ఆలయాన్ని నమ్ముకుని బ్రతికే బ్రాహ్మణులపై ఉందని, అలాగే ఇక్కడ జరిగే ఈ వ్యవహారాన్ని రాష్ట్రంలోని బ్రాహ్మణ పురోహితులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఏడాది గోదావరినది పుష్కరాలు ఉన్నాయని, తెలంగాణ ప్రసిద్ధి గాంచిన ఆలయాల్లో మూడు నాలుగు ఆలయాల్లో మాత్రమే పుష్కరాలు జరుగుతాయని, అందులో కాలేశ్వర క్షేత్రం ఒక్కటని ఆయన తెలిపారు. ఈ పుష్కరాలకు దేశం, రాష్ట్రంలోని భక్తులు లక్షలు, కోట్లలో తరలివచ్చి పుష్కరస్నానం ఆచరించి స్వామివారిని దర్శించుకోవడం అలవాటు అని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పుష్కరాలకు ప్రాధాన్యత ఎక్కువగా అయిందని తెలిపారు. అయితే తమ జేబులు నింపుకోవడానికి అభివృద్ధి చేస్తామని చెప్పి పూర్తిగా కూలగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇక్కడ అనేక మంది మాజీ ఎమ్మెల్యేలు, మాజీ జెడ్పీ అధ్యక్షులు, అనుభవజ్ఞులు, మేధావులు, ఆలయాన్ని బాగు చేసిన వాళ్లు ఉన్నా కూడ ఎవరిని పిలువకుండా ఒక అధికారిని పంపించి తూతూ మంత్రంగా మీటింగ్ పెట్టి సుమారుగా రూ.198కోట్ల టెండర్ పిలిచారని, అంటే దాదాపు వంద కోట్ల మింగడానికే పునర్నిణ కార్యక్రమం చేపట్టిండ్లని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, మేము ఢిల్లీకి పోతే చెప్పులు ఎత్తుకుపోయే వాళ్లలాగా చూస్తున్నారని బహిరంగాగానే చెప్తున్నారని, ఈ క్రమంలో ఎలా పైసలు తీసుకువస్తారని ప్రశ్నించారు.ఎమ్మెల్యే స్వగ్రామమైన ధన్వాడ వద్ద రోడ్డు బాగా లేదని చెప్పి నెల రోజులు గడుస్తున్నా పైసలు లేక రోడ్డు బాగు చేయలేదని, పెద్దపల్లి కాటారం రోడ్డుకు రూ.300కోట్లు తీసుకువస్తే ఇప్పటి వరకు ఆ రోడ్డును పూర్తి చేయలేకపోయిన ఎమ్మెల్యే కాళేశ్వర ఆలయాన్ని ఎట్లా అభివృద్ధి చేస్తావో సమాజానికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు రైతు భీమాకు డబ్బులు చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని, ఆర్థిక సంక్షోభంలో ఉండి రూ. 198కోట్ల ఏడి నుంచి తెస్తవో ఎమ్మెల్యే జవాబు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా ప్రజల ప్రతినిధిగా ప్రజల పక్షాన అడుగుతున్నామని, జవాబు చెప్పాల్సిన బాధ్యత ఎమ్మెల్యే పై ఉందన్నారు. ఎమ్మెల్యే దక్షణ కాశీగా పేరుగాంచిన ఆలయాన్ని నిర్వీర్యం చేస్తున్నాడని, ఆలయాలను సైతం వదలకు దోచుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఆలయాన్ని కూలగొట్టె ముందు విధి విధానాలను చెప్పాలని, అంతకంటే ముందు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఖాతాలో వంద కోట్లు జమ చేసిన తర్వాతనే తాము నమ్ముతామన్నారు. ఇప్పటికే ప్రభుత్వంలో పైసలు లేవని కాంట్రాక్టర్‌లు సైతం నమ్ముతలేరన్నారు. ఆలయాన్ని కూలగొట్టిన తర్వాత పైసలు లేక ఆగిపోతే భక్తులు తీవ్రంగా ఇబ్బందులు పడుతరని ఆయన తెలిపారు. ఒకప్పుడు ఇక్కడ జరిగిన తవ్వకాల్లో పురాతణ త్రిశూలాలు, లింగం గుప్తనిధులు బయటపడ్డట్లు చెప్తున్నారని, వాటి కోసమేనా తొందర తొందర పనులు చేస్తున్నారా అని ప్రశ్నించారు. కలెక్టర్ అకౌంట్‌లో డబ్బులు వేయకుంటే కూల్చివేతలను అడ్డుకుంటామని, ఈ మట్టిలో పుట్టిన ప్రతి బిడ్డ ఆలయాలపై ఆధారపడి జీవించే బ్రాహ్మణ పురోహితులు అడ్డుకోవడానికి ముందుకు వస్తారని ఆయన స్పష్టం చేశారు. ఆలయాలపై దోచుకునే నీచమైన చరిత్రకు చరమగీతం పాడాలని, ఈ విషయంలో ప్రతి ఒక్కరు స్పందించాల్సిన అవసరం ఉందని, మంథని ఎమ్మెల్యే మోసం చేసి కాంట్రాక్టర్‌ల వద్ద కమీషన్‌లు తీసుకుని తప్పుకునే అవకాశం ఉందని, ఆలయాన్ని నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరు తస్మాస్ జాగ్రత్తగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేష్, అన్నారం సర్పంచ్ నీర్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, నాయకులు ఆన్కారి ప్రకాష్, లింగంపల్లి లక్ష్మణరావు, పవన్, సుంకే మధు, అలీమ్, సంద్ర రాజు, ఇమ్మిడిశెట్టి రాజేందర్,మహిళా నాయకురాలు కేదారి గీత, తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో యువత కీలక పాత్ర పోషించాలి

**సోషల్ మీడియాలో యువత,మార్క్ కనిపించాలి**

**పర్వతగిరి మండల బీ.ఆర్.ఎస్ సోషల్ మీడియా నాయకుడు చిన్నపెల్లి అజయ్**



పర్వతగిరి , జూన్ 18 ( వుదయం ప్రతినిధి ) :యువతే దేశానికి నిజమైన భవిష్యత్తురాజకీయాల్లో యువత భాగస్వామ్యం పెరిగితే కొత్త ఆలోచనలు, కొత్త మార్పులు వస్తాయని పర్వతగిరి మండల బీ.ఆర్.ఎస్ సోషల్ మీడియా నాయకుడు చిన్నపెల్లి అజయ్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకొని పరిష్కారానికి కృషి చేయాలని ,కుల, మత, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా ప్రజాసేవను లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.నిజాయితీ, నిబద్ధత, పారదర్శకతతో రాజకీయాల్లో ముందుకు సాగాలి అవినీతికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడే నాయకత్వాన్ని అందించాలన్నారు.గ్రామం నుంచి రాష్ట్రం వరకు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి పేదలు, రైతులు, యువత, మహిళల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలన్నారు.సోషల్ మీడియాను ప్రజా చైతన్యం కోసం బాధ్యతాయుతంగా వినియోగించాలి ,ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు.యువ నాయకత్వం బలపడితే దేశ రాజకీయాలకు కొత్త దిశ, కొత్త ఆశలు కలుగుతాయి.నేటి యువత రాజకీయాల్లో ముందుకు వస్తే... రేపటి భారతదేశం మరింత బలంగా, అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని చిన్నపెల్లి అజయ్ పేర్కొన్నారు.



## ఎల్దండ రాజు కుటుంబానికి అండగా నిలుస్తూ 50 కిలోల రైస్ ఆర్థిక సహాయం చేసిన

**వడ్లకొండ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ డెక్క సునీత - కుమారస్వామి**

పర్వతగిరి , జూన్ 18 ( వుదయం ప్రతినిధి ) :వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఎల్దండ రాజు సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషాద సమయంలో వడ్లకొండ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ డెక్క సునీత - కుమారస్వామి ఎల్దండ రాజును పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే, ఎల్దండ రాజు కుటుంబానికి అండగా నిలుస్తూ 50 కిలోల రైస్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అధైర్యపడవద్దని, భవిష్యత్తులో కూడా తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎల్దండ రాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పంట పొలాల వద్ద తెగిపోయిన విద్యుత్ వైర్ తగిలి పాడి గేద మృతి

**సుమారు లక్ష రూపాయల వరకు రైతుకు నష్టం. బాధిత రైతు ఆవేదన.**



ఖానాపురం, జూన్ 18 (వుదయం ప్రతినిధి):మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన చెడిపాక యాకయ్య అనే రైతుకు చెందిన పాడి గేద తెగిపోయిన విద్యుత్ వైర్లకు తగిలి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పాడి గేద అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు విలపిస్తూ తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతు మాట్లాడుతూ మేత కోసం ప్రతిరోజు పంట పొలాల వద్దకు పాడి గేదెలను తీసుకు వెళ్తున్న క్రమంలో ఊరు చివర పంట పొలాల వద్ద తెగిపోయిన విద్యుత్ వైర్లకు అనుకోకుండా పాడి గేద తగలడంతో వెంటనే పాడి గేద అక్కడికి అక్కడే మృతి మృతిచెందినట్లు బాధిత రైతు విలపిస్తూ తెలిపారు, మృతి చెందిన గేద సుమారుగా లక్ష రూపాయలకు పైచిలుక ఉంటుందని బాధిత రైతు తెలుపుతూ, ఇట్టి విషయాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు పశు వైద్యాధికారికి తెలపగా తక్షణమే విద్యుత్ శాఖ అధికారి నాగయ్య, పశు వైద్యాధికారి శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన గేదెను పరిశీలించి అనంతరం పశు వైద్య అధికారి మృతి చెందిన పాడి గేదెను పోస్టుమార్టం నిర్వహించి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తోనే మృతి చెందినట్లు పశు వైద్య అధికారి తెలిపినట్లు బాధిత రైతు తెలిపారు. బాధిత రైతును గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు గిరగాని నరసయ్య తదితరులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

## ఎస్.ఐ.ఆర్. పై బి ఎల్ వో లకు శిక్షణ కార్యక్రమం

**తహసీల్దార్ సత్యనారాయణ స్వామి**



మహాదేవపూర్ జూన్ 18(వుదయం ప్రతినిధి)నేడు ఎస్.ఐ.ఆర్. పై బి ఎల్ వో లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహాదేవపూర్ తహసిల్దార్ సత్యనారాయణ స్వామి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు నియోజకవర్గ పరిధిలోని మండలాల పోలింగ్ కేంద్రాల స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు అని దానిలో భాగంగా మహాదేవపూర్, పలిమెల మండలాల పరిధిలోని 45 మంది బి ఎల్ వో లకు,06 మంది బి ఎల్ ఓ సూపర్వైజర్లకు ఈ శిక్షణ తరగతులు జరగనున్నాయి అని తెలిపారు, మహాదేవపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం కానుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ డి ఓ హాజరు అవుతారని వెల్లడించారు,నైపుణ్యం కలిగిన మాస్టర్ ట్రైనర్లు శిక్షకులుగా వ్యవహరించనున్నారు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలు క్షేత్ర స్థాయిలో, ఓటర్ జాబితాల సవరణ ప్రక్రియలో అనుసరించాల్సిన నియమాలు, అధికారుల భాధ్యతలు తదితర కీలక అంశాలపై సమగ్రంగా శిక్షణ ఇవ్వనున్నారు అని అన్నారు, మహాదేవపూర్ మండలం 34 మంది బి.ఎల్. ఓ లకు , 04 బి. ఎల్. ఓ. సూపెర్వైసోర్లు, పలిమెల మండలం 11 మంది బి.ఎల్. ఓ లకు, 02 మంది సూపెర్వైసోర్లు, భారత ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం యొక్క లక్ష్యాలు,విధివిధానలు,ఓటర్ నమోదు చేసుకోవడం వల్ల కలిగే ప్రాముఖ్యతను ప్రజలోకి బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని దానిలో భాగంగానే ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్.సత్యనారాయణ స్వామి పేర్కొన్నారు, ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు,



## మండుతున్న ఎండలకు ఉపాధి కూలీలు పనుల వద్ద జాగ్రత్తలు పాటించాలి

**ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ.**

**సర్పంచ్ ఎలగందుల రాజు.**

ఖానాపురం జూన్ 18 (వుదయం ప్రతినిధి):మండలంలోని రాగంపేట గ్రామంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ శాలివాహన సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎలగందుల రాజు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ మండుతున్న ఎండలకు ఉపాధి కూలీలు పనుల వద్ద పలు జాగ్రత్తలు తీసుకోవాలని కూలీలకు తెలుపుతూ, కూలీలకు ఎండ నుంచి ఉపసమనం కలిగే విధంగా వడదెబ్బ తగలకుండా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పాలకవర్గంతో కలిసి సర్పంచ్ కూలీలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమ్యకుమారి వార్డు సభ్యులు జానయ్య, రాంబాబు, సుజాత, చంద్రకళ, శోభారాణి, ఆశా కార్యకర్త సంధ్య, కారోబార్ సందీప్ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య

**సిడిపిఓ రాధికా రెడ్డి**



మహాదేవపూర్ జూన్ 18(వుదయం ప్రతినిధి)ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందని మహాదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి అన్నారు గురువారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్టు పరిధిలోని మహాదేవపూర్ లోని 5వ 7వ అంగన్వాడీ సెంటర్ లతోపాటు అన్నారం గ్రామంలోని 1, 2, 3, అంగన్వాడీ సెంటర్లలో నిర్వహించే అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీడీపీఓ రాధికా రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు, నూతనంగా అంగన్వాడి సెంటర్లో అడ్మిషన్లు తీసుకున్న చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని చేయించారు అదే క్రమంలో అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ రాధికా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ ఒడి అంగన్వాడి బడి అనే కార్యక్రమాని అమలుపరిచిందని అన్నారు దానిలో భాగంగానే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందిస్తూనే పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని అన్నారు చిన్నారులకు పౌష్టికాహారం తోపాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు రెండున్నర సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లులకు అవగాహన కల్పించారు విద్యతో పాటు ఆటపాటలు సృజనాత్మక శాస్త్రీయ పరిజ్ఞానం ద్వారా సమగ్రాభివృద్ధి జరుగుతుందని పిల్లల శారీరక మానసిక దృఢత్వం కలిగి విద్యపై దృష్టి సారించేలా తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందని అన్నారు కార్యక్రమంలో ఈ వో, స్పందన, మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బానో, అన్నారం సర్పంచ్ నీర్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్, ఏఎన్ఎం హేమలత, అంగన్వాడీ టీచర్ లు సత్యవాణి, శ్రీలత, అంగన్వాడి టీచర్ లు ఆయాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు

## అంకూస్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



చిట్యాల జూన్ 18 (వుదయం ప్రతినిధి)

చిట్యాల మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అంకూస్ అనారోగ్యము కారణంగా మృతిచెందిన విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం వారి నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంకూస్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అంకూస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొంటూ,ఆయన జీవితాంతం పార్టీ బలోపేతానికి విశేష సేవలు అందించారని కొనియాడారు.పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో పనిచేసిన అంకూస్ సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, పులి తిరుపతిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## హార్మోన్లు సమతులంగా ఉండాలంటే..!



హార్మోన్ల అసమతుల్యత.. దీని కారణంగా వివిధ సమస్యలు తలెత్తుతాయి. అయితే హార్మోన్లను తిరిగి సమతులం చేసుకోవాలంటే.. ఆహారమే కాదు.. మనం అనుసరించే జీవనశైలి కూడా కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. అందులోనూ ముఖ్యంగా ఉదయాన్నే మనం చేసే కొన్ని పనులు.. హార్మోన్ల సమతుల్యతను ప్రేరేపిస్తాయని చెబుతున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం రండి.. దంతాలు, చిగుళ్ల ఆరోగ్యానికి ఉదయాన్నే ఆయిల్ పుల్లింగ్ చేయడం కొంతమందికి అలవాటు. అయితే ఇది హార్మోన్ల సమతుల్యతను పెంపొందించడంలోనూ సహకరిస్తుందంటున్నారు నిపుణులు. ఈ పద్ధతి వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటికి వెళ్లిపోయి జీవక్రియల పనితీరు, పొట్ట ఆరోగ్యం మెరుగుపడతాయట. ఫలితంగా హార్మోన్ల అసమతుల్యతను దూరం చేసుకోవచ్చంటున్నారు. అయితే ఇందుకోసం వాడాల్సిన నూనెల విషయంలో మాత్రం సంబంధిత వైద్య నిపుణుల సలహా తప్పనిసరి.

నిద్ర లేచీ లేవగానే చాలామంది చేసే పని.. మొబైల్ పట్టుకోవడం. దీనివల్ల శరీరంలో కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు పెరుగుతాయంటున్నారు నిపుణులు. ఇది ఒత్తిడిని కలిగించే హార్మోన్. ఉదయాన్నే ఒత్తిడి దరిచేరితే.. ఇక ఆ రోజంతా చిరాగ్గానే గడపాల్సి వస్తుంది. కాబట్టి.. అటు ప్రశాంతంగా రోజును ప్రారంభిస్తూనే, ఇటు హార్మోన్ల పనితీరుని పెంపొందించుకోవాలంటే లేలేత ఎండలో ఓ అరగంట గడపమంటున్నారు నిపుణులు. ఇది జీవ గడియారాన్ని ప్రేరేపించి.. భౌతిక, మానసిక, ప్రవర్తన పరంగా మార్పులు తీసుకొస్తుంది. తద్వారా చక్కటి జీవనశైలిని పాటించే అవకాశం ఉంటుంది.. నిద్ర సమయాల పైనా సానుకూల ప్రభావం పడుతుంది.

శరీరానికి డి–విటమిన్ కూడా అందుతుంది. ఇలా జీవక్రియలన్నీ సక్రమంగా జరిగితే హార్మోన్ల పనితీరు మెరుగుపడుతుంది. ఇక ఇదే ఎండలో చిన్నపాటి వ్యాయామాలు చేయడం, నడక.. వంటివి చేస్తే మరీ మంచిదని చెబుతున్నారు నిపుణులు. ఉదయం బ్రష్ చేసుకోగానే ఓ కప్పు కాఫీనో, టీనో తాగందే అడుగు ముందుకు పడదు చాలామందికి. అయితే ఆమ్ల స్వభావం ఎక్కువగా ఉన్న కాఫీని పరగడుపునే తీసుకోవడం వల్ల హార్మోన్లపై ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. దీనికి బదులుగా ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల.. గ్రెలిన్, లెప్టిన్.. వంటి ఆకలి హార్మోన్లపై సానుకూల ప్రభావం పడుతుంది. ఫలితంగా రోజంతటికీ కావాల్సిన శక్తి శరీరానికి అందుతుంది. అలాగే నిద్ర సమయాల పైనా సానుకూల ప్రభావం ఉంటుందంటున్నారు నిపుణులు. అడుగు తీసి బయటపెట్టామంటే చెప్పులు వేసుకోవాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తుంటారు చాలామంది. కానీ ఉదయాన్నే కాసేపు చెప్పుల్లేకుండా నడవడం వల్ల హార్మోన్ల పనితీరు మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు.

రోజంతా ఉత్సాహంగా ఉండడంలో ఉదయాన్నే చేసే వ్యాయామాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈ ప్రక్రియ హార్మోన్ల సమతుల్యతనూ ప్రేరేపిస్తుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బరువులెత్తడం, కార్డియో వ్యాయామాలు.. హార్మోన్ల స్థాయుల్ని క్రమబద్ధీకరిస్తాయంటున్నారు. అలాగే స్క్వాట్స్, పుషప్స్, పులప్స్, లాంజెస్, క్రంచెస్.. వంటి వర్కవుట్లను మధ్యమధ్యలో కాస్త విరామమిస్తూ సాధన చేయడం వల్ల.. ఇటు ఫిట్‌నెస్, అటు హార్మోన్ల పనితీరునీ మెరుగుపరచుకోవచ్చంటున్నారు. ఇక వీటన్నింటితో పాటు హార్మోన్ల సమతుల్యత కోసం డాక్టర్ సూచించిన మందులు, ఇతర సలహాలూ పాటించడం అలవాటుగా మార్చుకోవాలి. తద్వారా సత్వర ఫలితాన్ని పొందచ్చు.. వాటి మూలంగా ఎదురయ్యే అనారోగ్యాలనూ దూరం చేసుకోవచ్చు.

## తరచూ మితంగా మద్యం సేవిస్తే..

ఇటీవలి కాలంలో రోజూ ఒక గ్లాసు వైన్ తాగడం ఆరోగ్యానికి మంచిదని, దీర్ఘాయుష్షుకు దోహదపడుతుందని చాలామంది నమ్ముతున్నారు. అయితే తాజా శాస్త్రీయ విశ్లేషణలు ఈ అభిప్రాయాన్ని ప్రశ్నిస్తున్నాయి. మితంగా మద్యం సేవించడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయనే భావన పూర్తి వాస్తవాన్ని ప్రతిబింబించదని నిపుణులు చెబుతున్నారు. మద్యం తక్కువ మోతాదులో తీసుకున్నప్పటికీ అది శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపే అవకాశముందని వారు హెచ్చరిస్తున్నారు. దశాబ్దాలుగా మితంగా మద్యం సేవించే వారు ఎక్కువకాలం జీవిస్తారని కొన్ని పరిశోధనలు సూచించాయి. ముఖ్యంగా రోజుకు ఒక గ్లాసు వైన్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, జీవితకాలాన్ని పెంచుతుందని ప్రచారం జరిగింది.



అయితే ఈ పరిశోధనల్లో ఉన్న కొన్ని లోపాలు ఫలితాలను ప్రభావితం చేశాయని నిపుణులు చెబుతున్నారు. ప్రారంభ అధ్యయనాల్లో మద్యం సేవించే వారిని, సేవించని వారితో పోల్చారు. కానీ మద్యం తాగని వారి సమూహంలో ఆరోగ్య సమస్యల కారణంగా మద్యం మానేసిన వ్యక్తులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. దీంతో మద్యం సేవించే వారు తులనాత్మకంగా ఆరోగ్యవంతులుగా కనిపించారు. ఈ కారణంగా మితంగా మద్యం తాగడం వల్లే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతున్నాయనే అభిప్రాయం ఏర్పడిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ లోపాలను సరిదిద్దిన తర్వాత మితంగా మద్యం సేవించడం వల్ల లభిస్తుందని భావించిన ఆరోగ్య ప్రయోజనాలు చాలా వరకు తగ్గిపోతున్నాయని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. అంటే మద్యం సేవించడం వల్లే జీవితకాలం పెరుగుతుందనే వాదనకు బలమైన ఆధారాలు లేవని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు మద్యం శరీరంలోకి వెళ్లిన తర్వాత అది ఎసిటాల్డిహైడ్ అనే రసాయనంగా మారుతుంది. ఈ పదార్థం కణాలు, డీఎన్ఏకు హాని కలిగించే స్వభావం కలిగి ఉంటుంది. దీన్ని క్యాన్సర్‌కు దారితీసే కారకాలలో ఒకటిగా అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు గుర్తించాయి. అందువల్ల మద్యం తక్కువ మోతాదులో తీసుకున్నప్పటికీ శరీరానికి పూర్తిగా హానిరహితం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న శాస్త్రీయ ఆధారాల ప్రకారం మద్యం సేవించడం వల్ల ఆరోగ్యానికి ప్రత్యక్ష ప్రయోజనాలు ఉన్నాయని నిర్ధారించలేకపోయారు. మద్యం ఎక్కువగా తాగడం కంటే తక్కువగా తాగడం మంచిదే అయినప్పటికీ, అసలు తాగకపోవడం ఇంకా మంచిదని పరిశోధనలు సూచిస్తున్నాయి. అందువల్ల మద్యం సేవించే విషయంలో ప్రజలు సరైన సమాచారంతో నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందనే నమ్మకంతో కాకుండా, దాని వల్ల కలిగే ప్రమాదాలను తెలుసుకుని వ్యక్తిగత నిర్ణయం తీసుకోవడం అవసరమని వారు పేర్కొంటున్నారు.

## నీరు తక్కువగా తాగితే కిడ్నీపై ఒత్తిడి పడుతుందా?

శరీరానికి సరిపడా నీరు తాగడం ఆరోగ్యానికి చాలా అవసరం. ఎందుకంటే నీరు శరీరంలోని అన్ని అవయవాల పనితీరును సక్రమంగా నిర్వహించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా జీర్ణక్రియ మెరుగుపడటం, శరీర ఉష్ణోగ్రత నియంత్రణ, వ్యర్థ పదార్థాలను బయటకు పంపడం, మూత్ర పిండాల ఆరోగ్యాన్ని కాపాడడంలో నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. తగినంత నీరు తాగకపోతే మూత్రపిండాల పనితీరు ప్రభావితం అవుతుంది. అలాగే అనేక ఆరోగ్య సమస్యలు రావచ్చని నిపుణులు చెబుతున్నారు.ఆరోగ్య నిపుణులు తెలిపిన సమాచారం ప్రకారం.. నీరు తక్కువగా తాగితే మూత్రంలో బ్యాక్టీరియా పేరుకుపోయే అవకాశం ఉంటుంది. ఇది మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ (UTI) వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. మూత్ర మార్గం ద్వారా హానికరమైన బ్యాక్టీరియాను బయటకు పంపేందుకు నీరు చాలా అవసరం. నీరు తక్కువగా తాగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం కూడా పెరుగుతుంది. శరీరం డీహైడ్రేషన్‌కు గురైతే జీర్ణరసాల ఉత్పత్తి తగ్గుతుంది. దీని వల్ల గ్యాస్ట్రిటిస్, అల్సర్ వంటి సమస్యలు రావచ్చు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తలెత్తవచ్చు. అంతేకాకుండా చర్మ సమస్యలు కూడా రావచ్చు. తామర, సోరియాసిస్ వంటి సమస్యలతో పాటు చర్మం పొడిబారడం, దురద వంటి సమస్యలు కనిపిస్తాయి. నీటి కొరత మెదడు పనితీరుపై కూడా ప్రభావం చూపుతుంది. మెదడుకు రక్తప్రసరణ, ఆక్సిజన్ సరఫరా తగ్గడంతో తలనొప్పి రావచ్చు. అలాగే నోటిలో బ్యాక్టీరియా పెరిగి నోటి దుర్వాసన సమస్య కూడా ఎక్కువవుతుంది.



## రోజూ 10 నిమిషాలు ధ్యానం చేస్తే..

నేటి వేగవంతమైన జీవనశైలితో చాలా మంది ఒత్తిడి, ఆందోళన సమస్యలతో బాధపడుతున్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా ఎంతో ముఖ్యం. ఇందుకోసం ప్రతిరోజూ కొద్దిసేపు ధ్యానం చేయడం మంచి అలవాటని నిపుణులు సూచిస్తున్నారు. రోజుకు కేవలం 10 నిమిషాలు ధ్యానం చేసినా మానసిక ప్రశాంతతతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని చెబుతున్నారు.



ఉదయం ధ్యానం చేయడం వల్ల శరీరంలో ఒత్తిడికి కారణమయ్యే కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. దీంతో మనసు ప్రశాంతంగా ఉండి ఆందోళన, టెన్షన్ తగ్గుతాయి. ఏకాగ్రత పెరుగుతుంది. రోజూ ధ్యానం చేసే వారికి పనిపై దృష్టి ఎక్కువగా ఉంటుంది. పరధ్యానం తగ్గి ఏకాగ్రత, ఆలోచనా శక్తి మెరుగుపడుతుంది. నిర్ణయాలు కూడా త్వరగా తీసుకోగలుగుతారు. మనసు ప్రశాంతంగా ఉంటుంది. ధ్యానం మనసును స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. చిరాకు, కోపం తగ్గి మానసికంగా ప్రశాంతంగా ఉండటానికి ఉపయోగపడుతుంది. శక్తి పెరుగుతుంది. ఉదయం ధ్యానం చేయడం వల్ల శరీరంలో ఆక్సిజన్ ప్రవాహం మెరుగుపడుతుంది. దీంతో రోజంతా ఉత్సాహంగా, శక్తివంతంగా ఉండగలుగుతారు. రోగనిరోధక శక్తి బలపడుతుంది. ధ్యానం వల్ల శరీరం త్వరగా కోలుకునే సామర్థ్యం పెరుగుతుంది. క్రమం తప్పకుండా ధ్యానం చేసే వారికి అనారోగ్యాలు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రక్తపోటు నియంత్రణ. ధ్యానం రక్త ప్రసరణను మెరుగుపరచి గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది. దీంతో అధిక రక్తపోటు సమస్యను నియంత్రించడంలో సహాయపడుతుంది.

నిద్ర బాగా పడుతుంది. నిద్రలేమి సమస్య ఉన్నవారికి ధ్యానం చాలా ఉపయోగకరం. ఇది మనసును ప్రశాంతంగా ఉంచి మంచి నిద్రకు సహాయపడుతుంది.

## అటుకులతో అట్లు

పొద్దున్నే కాస్తంత అల్పాహారం కడుపులో పడితేనే హుషారు వస్తుంది, పనులు చక్కబెట్టుకోగలుగుతాం. కానీ ఒక్కోసారి ఇడ్లీలు లేదా దోశలకు పిండి సిద్ధంగా ఉండదు. అలాంటప్పుడు అటుకులతో అట్లు వేశారంటే సూపర్ టేస్టీగా ఉంటాయి.



కావలసినవి: అటుకులు – ఒకటిన్నర కప్పులు, ఉప్పు – రుచికి తగినంత, ఉప్మారవ్వ – కప్పు, పెరుగు – అర కప్పు, వంట సోడా – కొద్దిగా, నూనె – 3 స్పూన్లు, నిమ్మరసం – అర స్పూన్, ఉల్లి తరుగు – గుప్పెడు, సన్నగా తరిగిన అల్లం, పచ్చిమిర్చి – రెండు స్పూన్లు

తయారీ: అటుకులను కడిగి.. నీళ్లు వంపేయాలి. అందులో ఉప్మారవ్వ, పెరుగు, కొన్ని నీళ్లు జతచేసి బాగా కలపాలి. ఈ మిశ్రమం ఒక పావు గంట నానిన తర్వాత.. పప్పుగుత్తితో మెత్తగా మెదపాలి. ఈ పిండిని ఒక పాత్రలోకి తీసి.. ఉప్పు, వంట సోడా, నిమ్మరసం, ఇంకొన్ని నీళ్లు చేర్చి కలియబెట్టాలి. పిండి మరీ గట్టిగానో లేదో పల్చగానో ఉండకూడదు. తర్వాత కాలుతున్న పెనం మీద అట్లు వేసుకోవాలి. పైన ఉల్లి, అల్లం, పచ్చిమిర్చి తరుగు చల్లాలి. అంతే.. పప్పు నానబెట్టడం, పిండి రుబ్బడం లాంటి పరిశ్రమ లేకుండానే నోరూరించే అటుకుల అట్లు సిద్ధమైపోతాయి. సులభంగా చేసుకోగల అల్పాహారమిది. పిల్లలు కూడా చాలా ఇష్టపడతారు.


## అధిక బరువు ఉన్నవారే కాదు, యువతలోనూ అధికమవుతున్న మధుమేహం సమస్య.. తాజా సర్వేలో వెల్లడి..



దేశంలో మధుమేహం, జీవనశైలి సంబంధిత వ్యాధుల భారం ఆందోళనకరంగా పెరుగుతోందని తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వెల్లడించింది. ముఖ్యంగా పెద్దల్లో అధిక రక్త చక్కెర స్థాయిలు గణనీయంగా పెరగడం దేశ ఆరోగ్య వ్యవస్థకు కొత్త సవాళ్లను తెస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సర్వే గణాంకాల ప్రకారం 15 ఏళ్లు పైబడిన పురుషుల్లో 20.9 శాతం మంది అధిక లేదా అత్యధిక రక్త చక్కెర స్థాయిలతో బాధపడుతున్నారు లేదా మధుమేహ నియంత్రణ మందులు వాడుతున్నారు. గత సర్వేలో ఈ సంఖ్య 15.6 శాతం ఉండగా, తాజా సర్వేలో గణనీయంగా పెరిగింది. మహిళల్లో కూడా ఇదే ధోరణి కనిపించింది. వారి సంఖ్య 13.5 శాతం నుంచి 17.8 శాతానికి చేరింది. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉన్నట్లు సర్వే వెల్లడించింది. పట్టణ పురుషుల్లో 23.9 శాతం మందికి అధిక రక్త చక్కెర స్థాయిలు ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఖ్య 19.7 శాతంగా నమోదైంది. మహిళల్లో కూడా పట్టణ ప్రాంతాల్లో 21.9 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. సర్వేలో మరో ఆందోళనకర అంశం ఊబకాయం పెరుగుదల. ప్రస్తుతం 27.3 శాతం మంది పురుషులు, 30.7 శాతం మంది మహిళలు అధిక బరువు లేదా ఊబకాయంతో ఉన్నట్లు తేలింది. ఊబకాయాన్ని మధుమేహానికి ప్రధాన ప్రమాద కారకంగా గుర్తించిన నేపథ్యంలో ఈ గణాంకాలు ఆరోగ్య నిపుణుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. పురుషుల్లో మధుమేహం ఎక్కువగా కనిపించడానికి పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయే విసెరల్ ఫ్యాట్ (లోపలి కొవ్వు) ఇన్సులిన్ నిరోధకతను పెంచి టైప్–2 మధుమేహం ప్రమాదాన్ని అధికం చేస్తుంది. ఈ కొవ్వు అంతర్గత అవయవాల చుట్టూ పేరుకుపోయి రక్తంలో చక్కెర నియంత్రణ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అలాగే ఎక్కువసేపు కూర్చొని పనిచేయడం, అనియమిత ఆహారపు అలవాట్లు, తగినంత నిద్ర లేకపోవడం, ధూమపానం, మద్యం సేవించడం, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయడం వంటి జీవనశైలి అంశాలు కూడా పురుషుల్లో మధుమేహ ప్రమాదాన్ని పెంచుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. చాలాసార్లు లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవడంతో వ్యాధిని గుర్తించే సమయానికి రక్త చక్కెర స్థాయిలు ప్రమాదకర స్థాయికి చేరుకుంటాయి. పట్టణ జీవనశైలి కూడా ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ప్రాసెస్డ్ ఆహారాల వినియోగం పెరగడం, శారీరక శ్రమ తగ్గిపోవడం, అధిక ఒత్తిడి, ఎక్కువసేపు స్క్రీన్‌ల ముందు గడపడం వంటి అంశాలు మధుమేహంతోపాటు రక్తపోటు, గుండె జబ్బులు, ఊబకాయం వంటి సమస్యలకు దారితీస్తున్నాయి. మధుమేహం ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకపోవడం మరో సమస్య. అలసట, అధిక దాహం, తరచూ మూత్ర విసర్జన, ఆకస్మిక బరువు మార్పులు, చూపు మసకబారడం, గాయాలు ఆలస్యంగా మానడం వంటి లక్షణాలను చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు. దీంతో వ్యాధి ముదిరిన తర్వాతే గుర్తించే పరిస్థితి ఏర్పడుతుంది. కుటుంబంలో మధుమేహ చరిత్ర ఉన్నవారు, ఊబకాయం లేదా రక్తపోటుతో బాధపడే వారు, శారీరక శ్రమ తక్కువగా ఉండేవారు క్రమం తప్ప కుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని నిపు ణులు సూచిస్తున్నారు. ముందస్తుగా గుర్తించడం ద్వారా గుండె, మూత్రపిండాలు, కళ్లతోపాటు నాడీ వ్యవస్థపై వచ్చే తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం మధుమేహాన్ని అనేక సందర్భాల్లో జీవనశైలి మార్పుల ద్వారా నివారించడం సాధ్యమే.

## భోజనం చేయగానే నిద్ర ముంచుకొస్తోందా..

కొంతమందికి భోజనం చేయగానే నిద్ర ముంచుకొస్తుంది. శరీరం శక్తి హీనమై కునుకు తీయకుండా కనీసం కూర్చునే ఓపిక కూడా ఉండదు. దీనినే ఫుడ్ కోమా (Food Coma) అని అంటారు. కడుపు నిండా అన్నం లేదా ఇతర ఆహార పదార్థాలు తిన్న తర్వాత ఇలా జరుగుతుంది. ఎక్కువ మందికి మధ్యాహ్నం వేళ ఈ పరిస్థితి కనిపిస్తుంది. అయితే ఇలా ఎందుకు జరుగుతుందనే విషయం చాలా మందికి తెలియదు. కానీ తిన్న తర్వాత శరీరానికి ఎక్కువ శక్తి అవసరమవడం, కొన్ని రకాల హార్మోన్‌ల విడుదల ఇందుకు కారణమని నిపుణులు చెబుతున్నారు. ఆ విషయాలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.. సాధారణంగా మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేసుకోవడానికి శరీరానికి ఎక్కువ శక్తి అవసరమవుతుందని.. అందుకే ఆ జీర్ణ ప్రక్రియ కొనసాగుతున్నంత సేపూ శరీరంలో శక్తి తగ్గుతుందని.. ఫలితంగా నీరసం, అలసట ఆవహించి శరీరం విశ్రాంతిని కోరుకుంటుందని.. అందుకే మగతగా అనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మనం తీసుకున్న ఆహారంలో పీచు, ప్రొటీన్ వంటి పోషకాలు తక్కువగా ఉంటే ఈ నిద్ర మత్తు ఇంకా ఎక్కువగా అనిపిస్తుందని అంటున్నారు. ఎందుకంటే ఆహారంలో ఫైబర్, ప్రొటీన్ తక్కువగా, కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయట. ఫలితంగా నిద్ర మత్తు ముందుకొస్తుందట. అంతేకాదు తిన్న తర్వాత మెదడులో అమైనో ఆమ్లాలు విడుదలవుతాయట. అవి నిద్రకు కారణమయ్యే సెరటోనిన్, మెలటోనిన్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తాయట. దాంతో మన శరీరం పారాసింపథెటిక్ వ్యవస్థలోకి వెళ్తుందట. అందుకే తిన్న వెంటనే పడుకుంటే బాగుండు అనిపిస్తుందట. ఇలా జరగడంవల్ల మనం చేసే పనులకు అంతరాయం కలుగుతుంది. కాబట్టి ఇలా జరగకూడదంటే తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాన్నే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. భోజనానికి ముందు సలాడ్లు, సూప్స్ వంటివి తీసుకోవాలని చెబుతున్నారు. దీనివల్ల అరుగుదల సాఫీగా జరుగుతుందని అంటున్నారు. అయితే అన్నిసార్లూ నిద్రమత్తుకు ఆహారమే కారణం కాదని, ఈ విషయాన్ని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేశాయని నిపుణులు చెబుతున్నారు. ఆహారంవల్ల మాత్రమే కాకుండా కొన్నిసార్లు హార్మోన్లలో వచ్చే మార్పులు, ఒత్తిడి, నిద్రలేమి వల్ల కూడా ఇలా అనిపిస్తుందని.. కాబట్టి వైద్యులను సంప్రతించి సరైన కారణం తెలుసుకుని సమస్యను పరిష్కరించుకోవడం ఉత్తమమని స్పష్టం చేస్తున్నారు.



## ఏఐతో భవిష్యత్తులో కార్మికుల కొరత: జెఫ్ బెజోస్



కృత్రిమ మేధతో ఉద్యోగాలు పోతాయనే ఆందోళనల మధ్య అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ సరికొత్త విశ్లేషణ చేశారు. పారిస్‌లో జరుగుతున్న స్టార్టప్ అండ్ టెక్ ఈవెంట్ వివా టెక్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న బెజోస్.. ఏఐపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోవని, భవిష్యత్తులో కార్మికుల కొరత ఏర్పడే పరిస్థితి రావొచ్చని అంచనా వేశారు. ఏఐతో మనుషులు ముందు గుర్తించలేకపోయిన మరిన్ని కొత్త సమస్యలను, సవాళ్లను గుర్తించే వీలుంటుందని తెలిపారు. కొత్త సమస్యల పరిష్కారానికి ఏఐ టూల్స్ సహాయంతో మనుషులు పని చేయాల్సి ఉంటుందని.. ఫలితంగా పని పరిధి పెరిగి మానవ వనరుల అవసరం ఏర్పడుతుందని పేర్కొన్నారు.





# అపోలో హాస్పిటల్స్‌కు రూ.17.76 కోట్ల జరిమానా




విదేశీ మారకపు ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) కింద రూ.2,424.44 కోట్ల ఉల్లంఘనలకు పాల్పడిన అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) జరిమానాతో కూడిన మినహాయింపు ఇచ్చింది. ఫెమా చట్టంలోని వివిధ నిబంధనల కింద, ఆ సంస్థ పాల్పడిన ఉల్లంఘనలన్నింటినీ మాఫీ చేసి, (కాంపౌండింగ్) వన్‌టైం పేమెంట్ కింద రూ.17.76 కోట్ల జరిమానా విధించింది. ఆ సంస్థ డైరెక్టర్లు/ఆఫీసర్లు ప్రీతారెడ్డి, సునీతా రెడ్డి, ఎస్‌కె వెంకటరామన్, అఖిలేశ్వరన్ కృష్ణన్, ఎస్‌ఎం కృష్ణన్‌లకు ఒక్కొక్కరికి రూ.18 లక్షల జరిమానా విధించింది. ఈ విషయాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బుధవారం వెల్లడించింది. 'అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, ఆ సంస్థ డైరెక్టర్లు/ఆఫీసర్లకు సంబంధించిన ఫెమా నిబంధనల ఉల్లంఘన కేసులో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్–1999లోని సెక్షన్ 15 కింద మాఫీ ఉత్తర్వులు జారీ చేసింది. దానివల్ల ఆ చట్టం కింద వారికి వ్యతిరేకంగా చేపట్టిన న్యాయవిచారణ ప్రక్రియ రద్దయిపోతుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) మేరకు, ఆర్‌బీఐ ఈ మాఫీ ఉత్తర్వులు జారీ చేసింద'ని ఈడీ పేర్కొంది. విశ్వసనీయ సమాచారం మేరకు, ఫెమా చట్టంలోని నిబంధనల కింద ఈ కేసులో తాము దర్యాప్తు చేపట్టి.. ఫెమా చట్టంలోని సెక్షన్ 16 కింద అడ్జుడికేటింగ్ అథారిటీ ముందు ఫిర్యాదు దాఖలు చేసినట్లు ఈడీ తెలిపింది. ఫెమా చట్టంలోని సెక్షన్ 15 కింద జరిగిన ఉల్లంఘనల నుంచి మాఫీ కోరుతూ, ఆర్‌బీఐకి అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ దరఖాస్తు చేసుకున్నట్లు ఈడీ వివరించింది. ఆ విషయాన్ని ఆర్‌బీఐ తమకు ప్రతిపాదించగా, చట్ట స్ఫూర్తికి లోబడి ఆ ఉల్లంఘనలకు మాఫీ చేయడానికి అభ్యంతరం లేదని చెప్పామని, దాన్ని పరిగణనలోకి తీసుకుని కింద పేర్కొన్న ఉల్లంఘనలను ఆర్‌బీఐ వన్‌టైం పేమెంట్ కింద మాఫీ చేసిందని వెల్లడించింది.

# కంట్రోల్‌ఎస్‌కు రూ.7,000 కోట్ల పెట్టుబడులు




దేశీయ డేటా కేంద్రాల సంస్థ 'కంట్రోల్‌ఎస్ డేటా సెంటర్స్'లో కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్) రూ.7,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ ఒప్పందానికి ముందు కంట్రోల్‌ఎస్ సంస్థాగత విలువ రూ.44,914 కోట్లకు చేరింది. ఈ భాగస్వామ్య ఒప్పందం ప్రకారం సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.4,000 కోట్లతో కంట్రోల్‌ఎస్‌లో 8.2% వాటా కొనుగోలు చేస్తుంది. దీనికి అదనంగా, దేశవ్యాప్తంగా హైపర్‌స్కేల్ డేటా సెంటర్లు అభివృద్ధి చేసేందుకు ఇరు సంస్థలు ఒక ఉమ్మడి సంస్థను ఏర్పాటు చేయనున్నాయి. ఈ సంస్థ కోసం సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.3,000 కోట్లు కేటాయించింది. ఇందులో కంట్రోల్‌ఎస్‌కు 52% వాటా, సీపీపీకి 48% ఈక్విటీ వాటా ఉంటుందని కంట్రోల్‌ఎస్ వ్యవస్థాపకులు, సీఈఓ శ్రీధర్ పిన్నపురెడ్డి తెలిపారు. దేశంలో ఏఐ (కృత్రిమ మేధ) యుగం మొదలైందని, హైపర్‌స్కేలర్లు, క్లౌడ్ సేవల నుంచి గిరాకీ పెరుగుతోందన్నారు. విశ్వసనీయత, స్థిరత్వం, దీర్ఘకాలిక వృద్ధి వంటి తమ విలువలు, సీపీపీ భాగస్వామ్యంతో మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. ఏఐ మౌలిక సదుపాయాల కోసం కొత్త ప్రమాణాలు నెలకొల్పుతున్నట్లు వివరించారు. సీపీపీ ఇన్వెస్ట్‌మెంట్స్ సీనియర్ ఎండీ మ్యాక్స్ బియాగోష్ మాట్లాడుతూ.. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ మార్కెట్లలో ఒకటైన భారత్, తమ గ్లోబల్ డేటా సెంటర్ల వ్యూహంలో ఎంతో కీలకంగా ఉందని పేర్కొన్నారు. పదేళ్లుగా భారత్‌లో పెట్టుబడులు పెడుతున్నట్లు వివరించారు. కంట్రోల్‌ఎస్‌తో కలిసి అత్యుత్తమ మౌలిక సదుపాయాలను నిర్మిస్తూ, దీర్ఘకాలిక విలువ అందిస్తామని పేర్కొన్నారు. జర్మనీకి చెందిన విలాస కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ, మన విపణిలోకి మిని కంట్రీమ్యాన్ సి మోడల్‌ను విడుదల చేసింది. దేశీయంగా అసెంబ్లింగ్ చేసిన ఈ కారు పరిచయ ధర రూ.47.50 లక్షలు (ఎక్స్‌షోరూం) అని సంస్థ సీఈఓ, ప్రెసిడెంట్ హర్‌దీప్ సింగ్ బ్రార్ తెలిపారు. పూర్తిస్థాయి విడిభాగాలు దిగుమతి చేసుకుని, ఇక్కడి ప్లాంటులో అసెంబుల్ చేస్తామన్నారు. 1.5 లీటర్, మూడు సిలిండర్, టర్బోఛార్జ్‌డ్ పెట్రోల్ ఇంజిన్, 7 స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌ను మిని కంట్రీమ్యాన్ సి మోడల్‌కు అమర్చారు. పనోరమిక్ సన్‌రూఫ్, హెడ్ అప్ డిస్‌ప్లే, లెవల్ 1 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ (అడాస్), 12 స్పీకర్ల హర్మాన్ కార్డాన్ మ్యూజిక్ సిస్టమ్, 360 డిగ్రీల కెమేరాతో కూడిన పార్క్ అసిస్టెంట్ ప్లస్ లాంటి ప్రత్యేకతలు ఈ కారులో ఉన్నాయని సంస్థ తెలిపింది.

# బంగారానికి కస్టమ్స్ షాక్..

దేశంలో బంగారం దిగుమతులు భారీగా తగ్గుముఖం పట్టాయి. పసిడిపై కస్టమ్స్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం దాదాపు రెట్టింపు చేసిన నేపథ్యంలో దిగుమతులు 70 శాతం మేర క్షీణించాయి. కేవలం 25–30 టన్నులు మాత్రమే దిగుమతి అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.




మే 13న బంగారం, వెండిపై 6 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని 15 శాతానికి కేంద్రం పెంచిన నేపథ్యంలో దిగుమతులు ఈ స్థాయిలో తగ్గడం గమనార్హం. 'సుంకం పెంచిన గత నెల రోజుల్లో 25–30 టన్నుల బంగారం మాత్రమే దిగుమతి అయ్యింది. అంతకుముందు ఈ మొత్తం 75–100 టన్నులుగా ఉండేది'' అని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. విలువపరంగా చూసిప్పుడు మే నెలలో పసిడి దిగుమతుల బిల్లు 34 శాతం పెరిగి 3.41 బిలియన్ డాలర్లకు చేరింది. గతేడాది పోలిస్తే ఈ ఏడాది బంగారం ధరలు భారీగా పెరగడమే దీనికి కారణం.

ఈ ఏడాది ఏప్రిల్ – మే మధ్య బంగారం దిగుమతుల విలువ ఏకంగా 60.14 శాతం పెరిగి 9.04 బిలియన్ డాలర్లకు చేరింది. ఈనేపథ్యంలో దిగుమతుల బిల్లు తగ్గించుకోవడం, విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకోవడంలో భాగంగా బంగారం కొనుగోళ్లను తగ్గించాలని ప్రధాని మోదీ పౌరులకు విజ్ఞప్తి చేశారు. ఆపై కొనుగోళ్లను నిరాశ పరిచేందుకు సుంకాలనూ కేంద్రం పెంచడంతో దిగుమతులు తగ్గాయి. చైనా తర్వాత అత్యధికంగా బంగారాన్ని దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉన్న భారత్.. 2025–26 పూర్తి ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 71.98 బిలియన్ డాలర్ల విలువైన 721.03 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకుంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఐదోరోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టడం, అమెరికా – ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదరడంతో సెంటిమెంట్ బలపడింది. పీఎస్‌యూ బ్యాంక్, హెల్త్‌కేర్, మెటల్, రియల్టీ స్టాక్స్‌లో కొనుగోళ్ల దన్నుతో సూచీలు రాణించాయి. ఆఖర్లో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఓ దశలో 300 పాయింట్ల మేర రాణించగా.. నిఫ్టీ 24,100 ఎగువన ముగిసింది. గడిచిన ఐదు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 4.85 శాతం రాణించగా.. నిఫ్టీ 50 ఇండెక్స్ 4.35 శాతం లాభపడింది. సెన్సెక్స్ ఉదయం 77,131.66 పాయింట్ల (క్రితం ముగింపు 77,155.62) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 77,492.33 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 254.36 పాయింట్ల లాభంతో 77,409.98 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 82.30 పాయింట్ల లాభంతో 24,168 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 94.34గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండిగో, ట్రెంట్, బీఈఎల్, ఎన్టీపీసీ, ఎస్‌బీఐ షేర్లు రాణించాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, మారుతీ సుజుకీ, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 77 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4268 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఈపీఎఫ్ వడ్డీకి కేంద్రం ఆమోదం.. ఈ నెలలోనే జమ




ఈపీఎఫ్ చందాదారులకు గుడ్‌న్యూస్. లక్షలాది మంది ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈపీఎఫ్ వార్షిక వడ్డీ ఈ నెలలోనే జమ కానుంది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ ప్రతిపాదించిన 8.25 శాతం వడ్డీకి కేంద్ర ఆర్థికశాఖ తాజాగా ఆమోదం తెలిపింది. 2025–26 సంవత్సరానికి గాను ఖాతాదారులకు 8.25 శాతం వార్షిక వడ్డీ అందించాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) మార్చి 2న చేసిన సిఫార్సులను యథాతథంగా ఆమోదించింది. వరుసగా మూడో ఏడాదీ ఇదే వడ్డీ రేటు కొనసాగుతోంది. సాధారణంగా సీబీటీ సిఫార్సు చేసిన వడ్డీని ఆర్థిక మంత్రిత్వశాఖ నోటిఫై చేయాల్సివస్తుంది. గతేడాది మే 24న వడ్డీని కేంద్రం నోటిఫై చేయగా.. ఈ ఏడాది దాదాపు నెల రోజులు ఆలస్యంగా ఆమోదం తెలపడం గమనార్హం. అయితే, ఈ నెలాఖరులోగా పీఎఫ్ ఖాతాలకు వడ్డీ జమయ్యే అవకాశం ఉందని సంబంధితవర్గాలు తెలిపాయి. గతంలో కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత కూడా వడ్డీ జమ అవడానికి మరికొన్ని రోజులు సమయం పట్టేది. కొత్త ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేసిన నేపథ్యంలో చందాదారుల ఖాతాల్లో వెంటనే నిధులు జమయ్యే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. గత ఆర్థిక సంవత్సరానికి కేంద్రం ఇప్పుడు వడ్డీ జమ చేస్తోంది. కానీ ఆర్థిక సంవత్సరం ముగిసి మూడు నెలలు కావొస్తోంది. ఈ ఆలస్యం వల్ల ఆ మేర చక్రవడ్డీ ప్రయోజనం కోల్పోతామన్న ఆందోళన కొందరు చందాదారుల్లో నెలకొంది. కానీ, అలాంటి భయాలేవీ అక్కర్లేదంటోంది భవిష్య నిధి సంస్థ. ఈపీఎఫ్ నిల్వలపై ఆర్థిక సంవత్సరం మొదటి తేదీ నుంచి ఆ ఏడాది చివరి తేదీ వరకు ఏ నెలకు ఆ నెల వడ్డీని గణిస్తారు. నెలనెలా లెక్కించినప్పటికీ వడ్డీ మాత్రం ఏడాది చివర్లోనే జమ చేస్తారు. ఒకవేళ విత్‌డ్రాలు ఉంటే ఆ మేర వడ్డీ తగ్గుతుంది. అలాగే, నిలిచిపోయిన ఖాతాలకు ఈపీఎఫ్‌ఓ ఎలాంటి వడ్డీ చెల్లించదు. కాబట్టి వడ్డీ ఖాతాలో జమ ఆలస్యం అయినా చక్రవడ్డీ ప్రయోజనానికి ఎలాంటి ఢోకా ఉండదు.




## దక్షిణ కొరియా ఫుట్‌బాల్ శిబిరం వద్ద డ్రోన్ కలకలం



మొన్న పాము.. ఇవాళ అనధికారికంగా డ్రోన్ ఎగిరిన ఘటన.. ఫిఫా ప్రపంచకప్‌లో భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఆటగాళ్లు తమ సన్నద్ధతపై దృష్టిపెట్టాలా? ఇలాంటి విషయాలను పట్టించుకోవాలా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. జర్మనీ శిబిరంలో పాము కనిపించిన సంగతి తెలిసిందే. తాజాగా దక్షిణ కొరియా ట్రైనింగ్ క్యాంప్ వద్ద అనధికారికంగా ఓ డ్రోన్ ఎగరడం గమనార్హం. అయితే, మెక్సికో భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి డ్రోన్‌ను కూల్చేశారు. దక్షిణ కొరియా ఆటగాళ్లు సాధన చేసుకొనేందుకు మెక్సికోలోని గౌదలజరలో క్యాంప్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఓ డ్రోన్ సదరు క్యాంప్‌నకు చేరువగా వచ్చినట్లు భద్రతా సిబ్బంది గుర్తించింది. అనధికారికంగా దాన్ని ఎగరవేసినట్లు తేలడంతో అధికారులు దానిని కూల్చివేశారు. శుక్రవారం ఉదయం దక్షిణకొరియా తన తొలి మ్యాచ్‌లో మెక్సికోను ఢీకొట్టనుంది. సన్నద్ధతకు సంబంధించి సమాచారం కోసం డ్రోన్‌ను ఎగరవేశారా? లేకపోతే అనుకోకుండా అది దక్షిణ కొరియా శిబిరం వద్దకు వచ్చిందా? అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి.


# 1000 మంది ఫుట్‌బాల్ ఫ్యాన్స్‌కు ఖతార్ ప్రభుత్వం బంపర్ ఆఫర్



ఫిఫా వరల్డ్ కప్ మ్యాచులను చూడాలంటే ఇప్పుడైతే ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అయినా, సరే లక్షల మంది అభిమానులు సొంత డబ్బుతో అమెరికా, మెక్సికో, కెనడా వెళ్లి మరీ చూస్తున్నారు. అయితే, తమ జట్టుకు మద్దతుగా ఖతార్ ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఇవాళ మ్యాచ్‌లో కెనడాతో ఖతార్ తలపడనుంది. దీంతో 1000 మంది ఫ్యాన్స్‌ను ఎంపిక చేసి ప్రత్యేక విమానాల్లో అమెరికాకు పంపించనుంది. అక్కడ అయ్యే ఖర్చునంతా ప్రభుత్వమే భరించనుంది. వాంకోవర్ వేదికగా జరగనున్న మ్యాచ్ కోసం ఇప్పటికే ఛార్టర్ విమానాలను బుక్ చేసినట్లు సమాచారం. ఖతార్ ఫుట్‌బాల్ జట్టుపై భారీ అంచనాలేమీ లేవు. అయినా, సరే తమ తొలి మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. దీంతో ప్రపంచకప్ చరిత్రలోనే ఖతార్‌కు తొలి పాయింట్ దక్కింది. బంతిని 70 శాతం తమ నియంత్రణలోనే ఉంచుకున్న స్విస్ ఆటగాళ్లు టార్గెట్ వైపుగా 10 షాట్లు కొట్టినప్పటికీ విఫలమయ్యారు. మ్యాచ్ ప్రారంభమైన 17వ నిమిషానికి బ్రీల్ ఎంబోలో గోల్‌కొట్టి స్విస్ జట్టును 1–0 ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు.

మరికాసేపట్లో ఆట ముగుస్తుందనగా.. స్విస్ ఆటగాడు మిరో (90+4వ నిమిషం) సొంత గోల్‌లోకి బంతిని పంపాడు. దీంతో ఓటమి నుంచి ఖతార్ డ్రాతో గట్టెక్కింది. ఇప్పుడు కెనడాతో మ్యాచ్‌లోనూ తమ జట్టు గొప్పగా పోరాడాలని.. అందుకు మద్దతు ఇచ్చేందుకు ఫ్యాన్స్‌ను పంపించనుంది.

# మ్యాచుల సంఖ్య పెంపు కష్టమే!



వచ్చే ఐపీఎల్ సీజన్‌కు సంబంధించి కీలక విషయాలను బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. ఐపీఎల్ 2027 సీజన్‌ను మార్చి 10 నుంచి మే 15 వరకు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మ్యాచుల సంఖ్య పెంపు విషయంలో ప్రస్తుతం ఎలాంటి చర్చ జరగలేదని పేర్కొన్నారు. తాజా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ఎండల తీవ్రత వల్ల ఐపీఎల్ 20వ సీజన్‌ను ఇంకాస్త ముందుగా నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిపారు. 'ఈ సంవత్సరం ఐపీఎల్ సీజన్ మార్చి 28 నుంచి మొదలై మే 31న ముగిసింది. మ్యాచుల సంఖ్య పెంపుపై.. ''ఇప్పటికిప్పుడు మ్యాచుల సంఖ్య పెంపు విషయంలో నిర్ణయం తీసుకోలేం. చాలా అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. వివిధ దేశాల నుంచి ఆటగాళ్లు వస్తారు. దీనికోసం దాదాపు రెండు నెలల పాటు షెడ్యూల్‌ను కేటాయించాల్సి ఉంటుంది. కొందరు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండటం కష్టమవుతోంది. ఇతర దేశాలకూ ద్వైపాక్షిక సిరీస్‌లూ ఉంటాయి. ఇప్పటికైతే మ్యాచుల సంఖ్యను 74 నుంచి 94కు పెంచడంపై చర్చ జరగలేదు. భవిష్యత్తులో ఏం జరుగుతుందో ఇప్పుడే చెప్పలేం. ఇప్పటికైతే అది సాధ్యపడే అవకాశాలు చాలా తక్కువే'' అని దేవజిత్ సైకియా వెల్లడించారు.

## ఇది ఆశించిన ఆరంభం కాదు..



ఓ వైపు ఫిఫా ప్రపంచకప్ 2026 టోర్నీ తన తొలి మ్యాచ్‌లోనే లియోనెల్ మెస్సి హ్యాట్రిక్ కొట్టాడు. కానీ, క్రిస్టియానో రొనాల్డో మాత్రం కనీసం ఒక్క గోల్ కూడా చేయలేకపోయాడు. డిఆర్ కాంగోతో మ్యాచ్‌ను పోర్చుగల్ 1–1తో డ్రా చేసుకుంది. దీంతో అతడు చర్చనీయాంశంగా మారాడు. ఆరోసారి ఫిఫా ప్రపంచకప్ బరిలోకి దిగిన రొనాల్డోపై భారీగానే అంచనాలు ఉన్నాయి. కానీ, వాటిని అందుకోవడంలో విఫలమై నిరాశపరిచాడు. రెండుసార్లు గోల్ కొట్టే అవకాశం వచ్చినా సాధించలేకపోయాడు. మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడని రొనాల్డో సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టాడు. ''మేం అనుకున్నవిధంగా ఆరంభం దక్కలేదు. అయితే, ఇంకా ముగిసిపోలేదు. తల ఎత్తుకొని.. తదుపరి మ్యాచ్ కోసం సిద్ధం కండి'' అని పోస్టు చేశాడు. మున్ముందు మ్యాచుల్లో తన సత్తా ఏంటో చూపిస్తానని పరోక్షంగా విమర్శకులకు సమాధానం ఇచ్చినట్లైంది. పోర్చుగల్ – డీఆర్ కాంగో మ్యాచ్ సమయంలో కొందరు అభిమానులు అర్జెంటీనా స్టార్ మెస్సి పేరును పెద్దగా అరవడం గమనార్హం. రొనాల్డో కేవలం తాను సొంతంగా గోల్స్ సాధించడం పైనే దృష్టిపెట్టకూడదని.. సహచరులకూ సహకరించాలని ఫ్రాన్స్ ఫుట్‌బాల్ ప్లేయర్ థీర్రే హెన్రీ సూచించాడు. ''జట్టుకు గోల్స్ అవసరం. రొనాల్డోనే గోల్స్ చేయాల్సిన అవసరం లేదు. కానీ, ఇక్కడ మాత్రం అతడే గోల్స్ చేయాలని అనుకుంటున్నాడు. ఆ క్రమంలో బ్రూనో ఫెర్నాండేజ్ మార్గంలోకి వెళ్తున్నాడు'' అని హెన్రీ విమర్శించాడు. డీఆర్ కాంగోపై బ్రూనోనే ఒక్క గోల్ కొట్టాడు.

# లంక ప్లేయర్‌తో వైభవ్ గొడవ.. బీసీసీఐ రియాక్షన్ ఇదే

శ్రీలంక–Aతో మ్యాచ్ సందర్భంగా లంక ఆటగాడు హలంబాగే, వైభవ్ సూర్యవంశీ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. మైదానంలో దూకుడుగా ప్రవర్తించినందుకు వైభవ్‌పై బీసీసీఐ చర్యలు తీసుకుంటుందని వార్తలొస్తుండటంపై బోర్డు కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా స్పందించారు. తాము ఈ విషయంలో జోక్యం చేసుకోమని.. అది మ్యాచ్ రిఫరీ పరిధిలోని అంశమని



సైకియా స్పష్టం చేశారు. జరిమానా విధించడం లేదా ఇంకా ఏవైనా చర్యలు తీసుకోవడం వంటి నిర్ణయాలన్నీ మ్యాచ్ రిఫరీ చూసుకుంటారని పేర్కొన్నారు. 'సోషల్ మీడియాలో అనేక అంశాలపై చర్చ జరుగుతోంది. వైభవ్ సూర్యవంశీపై బీసీసీఐ చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న ఊహాగానాలు వస్తున్నాయి. కానీ, మ్యాచ్ రిఫరీ పరిధిలోకి బీసీసీఐ జోక్యం చేసుకోవాలని మీరు కోరుకుంటున్నారా? ఇలాంటి విషయాల్లో బీసీసీఐకి నిర్ణయాధికారం ఉండదు. మైదానంలో జరిగే సంఘటనలకు సంబంధించి నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రధానంగా మ్యాచ్ రిఫరీ, అంపైర్లకు ఉంటుంది. బీసీసీఐ నిబంధనలు, ఐసీసీ నియమావళి ప్రకారం ఇటువంటి విషయాలలో బోర్డుకు ఎటువంటి పాత్ర ఉండదు. దీనికి సంబంధించిన బాధ్యత మ్యాచ్ రిఫరీదే. ఏదైనా సమస్య తలెత్తితే మ్యాచ్ రిఫరీ, అంపైర్లు నిర్ణయం తీసుకుంటారు. దీని కోసం ఇప్పటికే ఒక వ్యవస్థ అమలులో ఉంది. ఈ అంశంపై అనేక ఊహాగానాలు చెలరేగుతున్నాయి. కానీ అవన్నీ నిరాధారమైనవి. ఈ విషయంలో బీసీసీఐ అస్సలు జోక్యం చేసుకోదని నేను మీకు హామీ ఇస్తున్నాను'' అని సైకియా పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఈ నెలాఖరులో టీమ్‌ఇండియా.. ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లనుంది. ఈ పర్యటనకు వైభవ్ ఎంపికయ్యాడు. సూర్యవంశీ చిన్నవాడు కావడంతో టూర్‌కు అతని తల్లిదండ్రులను కూడా వెళ్లేందుకు బీసీసీఐ అనుమతించింది. ఈ నేపథ్యంలో వైభవ్ గురించి సైకియా మాట్లాడారు. ''సీనియర్ స్థాయిలోని అన్ని జాతీయ జట్ల జట్టులోనూ 14 లేదా 15 ఏళ్ల వయసున్న ఆటగాళ్లు ఉండరు. ఎన్నో దశాబ్దాల తర్వాత మనకు వైభవ్ సూర్యవంశీ వంటి ఆటగాడు దొరికాడు. ఒకప్పుడు సచిన్ తెందూల్కర్ 16ఏళ్లకే జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నారు. అంత చిన్న వయసున్న ఆటగాడు సీనియర్ జట్టులో ఉన్నప్పుడు సహజంగానే అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. వైభవ్ సీనియర్ జట్టు వాతావరణానికి అలవాటు పడటానికి ఇండియా–A ముక్కోణపు సిరీస్‌కు ఎంపిక చేశాం.

వుదయం సినిమా MOVIE TIME!

## "దీవాన" సరికొత్త ప్రేమ కథతో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది
### డైరెక్టర్ శ్రీకాంత్ సంగిశెట్టి

వుదయం సినిమా శుభం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "దీవాన". ఈ చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో హీరోయిన్ స్నేహ మణిమేగలై, దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయం కానున్నారు. "దీవాన" సినిమా గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. జరిగిన ఇంటర్వ్యూలో దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి మూవీ హైలైట్స్ తెలిపారు. పదేళ్ల కిందట వచ్చిన ప్రయోగాత్మక చిత్రం మిఱుగురులు చిత్రానికి అసిస్టెంట్ గా పనిచేశా. ఆ చిత్రానికి నంది అవార్డు కూడా వచ్చింది. ఆస్కార్ లైబ్రరీలో ఆ స్క్రిప్ట్ భద్రపరిచారు.



# #VenkyAnil5 & #NkrAR2 ఘనంగా ప్రారంభం



**వుదయం:** విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్, 'హిట్ మెషీన్' అనిల్ రావిపూడి కలిసి ఒక పూర్తి స్థాయి పండుగ వినోదాత్మక చిత్రం (#VenkyAnil5 & #NkrAR2) అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్ చిత్రం 2027 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. కీర్తి సురేష్, కృతి శెట్టి ఇందులో కథానాయికలుగా నటిస్తున్నారు. చిత్ర బృందం, పలువురు ప్రముఖ అతిథుల సమక్షంలో ఘనంగా జరిగిన ముహూర్తం, పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. దిల్ రాజు, శిరీష్ స్క్రిప్ట్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటికి అధికారికంగా అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ముహూర్తం సందర్భంగా, విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్, కీర్తి సురేష్, కృతి శెట్టిలపై చిత్రీకరించిన మొదటి షాట్‌కు అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, సురేష్ బాబు కెమెరాను స్విచ్ ఆన్ చేశారు. దిగ్గజ దర్శకుడు కె. రాఘవేంద్ర రావు ఓపెనింగ్ షాట్‌కు దర్శకత్వం వహించారు. #VenkyAnil5 & #NkrAR2 చిత్రం అనిల్ రావిపూడి స్టయిల్ లో సాగే వినోదం, నవ్వులతో కూడిన సంక్రాంతి చిత్రంగా ఉండబోతోంది. వెంకటేష్, కళ్యాణ్ రామ్ కాంబో ఈ ప్రాజెక్ట్‌కు మరింత ఎట్రాక్షన్ జోడించడంతో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న పండుగ చిత్రాలలో ఒకటిగా ఇది నిలుస్తోంది.అనిల్ రావిపూడికి ఉన్న అద్భుతమైన బ్లాక్‌బస్టర్ ట్రాక్ రికార్డ్, స్టార్స్ కలయిక, పరిశ్రమలోని ప్రముఖ నిర్మాణ సంస్థల మద్దతు కారణంగా ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.ఈ చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక బృందం పనిచేస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, తమ్మిరాజు ఎడిటింగ్, ఎ.ఎస్. ప్రకాష్ ఆర్ట్ డైరెక్షన్ నిర్వహిస్తున్నారు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

## ఘనంగా జరిగిన 'కళాంకి భైరవుడు' టీజర్ లాంచ్...



వుదయం సినిమా కళాంకి భైరవుడు ఓ విభిన్నమైన గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన మిస్టికల్ థ్రిల్లర్. చేతబడులు, క్షుద్ర పూజలు, నిజ జీవితంలో జరిగిన కొన్ని ఆశ్చర్యకర సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. దర్శకుడు హరి హారన్.వి తన ప్రత్యేక కథన శైలితో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గాయత్రీ ప్రొడక్షన్స్, రచ్చమల్ల బ్రదర్స్ బ్యానర్లపై కె.ఎన్. రావు, డా. రచ్చమల్ల శ్రీనివాస రావు నిర్మించిన ఈ చిత్రానికి పి.ఆర్. సంగీతం అందించారు. ఈ చిత్రంలో రాజశేఖర్ వర్మ ప్రధాన పాత్రలో నటించగా, రితిక, పూజ కిరణ్, భవ్యశ్రీ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. టీజర్ లాంచ్‌కు ముఖ్య అతిథిగా దర్శకుడు సాయి రాజేష్ హాజరయ్యారు.

# 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' చిత్రంలో క్లైమాక్స్ ట్విస్ట్ అద్భుతంగా అనిపిస్తుంది - హీరోయిన్ రాశీ సింగ్



**వుదయం:** వడ్డే జిష్ణు సమర్పణలో వడ్డే క్రియేషన్స్ బ్యానర్ మీద వడ్డే నవీన్ హీరోగా, నిర్మాతగా చేసిన చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. ఈ మూవీతో కమల్ తేజ నార్ల దర్శకుడిగా పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో వడ్డే నవీన్‌కి జోడిగా రాశీ సింగ్ నటించారు. ఈ చిత్రం జూన్ 19న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో గురువారం నాడు హీరోయిన్ రాశీ సింగ్ మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..

**'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' చిత్రంలో మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

పక్కింటి అమ్మాయిలా నా పాత్ర ఉంటుంది. ఎంతో సహజంగా అనిపిస్తుంది. విత్ అవుట్ మేకప్ నటించాను.

**వడ్డే నవీన్ గారి గురించి ముందు ఏమైనా తెలుసుకున్నారా?**

వడ్డే నవీన్ గారితో సినిమా అని తెలిశాక చాలా వరకు ఆయన గురించి రీసెర్చ్ చేశాను. ఆయన నటించిన ఎన్నో చిత్రాల గురించి తెలుసుకున్నాను. ఎందుకు ఇంత గ్యాప్ ఇచ్చారు అని అందరి కంటే ముందుగా నేను ఆయన్ను అడిగాను (నవ్వుతూ).

**'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' చిత్రంలో మీ పాత్ర ఎలాంటి టర్నింగ్ పాయింట్‌లా ఉంటుంది?**

భర్తకు ప్రతీ విషయంలో సపోర్ట్‌గా ఉండే ఓ చక్కటి గృహిణిగా లక్ష్మీ పాత్ర ఉంటుంది. నేను రియల్ లైఫ్‌లో కంప్లీట్ డిఫరెంట్‌గా ఉంటాను. లక్ష్మీ పాత్రను పోషించడం ఆనందంగా ఉంది. ఈ ట్రాన్స్‌ఫర్స్ విషయంలో లక్ష్మీ అనే కారెక్టర్ ఎప్పుడూ ప్రిపేర్ అయి ఉంటుంది.

**దర్శకుడితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?**

కమల్ గారికి ఫుల్ క్లారిటీ ఉంటుంది. ఆయనకు ఏం కావాలో అది వచ్చే వరకు ప్రయత్నిస్తూనే ఉంటారు. లక్ష్మీ ఎలా ఉండాలో.. అలానే ఉండాలని ఆయన చెబుతుంటారు. కొంచెం అటూ ఇటూ కూడా కావొద్దు అని ఆయన అంటుంటారు. ఆయనకు ప్రతీ క్రాఫ్ట్ మీద క్లారిటీ ఉంది. ఆయనతో జర్నీ చాలా స్మూత్‌గా సాగింది.

**వడ్డే నవీన్ గారితో వర్క్ ఎక్స్‌పీరియన్స్ గురించి చెప్పండి?**

వడ్డే నవీన్ గారు చాలా ఇంటలెక్చువల్. ఆయనకు వరల్డ్ నాలెడ్జ్ ఎక్కువగా ఉంటుంది. ప్రపంచంలో ఏ విషయం గురించి అడిగినా బోలెడంత సమాచారం ఇస్తారు. కానీ సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రాం అంటే మాత్రం పారిపోతారు. ఆయకు ఇన్‌స్టా అకౌంట్ ఓపెన్ చేయించాలని చాలా ప్రయత్నించాను.

**రెస్టారెంట్ బిజినెస్ ఎలా నడుస్తోంది?**

రెస్టారెంట్ బిజినెస్ అద్భుతంగా నడుస్తోంది. వడ్డే నవీన్ గారు కూడా నా వ్యాపకాల గురించి అడిగేవారు. నాకున్న రెస్టారెంట్, కెఫె వ్యాపారాల గురించి చెప్తే ఆశ్చర్యపోయారు. నాకు ఫుడ్, కాఫీ అంటే చాలా ఇష్టం. అందుకే ఆ బిజినెస్ పెట్టాను.







Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 4-1-47, Kothur Janda, Hanmakonda, Warangal Urban - 506001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2015/65064, E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.